# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

మంగళవారం 11, జులై 2023 | 16 పేజీలు




ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మానుకొండ రాధాకిశోర్ కుమారుడు

## గుండెపోటుతో మృతి

ఖమ్మం, ప్రభాతవార్త

ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మానుకొండ రాధాకిశోర్ ద్వితీయ కుమారుడు శ్రీధర్(31) గుండెపోటుతో మృతిచెందిన ఘటన ఖమ్మంలోని

2లో...



2లో..

## అడవి బిడ్డలకు.. ఆరోగ్య సేవలెన్నడో

- -ఆళ్ళపల్లి మండల ప్రజల ఘోష
- -ఏజెన్సీలో కానరాని వైద్య సేవలు
- -నాలుగు సంవత్సరాల నుండి మరిచిన మలేరియా నివారణా చర్యలు
- -ఇక్కడ ఆర్ఎంపీలదే రాజ్యం... వీరే శస్త్ర చికిత్స వైద్యనిపుణులు
- -డెంగ్యూ, మలేరియా కేసులు తమ దృష్టికి రాలేదంటున్న వైద్యాధికారులు
- -నేటికీ రోడ్డు సౌకర్యం లేని అనేక గ్రామాలు
- -పర్యవేక్షణ మరిచిన జిల్లా వైద్యాధికారులు

ఆళ్ళపల్లి, ప్రభాతవార్త : భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఆళ్లపల్లి మండలంలో ఏ గ్రామాన్ని సందర్శించినా విషజ్వరాలతో ప్రజలు మంచం పట్టి హెల్త్ ఎమర్జెనీని తలపిస్తుంది. ఈ మండలంలో మొత్తం 42 గ్రామాలు ఉండగా అత్యధిక జనాభా ఆదివాసీలతో కలిగి ఉంటుంది. పూర్తి ఏజెన్సీ ప్రాంతమైన ఈ మండలంలో నేటికీ అనేక గ్రామాలకు రోడ్డు సౌకర్యాలు లేకపోవడం గమనార్హం. వాన చినుకు పడిందంటే మట్టి రోడ్ల కారణంగా బురదమయంగా మారిపోతాయి. ఇట్టి బురద రోడ్లను బూచీగా చూపి ప్రభుత్వ అధికారులు కానీ, వైద్య సిబ్బంది కానీ ఆ గ్రామాలవైపు కన్నెత్తి చూడని పరిస్థితి నెలకొంది.



2లో..

## పిచ్చి ప్రేలాపనలు మానుకోవాలి

- పువ్వాడ ప్రజల గుండెల్లో ఉన్నారు
- యువత తప్పనిసరిగా లైసెన్స్ తీసుకోవాలి
- సెప్టెంబర్ 23 వరకు ప్రతిరోజూ ఈ ప్రక్రియ కొనసాగుతుంది
- నేటి వరకు 259 మందికి లైసెన్స్‌లు : మంత్రి పువ్వాడ

ఖమ్మం, ప్రభాతవార్త

ఇటీవల కొంత మంది తనపై పిచ్చి ప్రేలాపనలు పేలుతున్నారని అవి మానుకుంటే మంచిదని మంత్రి పువ్వాడ హెచ్చరించారు. వాడవాడ పువ్వాడ కార్యక్రమంలో అనేక సమస్యలు పరిష్కరించబడ్డాయన్నారు. సోమవారం పువ్వాడ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వీడీఓస్ కాలనీలో మంత్రి క్యాంపు కార్యాలయంలో యువతకు డ్రైవింగ్ లైసెన్స్‌లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాహనాలు నడుపుతున్న ప్రతి యువకుడూ తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవాలని అన్నారు. గత నాలుగు రోజులుగా ఉచిత లైసెన్స్ కార్యక్రమం కొనసాగుతోందని, ఇప్పటి వరకు ఆన్‌లైన్ చేసుకున్న వారికి లెర్నింగ్ లైసెన్స్ ధృవ పత్రాలను పంపిణీ చేసినట్లు తెలిపారు. వాహనాలు విపరీతంగా పెరిగి వాటిని నడుపుతున్న వారి సంఖ్య నాలుగింతలు పెరిగాయన్నారు.



2లో..

## కసాయి తండ్రి కర్కశం

- కుటుంబ కలహాలతో పిల్లల్ని చంపిన తండ్రి
- మధిర మండలం రాయపట్నంలో ఘటన

మధిర,జూలై10 ప్రభాతవార్త : చోర ప్రవృత్తికి అలవాటు పడిన వ్యక్తి భార్యపై ఉన్న కోపంతో తనలో ఉన్న కసాయి తనానికి కర్కషత్వాన్ని జోడించి కడుపున పుట్టిన బిడ్డలను నిర్ధాక్షిణ్యంగా కడతేర్చిన విషాద ఘటన సోమవారం ఖమ్మం జిల్లా మధిర మండలం రాయపట్నం గ్రామంలో చోటుచేసుకుంది.

రాయపట్నం గ్రామానికి చెందిన పార్శపు శివరామగోపాల్(30)కి ఇదే గ్రామానికి చెందిన ఆరోగ్య(25)తో 15 ఏళ్ళక్రితం వివాహం జరిగింది. వైవాహిక జీవితంలో భాగంగా



16లో..

## గ్రీవెన్స్‌డే దరఖాస్తులకు ప్రాధాన్యత ఇవ్వండి

అధికారులకు కలెక్టర్ ఆదేశాలు



16లో..

## సంక్షేమ పథకాలకోసం అన్ని గుర్తింపు పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలి

-ఐటిడిఏ పరిపాలన అధికారి భీమ్




# అడవి బిడ్డలకు ఆరోగ్య సేవలెన్నడో?

(మొదటి పేజీ తరువాయి..)

ఈ ప్రాంతాలలో వర్షా కాలం వచ్చిందంటే దోమలు స్వైర విహారం చేస్తుంటాయి. దీంతో అనేక మంది ప్రజలు విషజ్వరాల భారిన పడుతుంటారు. ప్రజలను విషజ్వరాల భారిన పడకుండా దోమల నివారణ కోసం మలేరియా శాఖ దోమల మందును పిచికారి చేయించాల్సి ఉండగా గత నాలుగు సంవత్సరాల నుండి ఈ ప్రాంతాలలో దోమల మందు పిచికారి చేసిన దాఖలాలు కానీ, దోమతెరలు పంపిణీ చేసిన దాఖలాలు కానీ లేవంటే ఆశ్చర్యం కలుగకమానదు.

**-ఇక్కడ ఆర్ఎంపీలదే రాజ్యం ... వీరే శస్త్ర చికిత్స వైద్యనిపుణులు**

మండల వ్యాప్తంగా పదుల సంఖ్యలో ఆర్ఎంపీలు వైద్య సేవలు నిర్వహిస్తూ అమాయకపు గిరిజనుల నుండి వేలాది రూపాయలు దోచేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వ నిబంధనలకు ప్రకారం ఆర్ఎంపీ వైద్యులు చేసే వారు ప్రథమ చికిత్స వరకే వైద్యం చేసి తదుపరి ప్రభుత్వ వైద్యశాలకు తరలి వెళ్ళాల్సిందిగా సూచించాలని చెబుతుంది. కానీ ఏజెన్సీ ప్రాంతాలలో ఆర్ఎంపీలు ఏకంగా వైద్య శాలలనే ఏర్పాటు చేసుకుని ప్రభుత్వ వైద్యశాలలకు మించి బెడ్స్‌ను ఏర్పాటు చేసి చిన్నపాటి ఆపరేషన్‌లు చేయడం లాంటి చికిత్సలు నిర్వహిస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో అనారోగ్యంతో ఉన్న ప్రజలు పట్టణంలోని కార్పొరేట్ వైద్య శాలకు వెళ్ళాలంటే వేల రూపాయల ఖర్చు అవుతుందని, ప్రభుత్వ వైద్యశాలకు వెళ్తే వైద్యులు అందుబాటులో ఉండరని సమీపంలోను, ప్రతినిత్యం అందుబాటులో ఉండే ఆర్ఎంపీ డాక్టర్‌లను ఆశ్రయిస్తున్నారు. దీనిని అదునుగా తీసుకున్న ఆర్ఎంపీలు భారీ స్థాయిలో వైద్యశాలలను ఏర్పాటు చేసుకుని శస్త్ర చికిత్సలు నిర్వహిస్తూ అనేకమంది అనారోగ్యాలకు పాలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నవి. అంతేకాకుండా ఉన్నవి ... లేనివి రోగులకు చెప్పి కార్పొరేట్ వైద్యశాలలతో లోపాయికారి ఒప్పందం కుదుర్చుకుని అక్కడికి తరలించి పర్సంటేజీలు తీసుకుంటున్న ఆరోపణలు కూడా ఉన్నాయి. ఇటువంటి ఆరోపణలు తరుచూ జరుగుతూనే ఉండగా ఇటీవల కాలంలో మరింత ఆకృత్యాలకు దిగుతూ విషజ్వరాలతో తమ వద్దకు వచ్చిన బాధితులను టెస్టుల పేరుతో వేలాది రూపాయలు గుంజి టైఫాయిడ్, మలేరియా వంటి రోగాల గురించి ప్రభుత్వ వైద్యశాలకు సమాచారం తెలియకుండా ప్రైవేటు ఆసుపత్రులకు తరలిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

**-డెంగ్యూ, మలేరియా కేసులు తమ దృష్టికి రాలూదంటున్న వైద్యాధికారులు**

ఆదివాసీ గిరిజన ప్రజలు బురదమైన గ్రామాలలో నివసిస్తూ ఉంటారు. ఈ గ్రామాలలో వర్షాకాలంలో బురదమయం కావడంతో గత నాలుగు సంవత్సరాలకు ముందు దోమల మందు ప్రతి ఇంటికి పిచికారి చేసేవారు. కానీ మర్కోడు సబ్ సెంటర్ కింద ఉన్నటువంటి గ్రామాలలో నాలుగు సంవత్సరాల నుండి దోమల మందు పిచికారి చేయకపోవడానికి గల కారణాలేమిటి ..? ఈ నాలుగు సంవత్సరాల పరిధిలో ఈ గ్రామాలలో మలేరియా టైఫాయిడ్ జ్వరాలు రాలేదా ..? ప్రభుత్వ వైద్యాశాలకు మలేరియా టైఫాయిడ్ టెస్టులు వస్తేనే ఆ గ్రామాలలో దోమల మందు పిచికారి చేస్తారా .. కానీ మర్కోడు సబ్ సెంటర్ కింద ఉన్నటువంటి గ్రామాలకు నాలుగు సంవత్సరాల నుండి డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ టెస్టులు ప్రభుత్వ వైద్యశాలకు రాకపోవడానికి ఎవరి నిర్లక్ష్యం అది ప్రభుత్వ అధికారులతా ... లేదా ఆర్ఎంపీలదా .. ఆదివాసీ గిరిజన ప్రజలు మండల కేంద్రంలో చుట్టూ ఉన్న గ్రామాల నుండి ప్రభుత్వ వైద్యశాలకు వెళ్ళాలంటే 10 నుండి 20 కిలోమీటర్లు వెళ్ళాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. గత్యంతరం లేక ఆదివాసీ గిరిజనులు ఆర్ఎంపీల దగ్గర చికిత్స చేయించుకుంటారు. గత నాలుగు సంవత్సరాల నుండి ప్రభుత్వ వైద్యశాలకు మలేరియా టెస్టు రాకపోతే కనీసం ప్రభుత్వ వైద్యాధికారులైన ఆర్ఎంపీలను సంప్రదించి మలేరియా టెస్టులు వచ్చినటువంటి వాటిని ప్రభుత్వ వైద్యాధికారుల సేకరిస్తే ఈ నాలుగు సంవత్సరాలు కూడా గిరిజన గ్రామాలలో దోమల మందు పిచికారి చేసేవారు. అంటే దీనిని బట్టి చూస్తే ప్రభుత్వం వైద్యాధికారులు ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో ఈ విషయాన్ని చూస్తే అర్థం అవుతుంది. అసలు మర్కోడు సబ్ సెంటర్‌కు హెల్త్ సూపర్‌వైజర్ ఉన్నారా అంటే మర్కోడు సబ్ సెంటర్ కింద గ్రామాలలో కానీ కనీసం సబ్ సెంటర్‌లో కానీ ఎప్పుడు కనపడట్లేదని ఆ సూపర్‌వైజర్ ఎవరో కూడా తెలియదని ఆదివాసీ గిరిజన ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సబ్ సెంటర్‌లో పని చేసే హెల్త్ సూపర్‌వైజర్ ప్రజలకు తెలియని పరిస్థితిలో ఉండటం అధికారులు ఎంత నిర్లక్ష్యమో అర్థమవుతుంది. ఈ ఆదివాసీ గిరిజన గ్రామాలలో నాలుగు సంవత్సరాల నుండి ప్రతి ఊరు ఊరున గ్రామ గ్రామాలలో మలేరియా డెంగ్యూ జ్వరాలతో ప్రజలు ఎన్నో అవస్థలు పడి మెరుగైన వైద్యం కోసం ఆర్ఎంపీల నుండి పట్టణ ప్రాంతాల వైద్యశాలకు వెళ్ళి లక్షల రూపాయలు ఖర్చు పెట్టి వైద్యం చేయించుకున్న వారు ఎంతో మంది ఉన్నారు. ఆదివాసీ గిరిజన గ్రామాలలో చుట్టూ ఎటు చూసినా పొలాలు కాలు పెడితే బురదమయంగా ఉంటాయని, ఇక్కడ మలేరియా, డెంగ్యూ వ్యాధులకు దోమలు ఎక్కువగా అధికమిస్తాయని కనీసం గ్రామాలలో ఉండే ఆశ వర్కర్లు, ఏఎన్ఎంల ద్వారానైనా గిరిజనులకు జ్వరం వస్తే మలేరియా టెస్టులు చేసిన పాపాన పోలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు తెలిసినప్పటికి ప్రభుత్వ వైద్యాశాలకు ఆ గ్రామాలలో డెంగ్యూ, మలేరియా, టెస్టులు వస్తేనే ఆ గ్రామాలను ఎందచుకుని దోమల మందు పిచికారి చేస్తామండటం పద్ధతి కాదని ఆదివాసీ గిరిజన ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ గత నాలుగు సంవత్సరాల నుండి అసలు డెంగ్యూ, మలేరియా, టెస్టులు ఎందుకు ప్రభుత్వ వైద్యశాలకు వెళ్ళడం లేదు. ప్రజలు ఎక్కువగా ఆర్ఎంపీలను ఎందుకు సంప్రదిస్తున్నారు ..? ప్రభుత్వ వైద్యాధికారులు మండలంలో ఉన్న ఆర్ఎంపీలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు .. గ్రామాలలో డెంగ్యూ, మలేరియా వ్యాధులు వస్తే ఆదివాసీ గిరిజన ఆర్ఎంపీలను వద్ద వైద్యం చేయించుకుంటే కనీసం ప్రభుత్వ వైద్యాధికారులు ఆర్ఎంపీల వద్ద వచ్చినటువంటి వ్యాధిగ్రస్తుల వివరాలను తీసుకునే పరిస్థితి లేదు . ప్రభుత్వ వైద్యాధికారులు నిర్లక్ష్యం వలన నాలుగు సంవత్సరాల నుండి డెంగ్యూ, మలేరియా వ్యాధిగ్రస్తులు టెస్టులు ప్రభుత్వ వైద్యశాలకు రాకపోవడం ఆశ్చర్యమేస్తుందని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. తక్షణమే గత నాలుగు సంవత్సరాల నండిడి మర్కోడు, కాచనపల్లి సబ్ సెంటర్‌లో ఉన్నటువంటి గ్రామాలకు జిల్లా అసిస్టెంట్ మలేరియా అధికారి పరిశీలించి మర్కోడులో ఉన్న సబ్ సెంటర్ కింద ఉన్నటువంటి గ్రామాలకు పరిశీలించి బురదమయంగా ఉన్న గ్రామాలలో మలేరియా టైఫాయిడ్ కేసులు వస్తేనే దోమల మందు కొడతాం అనకుండా వర్షాకాలంలో దోమల వలన మలేరియా టైఫాయిడ్ లాంటి రోగాలు వస్తాయి కాబట్టి సబ్ సెంటర్‌లలో వైద్య సిబ్బందిని ఏర్పాటు చేసి ముందస్తుగా గ్రామాలలో దోమల మందు పిచికారి చేస్తే ఆదివాసీ గిరిజనులకు రోగాలు భారిన పడకుండా ఉండగలుగుతామని ప్రైవేటు వైద్యశాలలో లక్షల రూపాయలు ఖర్చు పెట్టే పరిస్థితి ఏర్పడిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

**-పర్యవేక్షణ మరిచిన జిల్లా వైద్యాధికారులు**

ఏజెన్సీ ప్రాంతంలో ఇటువంటి సంఘటనలు కోకొల్లలుగా జరుగుతున్న క్షేత్రస్థాయిలో జిల్లా వైద్యాధికారులు పరిశీలించిన దాఖలాలు లేవని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఏజెన్సీ ప్రాంతాల్లో ఆర్ఎంపీల యొక్క ఆగడాలను, గిరిజనులు ఎదుర్కొంటున్న ఆరోగ్య పరిస్థితుల గురించి జిల్లా అధికారులు పర్యవేక్షించి తగిన చర్యలు తీసుకుని న్యాయం చేయాలని ఏజెన్సీ ప్రజలు కోరుకుంటున్నారు. తక్షణమే జిల్లా కలెక్టర్ కలుగజేసుకుని ఆళ్ళపల్లి మండల వ్యాప్తంగా దోమల నివారణకు చర్యలు తీసుకుంటూ, డెంగ్యూ, మలేరియా జ్వరాల నివారణకు వైద్యులు తగిన చర్యలు తీసుకునే విధంగా ఆదేశించాలని ఆదివాసీలు కోరుకుంటున్నారు.

ఈ విషయమై జిల్లా అసిస్టెంట్ మలేరియా అధికారిని ప్రభాతవార్త వివరణ కోరగా గతంలో మర్కోడు సబ్ సెంటర్ కింద ప్రభుత్వ వైద్యశాల మలేరియా టెస్టులు రాకపోవడం వలన దోమల మందు పిచికారి చేయలేదని, ఏ గ్రామంలోనైనా ఒక్క మలేరియా కేసు వచ్చినా ఆ గ్రామంలో దోమల మందు పిచికారి చేపిస్తామని వారన్నారు.

# కసాయి తండ్రి కర్కశం

(మొదటి పేజీ తరువాయి..)

కూలి పనులు చేసుకుని జీవనం సాగించే ఈ కుటుంబంలో ఆర్థిక సమస్యలతో భార్యాభర్తల మధ్య తరచుగా గొడవలు జరుగుతుండేవి. ఈక్రమంలో నిందితుడు చెడు వ్యసనాలకు బానిసగా మారడంతో పాటు చోర ప్రవృత్తికి అలవాటు పడ్డాడు. ఇటీవలి కృష్ణాజిల్లా ప్రాంతంలోని ఓ పట్టణానికి చెందిన లారీ యజమాని వద్ద క్లీనర్‌గా పనిచేస్తూ వారి వద్ద నుండి రూ.50వేలను చోరీచేసి తీసుకురావడం తో వారు పోలీసులకు ఫిర్యాదు చేయడం, ఆ తరువాత మధిర ప్రాంతంలో ద్విచక్రవాహనాలను చోరీ చేసినట్లుగా పోలీసులు గుర్తించి అదుపులోకి తీసుకుని జామీనుపై వదిలిపెట్టినట్లు సమాచారం. ప్రస్తుతం నిందితుని వ్యసనాలు, మద్యం తాగి భార్యను కొట్టడం వంటి సంఘటనల నేపథ్యంలో భార్య ఆరోగ్య తన ఇరువురు పిల్లలైన రామకృష్ణ(8) ఆరాధ్య(6)లను తన వద్ద ఉంచుకుని పుట్టింటి వద్ద ఉంటూ కూలీపనులు చేసుకుని జీవిస్తున్నది. ఇరువురు పిల్లలు గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో రామకృష్ణ మూడోతరగతి, ఆరాధ్య 1వతరగతి చదువుతున్నారు. కాగా నిందితుడు సోమవారం మధ్యాహ్నం సమయంలో భార్య కూలిపనులకు వెళ్ళిన సమయంలో పాఠశాలకు వెళ్ళి ఇరువురు పిల్లలను తీసుకుని ఇంటికి వచ్చాడు. వారితో సరదాగా గడిపిన శివగోపాల్ సాయంత్రం సమయంలో వారిని గొంతునులిమి చంపి గోనె సంచిలో పెట్టి ఏమితెలియని వానిగా పరారయ్యాడు. కూలీ పనులకు పోయి ఇంటికి వచ్చిన భార్య ఆరోగ్య పిల్లలు కనిపించకపోవడం, ఇంటిలో గోనెసంచులు కనిపించడంతో అనుమానం వచ్చి చూసే సరికి ఇరువురు పిల్లలు విగతజీవులుగా కనిపించడంతో బోరుమని విలపించింది. ఈమె ఏడుపుతో అక్కడికి చేరుకున్న స్థానికులు నిందితుడు చేసిన కర్కషపుదుశ్చర్యపై ఆవేదనను వ్యక్తం చేశారు. అప్పటివరకు ఆడుకున్న పిల్లలు మృత్యువాత పడ్డారన్న షయంతో గ్రామంలోని ఎస్సీకాలనీలో విషాద ఛాయలు అలుముకున్నాయి. విషయాన్ని తెలుసుకున్న మధిరపట్టణ ఎస్‌హెచ్‌వో ట్రైనీ ఐపిఎస్ అవినాష్‌కుమార్, ఎస్ఐ సతీష్‌కుమార్ సంఘటనా స్థలానికి వెళ్ళి వివరాలు తెలుసుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మధిర ప్రభుత్వ సిహెచ్‌సికి తరలించారు. కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌హెచ్‌వో తెలిపారు. కాగా సంఘటన వివరాలు తెలుసుకున్న వైరా ఎసిపి రహమాన్ సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేసారు.

# పర్యావరణ ఆడిటింగ్ బృందం పర్యటన

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**

బూర్గంపహాడ్ మండలం అంజనాపురం గ్రామంలోని జీకేఎఫ్ ఆగ్రోఫారెస్ట్రీ ప్రధాన కార్యాలయంతో పాటు, కార్బన్ క్రెడిట్ ప్రాజెక్టులో నమోదైన పాండురంగాపురం గ్రామంలోని రైతుల వ్యవసాయ క్షేత్రాలను పర్యావరణ ఆడిటింగ్ కమిటీ సభ్యులు సోమవారం సందర్శించారు. పర్యావరణనాన్ని పరిరక్షిస్తూ రైతులకు అదనపు ఆదాయంగా కార్బన్ క్రెడిట్ ప్రోత్సాహకాలను అందించే ఉద్దేశంతో తెలుగు రాష్ట్రాల్లో కార్బన్ క్రెడిట్ ప్రాజెక్ట్ మీద పయనీర్ అసోసియేషన్ వారి నేతృత్వంలో ఏర్పాటు చేయబడిన జీకేఎఫ్ ఆగ్రో ఫారెస్ట్రీ సంస్థ పని చేస్తున్న విషయం అందరికీ తెలిసిందే. ఈ పర్యటనలో ఆడిటింగ్ బృందం సభ్యులు అపర్ణ, ప్రియాంక కార్బన్ ప్రాజెక్ట్‌కి సంబంధించినటువంటి సంస్థ పనితీరును పరివీలించడంతోపాటు, జీకేఎఫ్ సంస్థ రైతులతోపాటు వివిధ రైతు సంఘాలతో చేసుకుంటున్నటువంటి ఒప్పంద పత్రాలను క్షుణ్ణంగా తనిఖీ చేయడంతోపాటు సందేహాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సంస్థ




పనితీరును, రికార్డుల నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేసిన కమిటీ నిర్దేశించుకున్నటువంటి సమయంలోగా ఎక్కువమంది రైతులకు ఈ ఫలాలు అందేలాగా చూడటంతో పాటు, మిగిలిన నమోదు ప్రక్రియను వేగవంతం చేయవలసిందిగా సూచించడం జరిగింది. ఈ పర్యటనలో ఆడిటింగ్ బృంద సభ్యులుతో పాటు, టెక్నికల్ హెడ్ వంశీకృష్ణ, మార్కెటింగ్ డిపార్ట్మెంట్ కృష్ణ, పాండురంగాపురం రైతులు జీవన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, మధుసూదనారెడ్డి, రంగారావులు పాల్గొని కమిటీ సభ్యులకు తమ వ్యవసాయ క్షేత్రాలను చూపించడంతోపాటు తమ సాగు పద్ధతులను కమిటీ సభ్యులకు వివరించారు.

# పిచ్చి ప్రేలాపనలు మానుకోవాలి

(మొదటి పేజీ తరువాయి..)



దాన్ని దృష్టిలో పెట్టుకుని 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ లైసెన్స్ పొందాలని కోరారు. ఇప్పటి వరకు తాను చేపట్టిన కార్యక్రమాల్లో యువతకు డ్రైవింగ్ లైసెన్స్ ఇవ్వడం చాలా సంతృప్తినిచ్చిందన్నారు. వాడ వాడ పువ్వాడ కార్యక్రమంలో అనేక పనులు పరిష్కరించబడ్డాయని తెలిపారు. ఇటీవల తనపై కొంత మంది పిచ్చి ప్రేలాపనలు పేలుతున్నారని అవి మానుకుంటే మంచిదని హితవు పలికారు. పువ్వాడ వాడల్లో కాదు ప్రజల గుండెల్లో ఉన్నారని, అది తెలిసిన పలువురు ఇతర పార్టీల వాళ్ల భయంతో గుండెలు బాదుకుంటున్నారని విమర్శించారు. కొందరు వక్రబుద్ధితో ఖమ్మంలో నీచరాజకీయాలు చేస్తున్నారని, సభ్య సమాజం తలదించుకునే విధంగా రాజకీయాలు చేయడం ద్వారా ప్రజల్లో మీరే పలచన అవుతురని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, ఆర్‌టీఓ కిషన్‌రావు, జిల్లా ఆర్‌టీఏ మెంబర్ వల్లభనేని రామారావు, సుడా చైర్మన్ విజయ్‌కుమార్, ఎంవీఐ వరప్రసాద్, ఆర్‌జేసీ కృష్ణ, కార్పొరేటర్ నాగండ్ల కోటేశ్వరరావు, మెంటెం రామారావు, దొరేపల్లి శ్వేత తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మానుకొండ రాధాకిశోర్ కుమారుడు

# గుండెపోటుతో మృతి

(మొదటి పేజీ తరువాయి..)

బాలాపేట్‌లో సోమవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. నగరానికి చెందిన శ్రీధర్ జిమ్‌కు వెళ్లి ఇంటికి వచ్చిన తర్వాత కొద్ది సేపటికే అస్వస్థతకు గురయ్యాడు. గమనించిన కుటుంబ సభ్యులు అతడిని హుటాహుటిన స్థానిక ఆస్పత్రికి తరలించారు. కాగా శ్రీధర్ అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. శ్రీధర్ మృతి పట్ల పలువురు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

## సోలార్ విద్యుత్‌ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**సత్తుపల్లి, జూలై 10, ప్రభాతవార్త:**
సత్తుపల్లి పట్టణ శివారులో వేంచేసి ఉన్న శ్రీ లలిత, శ్రీ గాయత్రి సహిత శ్రీ జ్ఞాన సరస్వతి ఆలయంలో సోలార్ విద్యుత్‌ను సోమవారం ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ప్రారంభించారు. ఆలయన నిర్వహణకు విద్యుత్ వినియోగార్ధం దాతలు కొడిమెల నిర్మలాదేవి జ్ఞాపకార్ధం, కొండా అనీల్ కృష్ణశర్మ దీప్తి శ్రీ దంపతులు , వల్లిశ్రీ తోలేటి దంపతులు, రాజశేఖర్ తోలేటి దంపతులు, విశ్వ విపాక తదితరులతో రూ. 3 లక్షల 35 వేల విలువైనటువంటి సోలార్ విద్యుత్‌ను ఎమ్మెల్యే సండ్ర ప్రారంభించారు. ఆలయ నిర్వహణకు దాతృత్వంతో ముందుకొచ్చి సహకారం అందించిన పై కుటుంబాల వారికి ఎమ్మెల్యే సండ్ర వెం కట వీరయ్య అభిందనలు తెలిపారు. సోలార్ విద్యుత్ ప్రారంభోత్స వానిక విచ్చేసిన ఎమ్మెల్యే సండ్రను స్వాగతించి ఆలయ కమిటీ ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, డిసిసిబి డైరెక్టర్ చల్లగుళ్ల కృష్ణయ్య, ఆలయ అ ధ్యక్షులు కోడిమెళ్ల అప్పారావు, కోశాధికారి పుల్లారావు, గౌరవ అధ్యక్షులు జగన్మోహన్‌రావు, వైస్ ప్రెసిడెంట్ శర్మ, ప్రముఖులు అలవాల శ్రీనివాసరావు, ఊటుకూరి వినోద్, మల్లిఖార్జున్, మాదిరాజు కృష్ణారావు, కొండపల్లి వినోద్ తదితర బ్రాహ్మణులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే సండ్ర





**సత్తుపల్లి, జూలై 10, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని తుమ్మూరు గ్రామానికి చెందిన సీవీఆర్ టీవి రిపోర్టర్ తల్లాడ రాంబాబు, స్వరూప దంపతుల కుమారుడు మోహిత్ అజయ్ కుమార్ , జ్యోతిక ల వస్త్రలంకరణకు హాజరైన ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య చిన్నారులను ఆశీర్వదించారు. అదే విధంగా ఇటీవల మృతి చెందిన జంజునూని మన్మధరావు స్వగృహానికి వెళ్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆకుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తె లిపారు. అదే విధంగా పొన్నగంటి చిన్నలింగయ్య మృతి చెందగా వారి స్వగృహానికి వెళ్లి చిన్న లింగయ్య చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళుల అర్పించారు. ఎమ్మెల్యే వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, జెడ్పిటీసీ రామారావు, సర్పంచ్ మోదుగు నీలిమా, సొసైటీ అధ్యక్షులు చిలుకుర్తి కృష్ణమూర్తి, ఎంపిటీసీ నిమ్మగడ్డ కృష్ణకుమారి, గ్రామశాఖ అధ్యక్షులు దేవరపల్లి సాంబశివరావు, మాదిరాజు బంగారు రాజు శర్మ, వైస్ సర్పంచ్ మోరంపూడి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ పి. వెంకటేశ్వరరావు, మన్నేని శ్రీను, తల్లాడ ముత్యం, గోదా నాగరాజు, నారగాని కృష్ణ, తల్లాడ నర్సింహారావు, డొంకెన రాంబా బు, తల్లాడ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## దశ దిన కర్మకు హాజరైన కొండూరి



**పెనుబల్లి రూరల్, జూలై 10, ప్రభాతవార్త:**
కొత్త కారాయిగూడెం గ్రామంలో మొగిలిపువ్వు లక్ష్మీ కాంతం ఇటీవల మృతి చెందగా ఆమె దశ దిన కర్మ సోమవారం నిర్వహించారు ఈ కార్యక్రమానికి నయోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కొండూరు సుధాకర్ హాజరై ఆమె చిత్ర పటానికి పూల మాలలువేసి నివాళులు అర్పించారు. ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్ర మం లో కొంగా దామోదర్‌రావు, గూడూరి మాధవరెడ్డి, కర్రి సదానంద రావు, కర్రి కమలాకర్, యలమంచి రమేష్, బొర్రా కొటేశ్వరరావు, కొప్పుల వెంకటేశ్వరరావు, చెక్కిలాల వంశీ, వంగా సుభాష్ పాల్గొన్నారు.

## టోకెన్ సమ్మె ప్రారంభం

**టేకులపల్లి,ప్రభాతవార్త:**
మధ్యాహ్న భోజన కార్మికుల టోకెన్ సమ్మె జూలై 10,11,12 తేదిల సమ్మె సీఐటియు జిల్లా కార్యదర్శి అబ్దుల్ నభి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈసం రాణి అద్యక్షతన జరిగిన సభలో మాట్లాడుతూ మద్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం 26వేలు ఇవ్వాలని, మేను చార్జీలు తగ్గించాలని కార్మికుల పై రాజకీయ వేదింపులు ఆపాలని, ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన వేతనాలు, ఏరియల్స్ తో సహా చెల్లించాలని లేని పక్షంలో నిరవదిక సమ్మెలోకి సోతామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాగలక్ష్మి, సోన, భద్రమ్మ, నాగమణి, భద్రమ్మ, పద్మ, లాలమ్మ, అమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘ కమిటీ ఎన్నిక ఏకగ్రీవం



**టేకులపల్లి, ప్రభాతవార్త:**
మండలంలోని మున్నురు కాపు సంక్షేమ సంఘం మండల అద్యక్షుడు లక్కినేని వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సోమవారం టేకులపల్లి గ్రామ శాఖ మున్నూరు కాపు నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. టేకులపల్లి గ్రామ అద్యక్షుడుగా కడుదుల వెంకటరామారావు, ప్రధాన కార్యదర్శి కడుదుల రాము, ఉపాద్యాక్షులుగా యాసం ప్రసాద్, సహాయ కార్యదర్శిగా తిరుచి ముత్తుస్వామి, గౌరవ అద్యక్షులుగా వీరన్న, కోశాధికారిగా యాసం స్వామి, ప్రచార కార్యదర్శి సామినేని సాయితేజను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా లక్కినేని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మండలంలో మున్నూరు కాపులు ఏకం కావాలని తెలంగాణ రాష్ట్రంలో 28శాతం ఉన్న మున్నూరు కాపులకు ప్రభుత్వం నుంచి ఏవిధమైన సహాయ సహకారాలు అందడంలేదని మనహక్కుల కోసం మనం కలసికట్టుగా పోరాడుతూ మన హక్కులను సాధించుకోవాలని పిలుపు నిచ్చారు. సమావేశంలో నాగినేని నర్సింహరావు, కలత్తూరు కందస్వామి, నర్సింగ్ లక్ష్మయ్య, లక్కినేని రంగా, గంగారపు రమేష్, రామిశెట్టి వీరయ్య, సంపటి వెంకటేశ్వర్లు, పాశం హరినాథ్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేతలపై కేసులు సరికాదు:కోరం

**కామేపల్లి, జూలై 10 ప్రభాతవార్త:**



పండితాపురం గ్రామంలో కాంగ్రెస్ నేతలపై కేసులు నమోదు చేయడం సరికాదని ఇ భద్రాద్రి కొత్తగూడెం జడ్పీ చైర్మన్ కోరం కనకయ్య అన్నారు. కామేపల్లి పోలీసు స్టేషన్ బయట సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన ప్రసంగించారు.పండితాపురంలో జరిగిన గొడవకు తమ పార్టీ నేత డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబుకు ఏలాంటి సంబంధం లేదని,అయినా అక్రమంగా కేసునమోదు చేశారని అన్నారు. .కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలకు ఇబ్బందులకు గురి చేస్తుం డటం అమానుషం అన్నారు.ఈ ప్రభుత్వం ఎల్లకాలం అధికారంలో ఉండదనే వాస్తవాన్ని పోలీసులు గుర్తుంచుకోవాలని కోరారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మేకల మల్లికార్జున్‌రావు, శీలం పుల్లయ్య, శ్రీను, పాటిబండ్ల ప్రసాద్, భూక్యా నాగేంద్రబాబు, దొడ్ల వేణు, చల్లా నాగేశ్వరరావు, శేఖర్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లిబాబు యాదవ్‌పై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేయాలి

**కామేపల్లి, జూలై 10 ప్రభాతవార్త:**



s పండితాపురం గ్రామానికి చెందిన డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్‌పై పెట్టిన అక్రమ కేసులనుత క్షణమే ఎత్తివేయాలని యాదవ్ సంఘం నాయకులు పుచ్చకాయల సత్యనారాయణ డిమాండ్ చేశారు. సోమవారం తాళ్లగూడెంలో నిర్వహి ంచిన సమావేశంలో ప్రసంగించారు.జిల్లా యాదవ సంఘం నేత మల్లిబాబు యాదవ్‌పై అక్రమ కేసులు నమోదు చేయడం అమానుషం అన్నారు.కేవలం రాజకీయ కక్షపూరితంగానే మల్లిబాబు యాదవ్‌ని కేసులో ఇరికించారని అన్నారు.అక్రమంగా పెట్టిన కేసులు ఎత్తివేయకపోతే యాదవసంఘం, బీసీ సంఘాలకు కలుపుకొనిఆందోళనలను నిర్వహిస్తా మన్నారు.ఈ సమావే:ంలో ముత్తిబోయిన రాంమూర్తి, బండి నర్సింహరావు, మేకల మల్లికార్జునరావు, గురవయ్య, పాపయ్య, ఎర్రబోయిన ప్రభాకర్, సింగం వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### ప్రభుత్వ విద్యా సంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :**
ఈనెల 12న వామపక్ష విద్యార్థి సంఘాలు నిర్వహించే విద్యా సంస్థల బంద్‌కు డీవైఎఫ్ఐ సంపూర్ణ మద్దతిస్తుందని జిల్లా నాయకుడు అజ్మీర సాయికుమార్ తెలిపారు. పాఠశాలలు ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా ఇప్పటి వరకు పాఠ్య పుస్తకాలు అందలేదని, అనే ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలు నెలకొని ఉన్నాయని, విద్యార్థులు లేక కొన్ని పాఠశాలలు మూసేస్తున్నారని వీటన్నిటికి ప్రభుత్వం బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్పోరేట్, ప్రవేటు విద్యాసంస్థలకు అనుమతులు ఇస్తూ ఎటువంటు నిబంధన లేకుండా విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. విద్యా హక్కు చట్టం 2009 తుంగలో తొక్కి ఇష్టం వచ్చిన రీతిలో ప్రభుత్వ బాడీ లేకుండా ఫీజులు వసూలు చేస్తున్నారని, పాఠశాలల్లో పుస్తకాలు, ఇతర సామాగ్రి ఎక్కువ రేట్లకు అమ్ముతూ తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. న్యాయమైన డిమాండ్లతో జరిపే బందుకు డీవైఎఫ్ఐ సంపూర్ణమద్దతు ఇస్తుందని తెలిపారు. కార్యక్రమంలో సుమన్, వెంకన్న, వెంకటరమణ, చరణ్, కుమార్, గోపి పాల్గొన్నారు.

## భారీగా గంజాయి పట్టివేత



**టేకులపల్లి, ప్రభాతవార్త:**
టేకులపల్లి మండలంలో ఇల్లందు కొత్తగూడెం ప్రధాన రహదారిలో భారీ మొత్తంలో గంజాయి పట్టివేత జరిగిన సంఘటన సోమవారం జరిగింది. టేకులపల్లి పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇల్లందు డీఎస్పీ రమణామూర్తి వివరాలు వెల్లడించారు. ఇల్లందు కొత్తగూడెం ప్రధాన రహదారిలోని టేకులపల్లి మండల పరిధిలో గల తడికల పూడి ఎక్స్ రోడ్ సమీపంలో పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా గంజాయి వ్యాపారి గమనించి అతి వేగంగా వాహనంను నడుపుతూ అదుపు తప్పి సమీపంలో ఉన్న ఏపీ 27 సీసీ 9291 నెంబరు గల కారు పోలంలోకి దుసుకుని వెళ్లి బోల్తా పడగా పోలీసులు పట్టుకున్నట్లు తెలిపారు.ఆ కారులో రెండు క్వింటాల 34కేజీల గంజాయి గుర్తించినట్లు తెలిపారు.నిందితుడు నిజామాబాద్ జిల్లాకు చెందిన సురేష్‌ను అదుపులోకి తీసుకొని విచారించగా హైద్రాబాద్ పట్టణంలోని ఘట్ కేసరికు చెందిన సంతోష్‌కు అమ్ముతున్నట్లు తెలిపారు. హైద్రాబాద్ నుండి సీలేరు వెళ్లి అక్కడ మణికంఠ సహాయంతో సీలేరులో కొనుగోలు చేసినట్లు తెలిపారు. మణికంఠ, సతీష్‌ల కోసం దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో టేకులపల్లి సీఐ ఇంద్రసేనరెడ్డి, ఎస్సై రమణారెడ్డి, ఏఎస్సై భూక్య కృష్ణనాయక్, పోలీసులు,బి. సురేష్, జి. రమణా, శ్రీను, కృష్ణ,ప్రసాద్ తదితరులు ఉన్నారు.

### మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**టేకులపల్లి, ప్రభాతవార్త:**
మద్యాహ్న భోజన కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ఆ సంఘం జిల్లా నాయకులు సతీష్ ప్రభుత్వంను డిమాండ్ చేశారు. సోమవారం సమ్మె చేస్తున్న మద్యాహ్న భోజన కార్మికులను సంఘీభావం తెలిపారు మద్యాహ్న భోజన సమ్మె టోకెన్ కార్యక్రమంను ఉద్దేశించి గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అద్యక్షులు సతీష్ మాట్లాడుతూ పిల్లలకు మెరుగైన మద్యాహ్న భోజనం అందిచే కార్మికులకు కడుపు మాడ్చడం అనేది సరైంది కాదని, రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ మండల సీఐటియు నాయకులు రాజయ్య, నాగరాజు, శివ, మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

## చెత్త ట్రాక్టర్‌ను అడ్డుకున్న కార్మికులు

**టేకులపల్లి, ప్రభాతవార్త:**
గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె చేస్తున్న తరుణంలో టేకులపల్లి మండలంలోని కోదండ రామాలయం సంత వద్ద గ్రామ పంచాయతీ కార్మికులు బయట వ్యక్తులతో పని చేయించడంతో చెత్త ట్రాక్టర్‌ను అడ్డుకొని ఎదుట బైఠాయించి సోమవారం నిరసన వ్యక్తం చేశారు. కార్మికులందరు సమ్మెలో పాల్గొంటుంటే వేరే వ్యక్తుల ద్వారా పనులు చేయించడం అనేది కారినమకుల మనోభావాలను దెబ్బతీసేలా ఉందని, అధికారులు ఇప్పటికైనా వారి తీరు మార్చుకొని గ్రామపంచాయతీ కార్మికులకు సహాకరించాలని కోరారు.కార్యక్రమంలో జిల్లా జేఏసీ నాయకులు మాలోత్ సతీష్, నాగేశ్వరావు, మూడు బిచ్చు, రాంబాబు, ప్రవిణ్, ఎర్రయ్య, వెంకటేశ్వర్లు, మహేష్, వీరన్న పాల్గొన్నారు.




## పర్ణశాల సర్పంచ్ ఆరోపణల్లో వాస్తవం లేదు

**-పర్ణశాల గ్రామపంచాయతీ కార్యదర్శి గాదె ప్రసాదరెడ్డి**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

పర్ణశాల గ్రామపంచాయతీలో కార్యదర్శి నిధులు దుర్వినియోగం చేశాడని గ్రామపంచాయతీ సర్పంచ్ తెల్లం వరలక్ష్మి చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదని పర్ణశాల గ్రామపంచాయతీ కార్యదర్శి గాదె ప్రసాదరెడ్డి సోమవారం ఖండించారు. శ్రీరామనవమి సందర్భంగా పర్ణశాలలో చేసిన వివిధ అభివృద్ధి పనులకు ఉన్నతాధికారుల ఆదేశాలు, స్థానిక సర్పంచ్ వరలక్ష్మి మౌఖిక ఆదేశాలతోనే అభివృద్ధి పనులకు నిధులు ఖర్చు చేశామని, వీటిలో ఎటువంటి నిధులు దుర్వినియోగం కాలేదని ఆయన ప్రభాతవార్తకు వివరణ ఇచ్చారు. కక్షపూరితంగానే నాపై ఆరోపణలు చేస్తున్నారని సర్పంచ్ ఆరోపణలను ఆయన ఖండించారు.

## కొండరెడ్ల విద్యార్థులకు ప్రోత్సాహాల కింద నగదును బహుమతి

**-ఐటిడిఏ పరిపాలన అధికారి భీమ్**

భద్రాచలం ప్రభాతవార్త:



2022-23 విద్యా సంవత్సరంలో కొండ రెడ్ల కుటుంబాలలోని(పీవీటీజీ) బాలికలు, బాలురు ఆరో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలలో అత్యధిక మార్కులతో పాసై హైదరాబాద్, ఆసిఫాబాద్ జిల్లాలో చదువుకుంటున్న బాలికలకు, బాలురకు, ప్రోత్సాహాల కింద నగదు అందించడం జరిగిందని ఐటీడీఏ పరిపాలన అధికారి భీమ్ అన్నారు. సోమవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో కొండ రెడ్ల కుటుంబాల బాలికలకు, బాలురకు, ప్రాజెక్ట్ అధికారి గౌతమ్ పోట్రూ ఆదేశాల మేరకు, ఎస్ఓ సురేష్‌బాబు సమక్షంలో ముగ్గురు విద్యార్థినిలకు 5వేలు చొప్పున, 9 మందికి రూ.10వేలు చొప్పున ప్రోత్సాహాల కింద వారి కుటుంబ సభ్యుల సమక్షంలో అందజేశారు. నగదు పురస్కారాలు అందుకున్న బాలికలు అశ్వారావుపేట మండలం బండారు గుంపుకు చెందిన అక్షయ రెడ్డి ఇంటర్మీడియట్ బైపీసీ రూ.5వేలు, రెడ్డిగూడెంకు చెందిన తేజస్వినికి రూ.5వేలు, సిహెచ్.మహేశ్వరికి రూ.5వేలు, చిప్పాల వైశాలి, రేణుక, అరుణ, బుజ్జి, ధనలక్ష్మి, గాయత్రి, రాజేశ్వరి, శ్రీనివాసరెడ్డి, సంతోష్‌లకు రూ.10వేలు చొప్పున అందించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అనసూయ రెడ్డి, సూర్యకాంతం, విద్యార్థినీలు పాల్గొన్నారు.

## నక్కిబోయిన శ్రీనివాస్‌యాదవ్ దశదినకర్మలకు హాజరైన రేగా

చర్ల, ప్రభాతవార్త :

భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలం నియోజకవర్గం పరిధిలోని చర్ల మండలం బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నక్కినబోయిన శ్రీనివాస్‌యాదవ్ ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో ఆదివారం గుంపెనగూడెంలోని వారి నివాసానికి వెళ్ళి దశదినకర్మలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, భద్రాద్రికొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మరియు పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు రేగా కాంతారావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



# అర్హులైన పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

**-సాగులో ఉన్న ఆదివాసీ రైతులకు పోడు పట్టాలు ఇవ్వాలి**

**-సీపీయం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చా వెంకటేశ్వర్లు**

**-సీపీయం పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :




అర్హులైన పేదలందరికి రాష్ట్ర ప్రభుత్వం ఇండ్లు, ఇండ్లస్థలాలను మంజూరుచేయాలని, సాగులో ఉన్న పోడు భూములకు పట్టాలు మంజూరు చేయాలని సీపీయం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చా వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీయం పార్టీ ఆధ్వర్యంలో ములకపాడు నుండి స్థానిక తహసిల్దార్ కార్యాలయం వరకు సోమవారం భారీ ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ మణిధర్‌కు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ .. వలస ఆదివాసీ, గొత్తికోయలను ఎస్టీ కోయలుగా గుర్తించాలని, పోడు సాగుచేస్తున్న ఆదివాసీ రైతులకు సుమారు 2వేల మందికి పట్టాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అర్హులైన పేదలందరికి గృహలక్ష్మీ పథకం ద్వారా రూ.5లక్షలు మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత సంవత్సరం జూలై నెలలో భారీ వర్షాలకు, వరదలకు వచ్చిన రావాసాని కి తరలించిన చాలా మంది కుటుంబాలకు ప్రభుత్వం రూ.10వేలు చెల్లించలేదని వారందరికి రూ.10వేలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీయం పార్టీ భద్రాచలం డివిజన్ కో.కన్వీనర్ కారం పుల్లయ్య, జిల్లా కమిటీ సభ్యుడు యలమంచి వంశీకృష్ణ, మర్మం చంద్రయ్య, కొర్సా చిలకమ్మ, బొల్లి సూర్యచంద్రరావు, యలమంచి శ్రీనుబాబు, మర్మం సమ్మక్క, సర్పంచ్‌లు మిడియం జయ, కల్లూరి దేవి, టీ.తిరుపతిరావు, ఉపసర్పంచ్‌లు వాగే ఖాదర్‌బాబు, బొల్లి సత్యనారాయణ, గుడ్ల రామ్మోహన్‌రెడ్డి, సోయం వీర్రాజు, సరియం ప్రసాద్, కాక కృష్ణ, కల్లూరి లక్ష్మయ్య, బైరెడ్డి సతీష్, కుమ్మరికుంట్ల సాంబశివరావు, కొమురం చంటి తదితరులు పాల్గొన్నారు.

# చెన్నాపురంలో వెల్లివిరిసిన ఆనందం

**-వైద్య ఉద్యోగిని ఆధ్వర్యంలో ఘనంగా సామూహిక సీమంతం**

చర్ల, ప్రభాతవార్త :



ఛత్తీస్‌ఘడ్ సరిహద్దులోని భద్రాద్రికొత్తగూడెం చర్ల మండలంలోని మారుమూల గిరిజన గ్రామమైన చెన్నాపురంలో సోమవారం నిర్వహించిన సామూహిక సీమంతాల కార్యక్రమంతో గ్రామంలో పండుగ వాతావరణంతో పాటు గిరిజనుల మోములో ఆనందం వెల్లవిరిసింది. చర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెల్త్ సూపర్‌వైజర్‌గా విధులు నిర్వహిస్తున్న వెంకటనర్సమ్మ - జర్నలిస్టు మురళీకృష్ణ దంపతుల ఆధ్వర్యంలో 19 మంది గర్భిణీ మహిళలకు సామూహిక సీమంతం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి గర్భిణీ మహిళ కాళ్లకు పసుపు రాసి పసుపు, కుంకుమలతో పాటు చీర, జాకెట్, పెట్టి కోట్లు, పువ్వులు, పండ్లను బహూకరించి సంప్రదాయబద్దంగా సీమంతం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన 150 మంది గిరిజనులకు పులిహోర, లడ్డు, పండ్లు, బిస్కెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంకు ముఖ్యఅతిథులుగా చర్ల, సత్యనారాయణపురం పీహెచ్‌సీ వైద్యులు డా.శ్రీధర్, డా.దివ్యనయనలు మాట్లాడుతూ .. ఇటువంటి కార్యక్రమాల ద్వారా గర్భిణీలను గౌరవించడం అభినందనీయమన్నారు. ఉద్యోగ బాధ్యతలతో పాటు సేవా కార్యక్రమాలలోను ముందున్న వెంకటనర్సమ్మ దంపతులు ఆదర్శనీయమన్నారు. గత నెలలోను రాళ్లపురం గ్రామానికి చెందిన 12 మంది గర్భిణీలకు ఈ దంపతులు సీమంతం నిర్వహించారని గుర్తు చేశారు. మరోమారు 19 మంది గర్భిణీలకు సీమంతం నిర్వహించి తమ గొప్ప మనస్సును చాటుకున్నారని ప్రశంసించారు. ఇటువంటి మరిన్ని సేవాకార్యక్రమాలు నిర్వహించి పేద మహిళలకు ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం, ఈ కార్యక్రమం ద్వారా తమను పెద్దలు ఆశీర్వదించడం తమలో ఉత్సాహాన్ని నింపిందన్నారు. తమ జవాబ్దారి కుటుంబం ద్వారా గత మూడేళ్లఆ చర్ల మండలంలో అనేక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డీపీఎంవోలు చింత సత్యనారాయణ, ఆడెపు ముత్యాలరావు, హెచ్‌ఈవోలు వేణుగోపాల్, తాటి బాబురావు, సూపర్‌వైజర్ కనకదుర్గ, పటేల్, వెంకటేశ్వర్లు, వైద్యసిబ్బంది, నర్సింహారావు, వరప్రసాద్, సుబ్బారావు, పార్వతి, సంధ్య, దీప్తి, కవిత, దేవి పాల్గొన్నారు.

## గిరిజనేతరులకు ఇచ్చిన టెండర్లను వెంటనే రద్దు చేయాలి

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

భద్రాచలం ఐటిడిఏలో గిరిజనులు, ఆదివాసీలకు చేసిన మోసం గురించి గిరిజనేతరులకు అన్యాయంగా టెండర్లు కట్టిపెట్టడం జరిగిందని, తమ గోడును విన్నవించుకోవడానికి వస్తే ఓ ఒక్క అధికారి కూడా సీట్‌లో లేని పరిస్థితి అనేక సార్లు నెలకొన్నాయని, అదేవిధంగా ఐటిడిఏలో జరిగిన కుంభకోణాలపై అనేకసార్లు అధికారులకు వినతిపత్రం సమర్పించినా పట్టించుకోవడం లేదని సేవాలాల్ సేన జిల్లా ఇంచార్జ్ శివనాయక్, నాగేంద్రలు అన్నారు. ఆదివారం వారు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఐటిడిఏ పీవోకు సమర్పించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. జరిగినులకు జరిగిన టెండర్ల విషయంలో అన్యాయం చేసిన అధికారులను విధుల నుండి సస్పెండ్ చేసి ఐటిడిఏలో అక్రమంగా సంపాదించిన డబ్బును రికవరీ చేయాలని ఐటిడిఏ ముందు ధర్నా చేశారు. గిరిజనుల పట్ల చులకన చూపు ఉన్న చంద్రమోహన్‌ను, రియూవ్ ఫ్రీ సర్వీసు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాందాస్ నాయక్, కోటి, రామ్‌కిషోర్, కృష్ణనాయక్, మురళి కృష్ణ, అరుణ్‌నాయక్, శివ, గణేష్‌లు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో పర్యటించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



బూర్గంపహాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుగ్గెం పూడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఇరవెండి గ్రామపంచాయతీ పరిధిలోని ఇరవెండిపై కొత్తూరులో నివసిస్తున్న కనితి రాణి నిరుపేద కుటుంబం ఇద్దరు పిల్లలు తలసేమియాతో అనేక విధాలుగా ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకొని వారికి సహాయంగా కుట్టు మిషను అందజేసి యాక్సిడెంట్ అయ్యి ఇంట్లోనే నివాసం ఉంటున్న కారం శివకృష్ణని పరామర్శించి పండ్లు, ఫలాలు అందజేసి మనోధైర్యాన్ని ఇచ్చిన పినపాక నియోజకవర్గ నాయకులు కనితి కృష్ణ, వారితో ముఖ్యఅతిథులుగా పాల్గొన్న పిసిసి సభ్యులు చక్రవర్తి, జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ ఖాన్, బి బ్లాక్ అధ్యక్షులు బెల్లంకొండ వాసుదేవరావు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కాటం వెంకట్రామిరెడ్డి, వెంకన్న, గుంటక శేషిరెడ్డి, మండల మహిళా కమిటీ సభ్యులు ఆవుల వెంకట్రావమ్మ, కామేశ్వరి చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# చట్టపరిధిలోని అన్ని అంశాలపై 'నిఘానీడ'




-సర్కిల్‌లో శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి

మధిర సిఐ వసంత్‌కుమార్

మధిర,జూలై10(ప్రభాతవార్త

చట్టపరిధిలోని అన్ని అంశాలపై దృష్టిసారించి నిఘాను కట్టుదిట్టం చేస్తామని మధిర సిఐ జె.వసంత్‌కుమార్ తెలిపారు. మధిర సిఐగా ఆయన సోమవారం బదిలీ అయిన సిఐ ఒడ్డేపల్లిమురళి నుండి బాధ్యతలను చేపట్టారు. ఈసందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మధిర సర్కిల్ ఆంతరాష్ట్ర సరిహద్దు ప్రాంతంగా, దక్షిణమధ్యరైల్వే కారిడార్ కలిగి ఉన్న నేపథ్యంలో చోరీలు, ఇతరత్రా నేరసంబంధ అంశాలకు సంబందించి నిందితుల సంచారం ఉండే అవకాశం ఉన్నదని, దీనిని నిలువరించేందుకు అన్నివిధాల చర్యలను చేపట్టడం జరుగుతుందన్నారు. సర్కిల్ పరిధిలోని అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలో గ్రామస్థాయిలో పోలీస్ యంత్రాంగ పర్యవేక్షణతో పాటు సిసి కెమెరాలతో నిఘాను కేంద్రీకృతం చేయడం జరుగుతుందని, ఇప్పటికే పోలీస్‌స్టేషన్ల పరిధిలో బ్లూకోట్ విభాగం, పెట్రోలింగ్ ప్రక్రియను, సర్కిల్,సబ్‌డివిజన్ పెట్రోలింగ్ కొనసాగుతున్నదని, వీటిపై మరింత పటిష్టంగా అమలుచేస్తామన్నారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు అసాంఘీకకార్యకలాపాలు, నిషేధిత గుట్కాలు,గంజాయి,ఇతర మాదకద్ర వ్యాలపై ప్రత్యేక నిఘాను నిర్వహి స్తామన్నారు. స ే ం ా ల అ ద ు వ ు తో ఎ ా ట ు చట్టపరిధిలోని వ్యవహారాలు, కోర్టుకేసుల పురోగతి, రికవరీలలో మధిర సర్కిల్ పరిధిలోని పోలీస్‌స్టేషన్లు అగ్రబాగాన నిలుస్తున్నాయని, ఇకముందుకూడా ఇదే పరంపరను పిఎస్‌ల ఎస్‌హెచ్‌వోలు,సిబ్బందితో సమన్వయంతో కొనసాగిస్తామన్నారు. నేరసంబంధ విషయాలపై పోలీస్‌శాఖ చేపట్టే చర్యలకు ప్రజలు తమవంతు సహకారాన్ని, వారికి తెలిసిన సమాచారాన్ని అందచేసి తోడ్పాటునందించాలని సిఐ వసంత్‌కుమార్ కోరారు.

# సిఐగా ప్రజల మన్నలను పొందడం అభినందనీయం

- బదిలీ సిఐ మురళిని

సత్కరించిన సబ్‌డివిజన్ పోలీసులు

మధిర,జూలై10(ప్రభాతవార్త



శాంతిభద్రతలను ప్రజల ఆస్తులకు రక్షణను కల్పిస్తూ అన్నివర్గాల ప్రజలతో సత్సంబంధాలను కొనసాగిస్తూ విధులను నిర్వహిస్తూ పోలీస్‌అధికారిగా ప్రజల మదిలో తనదైన స్థానాన్ని నిలుపుకోవడం ఓ గొప్పగౌరవమని ట్రైనీ ఐపిఎస్ మధిర ఎస్‌హెచ్‌వో అవినాష్‌కుమార్ అన్నారు. సోమవారం మధిర సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా విధులు నిర్వహించి బదిలీపై వెళ్ళిన ఒడ్డేపల్లి మురళికి సబ్‌డివిజన్ పోలీస్ అధికారులు,సిబ్బంది ఘనవీడ్కోలును పలికారు. పట్టణంలోని రెడ్డిగార్డెన్స్ కళ్యాణమండపంలో ట్రైనీ ఐపిఎస్ ఆధ్వర్యంలో వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. వైరా సిఐ టి.సురేష్, మధిర సిఐ జె.వసంత్‌కుమార్, వైరా, మధిర సర్కిల్ పరిధిలోని ఎస్‌హెచ్‌వోలు,సిబ్బంది మురళిని దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో అధికారులు మాట్లాడుతూ పోలీస్ అధికారిగా ఉద్యోగబాధ్యతలను నిర్వహించడం ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతిఒక్క అధికారికి పరిక్షవంటిదన్నారు. ప్రస్తుతం ఉన్న ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో చట్టపరిధిలో నేరసంబంధ కేసుల విషయమై చర్యలు తీసుకోవడంతో పాటు ట్రా ఫి క్ ని య ం త్ర ణ , నే రా ల అదుపు,అసాంఘీకకార్యకలాపాల జాడలేకుండా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. రాజకీయంగా స్థానిక పరిస్థితుల అనుగుణంగా నాయకులతో సామరస్యధోరణితో సమన్వయం చేయడం వంటి అంశాల్లో కీలకమైన నిర్ణయాలను తీసుకుంటూ అధికారులతో సమన్వయం,పర్యవేక్షణ చర్యలు సిఐగా మురళి ఆధ్వర్యంలో సర్కిల్‌లో ప్రశాంత తను నిలపడంలో జిల్లా పరిధిలో అభినందనలు పొందాయన్నారు.కరోనా సమయంలో, పట్టణసుందరీకణచర్యల సందర్భంలో,ప్రభుత్వ ఆదేశాల అమలులో తనతో పాటు తనపరిధిలోని స్టేషన్ల అధికారులను సమన్వయం చేసుకోవడం ఆయన అనుభవానికి నిదర్శనమన్నారు. మధిర సర్కిల్‌లో పనిచేసి ప్రజల,ప్రజాప్రతినిధుల మన్ననలు పొందిన అధికారులలో మురళి ఒకనిగా నిలవడం గర్వకారణమన్నారు. మధిర సర్కిల్‌లో పనిచేసిన కాలంలో తనకు పూర్తిగా సహకరించిన ఎస్‌హెచ్‌ఓలు సిబ్బందికి, అన్నివర్గాల ప్రజలకు రాజకీయపార్టీల నాయకులకు ప్రజాప్రతినిధులకు సిఐ మురళి కృతజ్ఞతలు తెలిపారు.

## అంగన్వాడీ గుడ్లకు ఇక నుండి ప్రత్యేక ముద్ర

బోనకల్ ప్రభాతవార్త:



అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో అంగన్వాడీ కేంద్రం ద్వారా ప్రభుత్వం ప్రతి నెలా కోడిగుడ్లు ఇతర పౌష్టికాహారం పంపిణీ చేస్తుంది. ఈ క్రమంలో అంగన్వాడీ కేంద్రాలకు అందించే కోడిగుడ్లు పక్కదాని పడుతున్నాయని ఆరోపణలు తరచూ వస్తున్నాయి. అదేవిధంగా అలాగే కుళ్లిన, మరీ చిన్న సైజు కలిగిన గుడ్లు సరఫరా చేస్తుండటంతో అవి చెత్త బుట్టలోకి వెళ్తున్నాయి. ఈ నేపథ్యంలో సమగ్ర శిశు సంక్షేమ శాఖ దిద్దుబాటు చర్యలు చేపట్టింది. అక్రమాలకు నియంత్రించేందుకు ప్రభుత్వం కొత్త విధానానికి శ్రీకారం చుట్టింది. ఇకపై ప్రతి కోడిగుడ్డుపై అంగన్వాడీ గుడ్డు అని ముద్రించి కేంద్రాలకు పంపిణీ చేయనున్నట్లు సూపర్ వైజర్ తెలిపారు. అంగన్వాడీ టీచర్లు బరువు తక్కువ ముద్ర లేని గుడ్లను తీసుకోవద్దని సూచించారు.

## పూర్వ విద్యార్థుల ఆర్థిక సహాయం

ఎర్రుపాలెం ప్రభాతవార్త:

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మీనవోలు నుండి గత ఏడాది మార్చిలో జరిగిన 10వ తరగతి పరీక్షలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఆ పాఠశాలకు చెందిన 1984-85 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు రూ.15వేలు నగదును బహుమతిగా అందించారు. సోమవారం ఉదయం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయుని షేక్ సాబిరా బేగం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఈ నగదు బహుమతిని అందజేసారు. 9.7 జీపీఏ సాధించి ఎర్రుపాలెం మారుతీ ఉదయశ్రీకు రూ.10వేల నగదు, పాఠశాల స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచిన రేళ్ళచర్ల నేషిక శ్రీలక్ష్మికు రూ.5వేలు నగదును పూర్వ విద్యార్థులు అందజేశారు. 1984-85 బ్యాచ్ తరపున గురిజాల శ్రీనివాసరావు, జగన్నాథం యాగయ్య, నంద్రు ప్రకాశ్, జగన్నాధం బిక్షం హాజరై ఈ నగదు బహుమతులను అందజేశారు.

## శంకుస్థాపనలకు హాజరైన జిల్లా పరిషత్ చైర్మన్

బోనకల్ ప్రభాతవార్త:



బోనకల్ మండలం సీతానగరం, కలకోట గ్రామాలలో సోమవారం జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు రాష్ట్ర ముఖ్యమంత్రి మంజూరి చేసిన ప్రతి గ్రామపంచాయతీ 10 లక్షలు ఎస్‌డీఎఫ్ నిధులు మంజూరు చేసిన దానిలో భాగంగా సీతానగరం గ్రామంలో 10 లక్షలు, కలకోట గ్రామంలో 10 లక్షలు అంచనగల సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మధుర మార్కెట్ కమిటీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు, ఎంపీడీఓ వేణుమాధవ్, సర్పంచులు వెంగళ దయామని, మాలెం పాటి వాణి, మండల రైతు కన్వీనర్ వేమూరు ప్రసాద్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు చేబ్రోలు మల్లికార్జునరావు, వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముద్దు భారిన మచ్చలు ఉంటే తెలియజేయండి

బోనకల్ ప్రభాతవార్త:

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ తరపున ఎయిడ్స్ అండ్ లెప్రసీ విభాగం నుండి డిప్యూటీ పారా మెడికల్ అధికారి కొండూరు వినోద్ సోమవారం ఉదయం మధిర పీపీ యూనిట్ పీహెచ్‌సీ దెందుకురును సందర్శించి డాక్టర్ పృధ్వి ఆధ్వర్యంలో మండలంలో ఉన్నా లెప్రసి మచ్చలు ఉన్నా అనుమానితలును గుర్తించి వారికి వైద్య పరీఓలు చేసి తగిన మందులు అందజేసారు. దెందుకురు ఎస్సీ కాలనీలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసి ఆరోగ్య విద్య బోధించారు. పీపీ యూనిట్ పారా మెడికల్ సిబ్బందికి లెప్రసి కేసులు గుర్తించి వారికి తగిన వైద్యం అందేవిధంగా తమ ఫీల్డ్ పరిధిలో సేవలు అందించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో లంకా కొండయ్య, పద్మావతి, గోవింద్, సబ్బలక్ష్మి, హెచ్‌వీ బి.కౌసల్య, హెచ్‌వీ మొఖ్సారాణి, పీ.సంధ్య, టీ.పద్మావతి, ఎఎన్ఎం ఆరుణ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.




## నియోజకవర్గ విద్యాసమస్యలపై మంత్రికి 'లింగాల' వినతి

మధిర,జూలై10(ప్రభాతవార్త



మధిర నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో నెలకొన్న సమస్యలపై సోమవారం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబిత ఇంద్రారెడ్డిని కలిసి జిల్లా పరిషత్‌చైర్మన్ లింగాలకమల్‌రాజ్ వినతిపత్రాన్ని అందచేసారు. హైదరాబాద్‌లోని మంత్రి నివాసంలో ఆమె కలిసిన ఆయన మండలాల పరిధిలోని పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను వివరించారు. అలాగే పట్టణంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్రత్యేక తరగతిగదుల మంజూరు, ఉన్న గదులకు అవసరమైన రిపేర్లకు సంబందించి నిధులను కేటాయించాలని ఆయన కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి సబిత కళాశాల కు అదనపుగదుల నిర్మాణం, ఇతర సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చినట్లు లింగాల తెలిపారు. ఈక్రమంలోనే రాష్ట్ర రోడ్లుభవనాలశాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డిని కలిసిన ఆయన నియోజకవర్గం పరిధిలో ప్రధాన రహదారులు, శాఖ పరిధిలోని అనుసంధాన రహదారుల మరమత్తులపై దృష్టిసారించి నిధుల కేటాయింపుతో సమస్యను పరిష్కరించాలని కోరారు.

## నేడు ఎక్సైజ్ సీజ్‌చేసిన వాహనాల వేలం

మధిర,జూలై10(ప్రభాతవార్త

మధిర ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ కేసుల దర్యాప్తులో బాగంగా స్వాధీనం చేసుకున్న వాహనాలకు మంగళవారం స్టేషన్ వద్ద ఉ.11గం.లకు వేలంపాటను నిర్వహించనున్నట్లు సిఐ ఎం.ప్రసాద్ తెలిపారు. రూ.75వేల విలువను నిర్ధారించిన టాటావిస్త కారుకు సంబందించి 50శాతం ముందస్తు డిపాజిట్‌గా చెక్ లేదా డిడి/పేఆర్డర్‌ద్వారా జిల్లా ప్రొహిబిషన్,ఎక్సైజ్‌శాఖ అధికారి పేరుమీద తీసుకుని పాటలో పాల్గొనవచ్చునని ఆయన తెలిపారు.

## మైనార్టీ రుణాలకు డ్రా తో అర్హుల ఎంపిక



మధిర, జూలై10(ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధిలో ముస్లీం మైనారిటీ రుణాలకు సంబందించి లబ్దిదారుల ఎంపికను జిల్లా మైనార్టీ స ం క్షే మ ా ధి. కా రి ఎం.ఎ.మైబుదీ, మున్సిపల్‌చైర్‌పర్సన్ మొండితోకలత, కమీషనర్ అంబటిరమాదేవి ల సమక్ష్యంలో డ్రా ద్వారా ఎంపిక చేసారు. ఆన్‌లైన్‌లో దరకాస్తు చేసుకున్న65మందిలో 6గురు లబ్దిదారులను ఎంపికచేసారు. మహిళా కేటగిరి1లో ఒకరిని, కేటగిరి-2లో ఇరువురిని,జనరల్ కోటాలో ముగ్గురిని ఎంపిక చేయడం జరిగిందని వారు తెలిపారు. ఎంపిక కాబడిన వారి సర్టిఫికెట్‌లను జిల్లా స్థాయి కమిటికి అందచేయనున్నట్లు వారు తెలిపారు. మెప్మా టిఎంసి ఉపేంద్రమ్మ,మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు. కాగా కేవలం అధికారపార్టీకి చెందిన వారినే ముందుగా గుర్తించి వారితోనే డ్రా ప్రక్రియను నిర్వహించారని, దరకాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరి పేరును డ్రాలో కలపలేదని కాంగ్రెస్‌పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు జహంగీర్ ఆరోపించారు. అయితే డ్రాప్రక్రియను పారదర్శకంగానే నిబంధనలకు అనుగునంగా చేపట్టినట్లు కమీషనర్ వెల్లడించారు.

## గౌరవ వేతనం అమలు పరచాలి

ఎర్రుపాలెం ప్రభాతవార్త:

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అన్నం వండి పెడుతున్న వంట కార్మికులకు గత ఏడాది కాలం నుండి బిల్లులు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారని మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, గౌరవ వేతనాన్ని అమలు పరచాలని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి దివ్వెల వీరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మధ్యాహ్నం భోజన కార్మికులు నిరవధిక దీక్షా శిబిరాన్ని వీరయ్య సందర్శించి కార్మికులకు పూలమాలలు అందించి దీక్షా శిబిరాన్ని కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన గౌరవ వతేనం అమలుకు నోచుకోలేదన్నారు. 15 సంవత్సరాల కాలం నుండి ఒకే వేతనంతో పని చేస్తున్న కార్మికులకు రూ.26వేల కనీస వేతనాన్ని అమలు పరచాలని డిమాండ్ చేశారు.




# రామగుండం సింగరేణి మెడికల్ కళాశాల సీట్ల కోసం ధరఖాస్తు చేసుకోండి

## డైరెక్టర్, ఫైనాన్స్ మరియు పర్సనల్ ఎన్.బలరాం

కొత్తగూడెం, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రామగుండంలో ఏర్పాటు చేసిన కొత్త మెడికల్ కాలేజీ (సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్)లో సింగరేణికి ప్రత్యేకించిన 5 శాతం రిజర్వేషన్ కోట కింద రూ.7కోట్లు పొందడం కోసం సింగరేణి ఉద్యోగులు, అధికారుల పిల్లలు ఈ నెల 14వ తేదీలోగా ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు సమర్పించాలని డైరెక్టర్ ఫైనాన్స్ మరియు పర్సనల్ ఎన్.బలరాం సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. రామగుండంలో ఏర్పాటు చేసిన మెడికల్ కళాశాలను సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అని పేరు పెట్టడంతో పాటు ఆ కళాశాలలో 5 శాతం సీట్లను సింగరేణి పిల్లకు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 75ను ఈ నెల 4వ తేదీన విడుదల చేసిందని, ఈ సదవకాశాన్ని ఈ విద్యాసంవత్సరం నుంచే పొందవచ్చుని రాష్ట్ర విద్యశాఖ కార్యదర్శి ప్రకటించినట్లు తెలియజేశారు. ఐదు శాతం రిజర్వేషన్ కింద సింగరేణి కార్మికుల పిల్లలకు ఏడు సీట్లు లబిస్తాయని ఈ సీట్లను జాతీయ స్థాయి నీట్ పరీక్షలో వచ్చిన ర్యాంకు ఆధారంగా ఎంపిక చేస్తారని పేర్కొన్నారు. ధరఖాస్తు చేసిన వారిలో అత్యుత్తమ ర్యాంకుతో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్ వర్తింపజేస్తూ కాలోజీ



నారాయణరావు యూనివర్సిటీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ వారు సీట్లు కేటాయిస్తారని తెలిపారు. ఈ సీట్ల కోసం ధరఖాస్తు చేయదలచుకున్న సింగరేణి ఉద్యోగుల పిల్లలు వారి తల్లి లేదా తండ్రి పని చేస్తున్న గని లేదా విభాగం అధిపతుల నుండి నిర్ధేశిత సమూనాలో ధృవీకరణ పత్రాన్ని తీసుకుని సమర్పించాలన్నారు. సోమవారం దీనిపై సింగరేణి హెచ్ఆర్డీ శాఖ వారు ఒక సర్క్యూలర్ విడుదల చేశారని తెలిపారు. వైద్య, విద్య చేపట్టాలనుకొనే సింగరేణి పిల్లకు ఇది గొప్ప అవకాశం ఆయన సూచించారు.

# అక్రమ నిర్మాణం నిలపాలని హై కోర్టులో ఫిర్యాదు

చుంచుపల్లి, ప్రభాతవార్త :



చుంచుపల్లి మండల కేంద్రం విద్యానగర్‌లో పుట్టగొడుగుల్లా వెలుస్తున్న అక్రమ నిర్మాణాలను అధికారులు పట్టించుకునే పరిస్థితి లేదు. అక్రమ నిర్మాణాలు జరుగుతుంటే అడ్డుకోవాల్సిన అధికారులు అక్రమ నిర్మాణ దారులకు భయపడే పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలోనే విద్యానగర్ పంచాయతీ శివారులో జరుగుతున్న అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని కొందరు హై కోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. దీంతో పంచాయతీ అధికారులు నిర్మాణాన్ని ఆపాలని బ్యానర్ ఏర్పాటు చేసి తక్షణమే నిర్మాణాన్ని నిలిపివేయకపోతే పంచాయతీరాజ్ చట్టం -2018 ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.

# ధరఖాస్తుల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

## -జిల్లా కలెక్టర్ అనుదీప్

కొత్తగూడెం, ప్రభాతవార్త ::



సమస్య పరిష్కారం కోరుతూ ప్రజలు ప్రజావాణిలో చేసిన ధరఖాస్తులు పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ తెలిపారు. సోమవారం ఐడీవోసీ కార్యాలయపు సమావేశపు హాలులో అన్ని శాఖల జిల్లా అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి ధరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులపై చర్యలు నిమిత్తం సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి వరదలపై అన్ని శాఖల అధికారులు కార్యాచరణ నివేదికలతో హాజరు కావాలి

## -జిల్లా కలెక్టర్ అనుదీప్

కొత్తగూడెం, ప్రభాతవార్త ::

గోదావరి వరదలపై మంగళవారం భద్రాచలం ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించనున్న సమీక్షా సమావేశానికి అన్ని శాఖల అధికారులు కార్యాచరణ నివేదికలతో హాజరు కావాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ తెలిపారు. సోమవారం ఐడీవోసి సమావేశపు హాలులో అన్ని శాఖల జిల్లా అధికారులు, తహసిల్దార్‌లు, ఎంపీడీవోలకు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. మంగళవారం ఉదయం 10 గంటలకు ఆర్డీవో కార్యాలయం భద్రాచలంలో నిర్వహించే సమావేశానికి అధికారులు కార్యాచరణ నివేదికలతో హాజరు కావాలని ఆదేశించారు.

# వార్త కథనానికి స్పందన

చుంచుపల్లి, ప్రభాతవార్త :



ఆపన్నహస్తం కోసం ఎదురుచూపు

వార్త పత్రికలో వచ్చిన ఆపన్నహస్తం కోసం ఎదురుచూపులు కథనంపై ఆరోగ్యశ్రీ సిబ్బంది స్పందించింది. బాబు క్యాంపులో నివసిస్తున్న రాహుల్ అను వ్యక్తి బోన్ క్యాన్సర్‌తో బాధపడుతున్నాడని తెలుసుకుని భద్రాద్రికొత్తగూడెం ఆరోగ్యశ్రీ టీం లీడర్ హరిప్రసాద్ స్పందించారు. వారు తమ ఆరోగ్య మిత్ర బట్టు కృష్ణను పేషెంట్ ఇంటికి పంపించి అతని అరోగ్య సమాచారం, ట్రీట్‌మెంట్ ఎలా జరుగుతుందనేది తెలుసుకున్నారు. అనంతరం ఆరోగ్యశ్రీ ద్వారా రాహుల్‌కు ఉచితంగా వైద్యం అందేలా చూస్తామని చెప్పారు.

# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

## -బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్

కొత్తగూడెం ప్రభాతవార్త:

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం బస్టాండ్ వద్ద గల చైల్డ్రెన్స్ పార్కు ఎదురుగా 5వ రోజు కొనసాగిస్తున్న దీక్షకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని, వారికి ఈపీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని అన్నారు. అదేవిధంగా ప్రతీ ఆదివారం సెలవు ప్రకటించడంతో పాటు పండుగలకు సెలవు ఇవ్వాలని, 11వ పీఆఇర్సీ ప్రకారం ప్రతీ కార్మికులకు రూ.25వేలు ఇవ్వాలని, మల్టీపర్పస్ పని విధానాన్ని రద్దు చేయాలని, అర్హత కలిగిన కారోబార్లు, బిల్లు కలెక్టర్‌లకు పంచాయతీ కార్యదర్శులుగా పదోన్నతి కల్పించాలని, చనిపోయిన కార్మికుల దాహన సంస్కారాల కోసం రూ.30వేలు ఇవ్వాలని, జీఓ 51ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, వారు చేస్తున్న నిరవధిక సమ్మెకు పూర్తిగా అండగా ఉంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు సాయి, తంబర్ల నరసింహారావు, జెర్పుల కళ్యాణ్, గూగులోత్ రాహుల్ తదితరులు పాల్గొన్నారు.



# అక్రమంగా తరలిస్తున్న గంజాయి పట్టివేత

## -నిందితుల వద్ద నుంచి ఒక బైక్, నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం

లక్ష్మీదేవిపల్లి ప్రభాతవార్త:

అక్రమంగా తరలిస్తున్న 46.4 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకొని ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు లక్ష్మీదేవిపల్లి ఎస్ఐ జె.ప్రవీణ్ తెలిపారు. సోమవారం ఉదయం ఇల్లందు క్రాస్ రోడ్డు లోని వనవిహార్ ముందు వాహనాలను తనిఖీ చేస్తున్న క్రమంలో ముగ్గురు వ్యక్తులు బైక్‌పై అనుమానస్పదంగా కనిపించడంతో మోటర్ సైకిల్ వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా 46.4 కేజీల గంజాయి దొరికినట్లు ఎస్ఐ ప్రవీణ్ తెలిపారు. దీని విలువ రూ.9,28,000 ఉంటుందని సమాచారం. వీరిని అరెస్టు చేసి విచారణ చేయగా జల్సాలకు అలవాటు పడి చెన్నైకు చెదిన ఇద్దరూ రాజశేఖరన్, విగ్నేశ్వరన్, మాయావన్ వెంకటేష్, హైదరాబాదుకు చెందిన ముగ్గురు వ్యక్తులు రోషన్‌కుమార్ సింగ్, నర్రా మహేష్, పోసోని అభిషేక్‌లు మొత్తం ఐదుగురు కలిసి వరంగల్‌లోని ఓయో రూమ్ ముందు ఉంచిన రెండు టు వీలర్ బైకులను పాల్వంచ అనుబోస్ ఇంజనీరింగ్ కాలేజ్ వదన ఒక టూ వీలర్ బైక్‌ను దొంగలించి ఒరిస్సాలోని కెలిమెల ప్రాంతానికి వెళ్లి వీరు దొంగిలించిన రెండు బైకులను అక్కడ తాకట్టు పెట్టి ఒరిస్సాలో గంజాయి కొనుగోలు చేసారని, అక్కడి నుంచి ముగ్గురు వ్యక్తులు బైక్‌పై గంజాయి తీసుకొని రాగా మిగతా ఇద్దరు ఆటోలో వస్తుండగా ఎస్ఐ ప్రవీణ్ చౌకచక్యంగా వ్యవహరించి వారిద్దరిని కూడా అరెస్టు చేసి నిందితుల వద్ద నుంచి నాలుగు సెల్ ఫోన్‌లు, బైకు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి ఐదుగురిని కోర్టులో హాజరు పరిచి రిమాండ్‌చు తరలించినట్లు ఎస్ఐ ప్రవీణ్ తెలిపారు. వీరిపై పలు పోలీస్ స్టేషన్‌లో కేసులు ఉన్నట్లు తెలిపారు.

# కేసీఆర్ ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు

## -టీపీసీసీ జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ

కొత్తగూడెం ప్రభాతవార్త:



కొత్తగూడెం నియోజకవర్గం బస్టాండ్ సెంటర్ నందు గ్రామపంచాయతీ సిబ్బంది చేస్తున్న దీక్షకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎడవల్లి కృష్ణ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చకుండా మయ మాటలతో కాలయాపన చేస్తుందని, ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మీరు చెప్పింది ఒక్కటి అయిన చేశారా? అని ప్రశ్నించారు. అమాయక ప్రజలతో ఆటలు వద్దని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామపంచాయతీ సిబ్బంది సమస్యలు పరిష్కరిస్తామని, రాబోయే ఎన్నికలలో రాష్ట్రంలో, దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం అందరికీ న్యాయం జరుగుతుందని, కొన్ని రోజులు ఓపిక పట్టండి రావణుడి పాలనను పరాద్రోలుదం రాముడు పాలనలో ముందుకు సాగుదామని టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ తెలిపారు. అనంతరం గ్రామపంచాయతీ సిబ్బంది భోజనాలు నిమిత్తం విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయల శాంతయ్య, టౌన్ అధ్యక్షులు బొమ్మిడి మల్లికార్జున్, చుంచుపల్లి మండల అధ్యక్షులు అంతోటి పాల్, ఐఎన్‌టియుసీ నాయులు జెలిల్, బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు కొప్పుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయితీ కార్మికులతో ప్రభుత్వానికి సంబంధం లేదా?

**-కనీస వేతనం ఏది?**



బూర్గంపహాడ్ ప్రభాతవార్త: తెలంగాణ గ్రామ పంచాయతీ, ఉద్యోగ, కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో తమ పెండిగ్ డిమాండ్ల సాధనకై చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం నాటికి 6వ రోజుకి చేరుకుంది. సమ్మెలో భాగంగా బూర్గంపహాడ్ మండల కేంద్రంలో సోమవారం పంచాయతీ కార్మికులు వంటా వార్పు నిర్వహించి నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంను ఉద్దేశించి సిఐటియు మండల కన్వీనర్ తిరుపతయ్య, మేకా వెంకట్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, వేతనాలు పెంచి, ఉద్యోగ భద్రత కల్పించాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి జీవో నంబరు 51 సవరించాలని, ప్రభుత్వంతో పంచాయతీ కార్మికులకు సంబంధం లేదనే వివక్ష విడనాడాలని అన్నారు. కార్మికులతో సమ్మె నిర్వహణ కమిటీని ఎన్నుకున్నారు. బూర్గంపహాడ్ మండలంలో గ్రామ పంచాయతీ కార్మికులు వారి యొక్క డిమాండ్స్ సాధన కొరకు చేస్తున్న సమ్మె 5వ రోజులో భాగంగా మద్దతు తెలియజేసిన ఐఎఫ్‌టియు రాష్ట్ర నాయకులు ఆర్.మధుసూదన్‌రెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు, విద్యా సాగర్ పీడీఎస్‌యు, సీఐటియు నాయకులు బర్ల తిరుపతయ్య, జేపీసీ నాయకులు పుట్టి రాజేష్, తోటమళ్ల పుల్లయ్య, ఏనుగుల వెంకన్న, అనిల్, కువ్వారపు రామకృష్ణ, కోటమర్తి రామకృష్ణ, భాస్కర్, సాయిరాం, లక్ష్మణ్, సమ్మె నిర్వాహక కమిటీ బాధ్యులు, మండలంఒలని అన్ని పంచాయతీల సిబ్బంది పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల సమ్మెకు రేగుబల్లి సర్పంచ్ మద్దతు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::



దుమ్ముగూడెం మండలంలోని లక్ష్మీనగరం గ్రామంలో గ్రామపంచాయతీ కార్మికులు గత కొన్ని రోజులుగా చేస్తున్న సమ్మె శిభిరాన్ని డబ్ల్యూ.ఎల్.రేగుబల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ పూజారి మోహన్‌రావు (బాలు) సోమవారం సమ్మె శిభిరాన్ని సందర్శించి కార్మికులకు మద్దతు తెలిపారు. గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెకు మద్దతు తెలుపుతూ వారి న్యాయమైన కోరికలను, సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా కార్మికులకు రూ.1000ల ఆర్థిక సహాయాన్ని ఆయన అందించారు.

## గ్రామసభను బహిష్కరించిన వార్డుసభ్యులు

జఫర్‌గడ్, జూలై 10 ప్రభాతవార్త : జఫర్‌గడ్ మేజర్ గ్రామపంచాయతీలో జరిగిన గ్రామసభను బహిష్కరించి నట్లు వార్డుసభ్యులు కాట సుధాకర్, కుక్కల ఎల్లయ్య తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జఫర్‌గడ్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో జరిగిన పనులకు ఇదివరకు చెల్లించిన బిల్లులను మళ్లీ తిరిగి ఎంబీల రూపంలో రావడంతో దీనిపై వార్డుసభ్యులు నిలదీయడంతో ఎలాంటి ఆధారాలు సైతం చూపలేదని వారు అన్నారు. అంతేగాకుండా 14వ ఫైనాన్స్‌కు సంబంధించిన డబ్బులు సైతం సర్పంచ్, ఉపసర్పంచ్ ఖాతాలో పడడంతో ఇంతవరకు వార్డుసభ్యులకు సైతం తెలుపకుండా అట్టి డబ్బులు ఇష్టానుసారంగా వాడుకున్నారని, దాని వివరాలు సైతం అడిగితే చెప్పడంలేదని అన్నారు. వీటి వివరాలు తెలియచేయకపోవడంతోనే గ్రామసభను బహిష్కరించడం జరుగుతుందని, అధికారులు దీనిపై విచారణ చేపట్టాలని కోరారు.

## గ్రీన్‌వుడ్ హైస్కూల్‌పై చర్యలు తీసుకోవాలని డీఈవోకు వినతి

జనగామ టౌన్, జూలై 10 ప్రభాతవార్త : విద్యార్థులను భూదందాలలో వాడుతున్నటువంటి గ్రీన్‌వుడ్ హైస్కూల్‌పై చర్యలు తీసుకోవాలని జనగామ ఏబీవీపీ నాయకులు సోమవారం డీఈవో కె.రాముకు వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా ఏబీవీపీ జిల్లా కన్వీనర్ తోట హృతిక్‌సాయి మాట్లాడుతూ స్థానిక జనగామ మండలంలోని వడ్లకొండ గ్రామంలో గ్రీన్‌వుడ్ హైస్కూల్‌లో విద్యార్థులను సదరు స్కూల్ ప్రిన్సిపాల్ తన యొక్క సొంత భూమి గొడవల్లో విద్యార్థులను అడ్డుగా పెట్టుకుని అక్కడకు వచ్చినటువంటి డోజర్ ట్రాక్టర్‌కు ఎదురుగా విద్యార్థులను కూర్చొబెట్టి సెటిల్‌మెంట్లు చేస్తున్నటువంటి స్కూల్ ప్రిన్సిపాల్‌పై వెంటనే దర్యాప్తు చేసి ఆ స్కూల్‌పై చర్యలు తీసుకోవాలని డీఈవోకు వినతిపత్రం అందచేయడం జరిగిందన్నారు. వంశీ, నితిన్, పరిషి తదితరులు పాల్గొన్నారు.

## వెంకటయ్య కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

చిల్పూర్, జూలై 10 ప్రభాతవార్త : మండలంలోని మల్కాపూర్ గ్రామంలో గ్రామానికిచెందిన చింతల వెంకటయ్య మరణించినందున ఆయన భౌతికకాయాన్ని ఎమ్మెల్యే రాజయ్యసందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి రూ.5వేలు ఆర్థికసాయం అందచేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కొంగరి రవి, ఉపసర్పంచ్ వంశీ, మాజీ మండల అధ్యక్షులు పొలాపెల్లి రంజిత్‌రెడ్డి, అలుగు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## జీపీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

జఫర్‌గడ్, జూలై 10 ప్రభాతవార్త : జీపీలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్‌చేశారు. సోమవారం మండలంలోని అన్ని గ్రామపంచాయతీల కార్మికులు నిరవధిక సమ్మెలో భాగంగా మండలపరిషత్ కార్యాలయం ఎదుట నిరవధిక సమ్మె చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జీపీ కార్మికులకు ఇచ్చినటువంటి హామీలను వెంటనే అమలుచేయాలని, చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్న కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని, ఇచ్చిన హామీలను వెంటనే అమలుపరచాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో జీపీ కార్మికులు వివేక్, నర్సింగం, ఎల్లయ్య, సురేష్ పాల్గొన్నారు.

## జీపీ కార్మికుల జీతాలు పెంచాలని ధర్నా

చిల్పూర్, జూలై 10 ప్రభాతవార్త : మండలంలోని రాజవరం గ్రామంలో సోమవారం పారిశుధ్య కార్మికులు సర్పంచ్, ఎంపీటీసీల ఇంటి ముందు ధర్నా చేశారు. పారిశుధ్య కార్మికుల ధర్నా నేపథ్యంలో గ్రామ సస్యశ్యామలం కోసం రాజవరం గ్రామసర్పంచ్ ఎంపీటీసీ రోజువారి కూలీలతో పారిశుధ్య పనులు చేయిస్తుండగా వారికి జీతాలుపెంచాలని, పర్మినెంట్ చేయాలని పాల్గొన్నారు.

## సీసీరోడ్డు పనులు ప్రారంభించిన సర్పంచ్

స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 10 ప్రభాతవార్త : డివిజన్‌కేంద్రంలోని 9వార్డులో వార్డుసభ్యురాలు గోనెల రేణుక ఉప్పలయ్య ఆధ్వర్యంలో చేపట్టిన సీసీరోడ్డు నిర్మాణ పనులను స్థానిక సర్పంచ్ టి.సురేష్ కుమార్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని గ్రామాల అభివృద్ధి కొరకు సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లెప్రగతి లో భాగంగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య సహకారంతో గ్రామంలో అంతర్గత సీసీరోడ్ల నిర్మాణం, డ్రైనేజీ కాలువల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. అందులో భాగంగా వార్డులో నాలుగు లక్షల జీపీ నిధులతో సీసీరోడ్డుపనులను ప్రారంభించినట్లు తెలిపారు. నాణ్యతా లోపం లేకుండా సీసీరోడ్డుపనులు పూర్తిచేయాలని తెలిపారు. వార్డులలో సమస్యలను వార్డుసభ్యులు తన దృష్టికి తీసుకవచ్చి వాటి పరిష్కారానికి కృషిచేయాలన్నారు. గ్రామస్తుల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుంచుతానని సర్పంచ్ తెలిపారు. గన్ను నర్సింహులు, ఎంపీటీసీ మునిగెల రాజు, నర్సింహులు, ఈవో సత్యనారాయణ, వార్డుసభ్యులు కొలిపాక వేణు, పాల్గొన్నారు.




## ఇంపాక్ట్ ఫౌండేషన్ ట్రైనర్ సర్టిఫికెట్ అందుకున్న తుళ్లు బెల్లు సునీత

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:




వ్యక్తిత్వ వికాస శిక్షణా రంగంలో ఇంపాక్ట్ సంస్థ నుండి ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్‌గా తుళ్లుబెళ్ళు సునీత శిక్షణ పూర్తి చేసుకొని ట్రైనర్‌గా అర్హత సాధించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే బాల బాలికలకు ఉచిత యోగా మెడిటేషన్ మోటివేషనల్ క్లాస్‌లు గత 2 సంవత్సరాలుగా ఆమె నిర్వహిస్తున్నారు. అయితే ఇంపాక్ట్ ఫౌండేషన్ అధినేత గంపా నాగేశ్వరరావు ఇంపాక్ట్ ఫౌండేషన్ నుంచి ట్రైనింగ్ అయితే మోటివేషనల్ స్పీకర్‌గా ఇంకా నైపుణ్యతను పెంపొందించుకొని విద్యార్థిని విద్యార్థుల్లో మరింత మార్పులు తీసుకొని రావాలనే సదుద్దేశ్యంతో ఎందరో సాధారణ వ్యక్తులను అసాధారణ ప్రతిభ గల వ్యక్తులుగా తీర్చిదిద్దిన ప్రముఖ సైకాలజిస్ట్ ఇంపాక్ట్ సంస్థ వ్యవస్థాపకులు గంపా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఎఫెక్టివ్ పబ్లిక్ స్పీకింగ్‌లో భాగంగా నిర్వహించబడుతున్న ట్రైన్ ది ట్రైనర్ వర్క్ షాప్ 108వ బ్యాచ్ ఇంపాక్ట్ సర్టిఫైడ్ కోర్స్‌ను ఖమ్మం జిల్లా ఇంపాక్ట్ ఫౌండేషన్ కోఆర్డినేటర్ మారోజు రమేష్, ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్‌లు ఆకుల వెంకటేశ్వర రావు, యాదగిరి, నవాబ్ పాషా, ఆశ ఆధ్వర్యంలో 28 రోజులు ఆన్‌లైన్ తరగతులు రెండు రోజులు ఖమ్మం బాలాజీ ఎస్టేట్స్‌లో ఆఫ్‌లైన్ తరగతులు నిర్వహించినందున వీరి ఆధ్వర్యంలో శిక్షణ పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచేలా మానసిక ఒత్తిడికి లోను కాకుండా చదువులో అభివృద్ధి చెందేటట్లు ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడానికి తమ వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

## జానిపాషా కుటుంబాన్ని పరామర్శించిన రేగా కాంతారావు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండల బీఆర్ఎస్ పార్టీ నాయకుడు ఎం.డీ. జానిపాషా సోదరుడి కుమారు డు మహ్మద్ అఫ్సర్‌పాషా ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. ఈ సందర్భంగా దుమ్ముగూడెం గ్రామంలో మృతుడు అఫ్సర్‌పాషా దశదినకర్మకు సోమవారం ప్రభుత్వ విప్ పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు సోమవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా అఫ్సర్ పాషా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జానిపాషా కుటుంబానికి సానుభూతిని, సంతాపాన్ని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అన్నె సత్యనారాయణమూర్తి, కార్యదర్శి కణితి రాముడు, ఎంపీపీ రేసులక్ష్మి, దామెర్ల శ్రీనివాస్, మోతుకూరి శ్రీకాంత్, కొత్త మల్లేశ్వరరావు, తునికి కామేశ్వరరావు, తదితర నాయకులు పాల్గొన్నారు.

**-పరామర్శించిన మచ్చా వెంకటేశ్వర్లు**

జానిపాషా కుటుంబాన్ని సీపీయం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చా వెంకటేశ్వర్లు భద్రాచలం డివిజన్ కో.కన్వీనర్ కారం పుల్లయ్య సోమవారం దుమ్ముగూడెం గ్రామంలో పరామర్శించారు. ఈ సందర్భంగా అఫ్సర్‌పాషా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి సానుభూతిని సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీయం పార్టీ నాయకులు యలమంచి వంశీకృష్ణ, యలమంచి శ్రీనుబాబు, భైరెడ్డి సతీష్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# తండాల్లో దాటుడు పండుగ సందడికి ఏర్పాట్లు

- ఈనెల 11న తండాల్లో దాటుడు పండుగ నిర్వహణ
- అనవాయితీగా వస్తున్న ఆచారాలు
- పశు సంక్షేమం కోసం పూజలు



**ఇల్లెందు, ప్రభాతవార్త : పశుసంపదను రక్షించుకునేందుకు ప్రతి ఏటా లంబాడీ గిరిజనులు నిర్వహించే దాటుడు (సీత్లా) పండుగ సందడి వచ్చేసింది. పశువులు అకారణంగా చనిపోతున్న సమయంలో ఏడుగురు దేవతలలో చిన్నదైన సీత్లా భవానిని ఏటా కొలుస్తూ వచ్చే పండుగే ఈ దాటుడు (సీత్లా) పండుగ.**

పూర్వ కాలంలో లంబాడీ గిరిజనులకు ప్రతి కుటుంబానికి పశువులు పెద్ద సంఖ్యలో ఉండేవి. ఆ సమయంలో గిరిజనులు నివశించే ప్రాంతంలో పశువులకు మేత (గ్రాసం) లేక పోవడంతో ఆ పశువులను మేత ఉండే ప్రాంతాలకు తరలించుకు పోయేవారు. అక్కడనే గిరిజన గూడారాలు ఏర్పాటు చేసుకొని పశులను కాపాడుకునే వారు. పశువులు వివిధ రోగాలకు అనార్యోగ్యానికి గురై మృత్యువాత పడేవి. ఆ సమయంలో వైద్య సదుపాయం ఉండేది కాదు. గిరిజనులకు ఏమి చేయాలో తెలియక దిక్కు తోచని స్థితి ఏర్పడేది. ఆనాడు లంబాడీలు వారిలో ఒక పెద్ద మనిషిని ఎంపిక చేసుకొని ఎలాంటి పనులు చేపట్టాలన్నా, ఆ వ్యక్తి ద్వారా కార్యక్రమాలను నిర్వహించుకునే వారు. ఆ ఆచారాలను నాటి నుంచి నేటి వరకు నిర్వహిస్తూ సాంప్రదాయంగా చేపడుతున్నారు. ఆ సాంప్రదాయం ప్రకారం పశువులు ఆరోగ్యంగా ఉండాలని, పంటలు మంచిగా పండాలని, తాము నివశించే ప్రాంతాలు పాడి పంటలతో వర్ధిల్లాలని కోరుతూ ఏటా ఈ దాటుడు (సీత్లా) పండుగను నిర్వహిస్తుంటారు.

**పశువులు ఆరోగ్యంగా ఉండాలంటూ..**

పశువైద్యం సరిగా లేని రోజుల్లో పశువులు అకారణంగా చనిపోతున్నందున తాము నమ్ముకునే ఏడుగురు దేవతలలో చిన్నదైన సీత్లా భవాని ఒక పెద్ద మనిషి కలలో వచ్చి పశు సంపదను కాపాడుతానని, తనకు పశువు బలిదానంతో పూజలు చేయాలని చెప్పినట్లు చెబుతుంటారు. ఆ నమ్మకంతో అప్పటి నుంచి ఈ దాటుడు పండుగను జరుపు కుంటుంటారు. ఆనాటి ఆచారం నేటికీ జరుపుకుంటున్నట్లు తండాల్లో పెద్దలు చెబుతుంటారు.

**పునర్వసు కార్తెలోనే సీత్లా పండుగ వేడుక..**

లంబాడీలు ఈ దాటుడు పండగను పునర్వసు (పెద్ద పూసల) కార్తెలో ఏదో ఒక మంగళవారం రోజున జరుపుకుంటారు. తండాలో, ఇళ్లలో కాకుండా ఊరి బయట పొలాల్లో సీత్లా భవాని పండుగను గిరిజన దేవతలు అయిన ఏడు దేవతల ప్రతిమలను పొడువైన రాళ్లతో ఏర్పాటు చేసుకొని ఈ పండుగను జరుపుకుంటారు. గిరిజనులు తమ పశువులు ఆరోగ్యంగా ఉండాలని సీత్లా భవాని అయిన మేరామ, తోళ్జా, హింగ్లా, కాంకలి దేవతల ప్రతిమలను ఏర్పాటు చేసి ఈ సీత్లా భవాని ముందు ఇరువై అడుగుల దూరంలో లూంగాడియా అనే దేవత ప్రతిమను ఏర్పాటు చేస్తారు. ఈ పండుగలో నవధాన్యాలు, గుగ్గీలను తీసుకొచ్చి దేవతలకు అర్పిస్తారు. అదే విధంగా మేకలను ఈ దేవతల ప్రతిమల ముందు బలి ఇచ్చి వాటి పేగులను బయటకు తీసి దేవతల ముందు పరుస్తారు. అనంతరం తమ తండాల్లోని పశువులను అన్నింటినీ తోలుకొచ్చి దేవతల ముందు పరిచిన పేగుల మీదుగా దాటిస్తారు. దాటే సమయంలో తీసుకొచ్చిన గుగ్గీలు, నవధాన్యాలు, మేక రక్తం కలిపిన వాటని పశువులపై చల్లుతారు. ఇంటికో కోడి తీసుకొచ్చి పశువులపై విసిరేసి తమ పశువులు ఆరోగ్యంగా ఉండాలంటూ కోరుకుంటూ మొక్కులు తీర్చుకుంటారు.

**ప్రభుత్వం నిర్వహించాలని డిమాండ్..**

లంబాడీ గిరిజనుల ఆరాధ్యదవంగా భావిస్తూ జరుపుకునే దాటుడు (సీత్లా) పండుగను ప్రభుత్వం నిర్వహించాలని ప్రభుత్వ పండుగల్లో సీత్లాను చేర్చాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ నెల 11న వచ్చే మంగళవారం ప్రతి తండాల్లో సీత్లా పండుగను జరుపుకునేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.



## మొక్కలతోనే మానవ మనుగడ

### జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్

**ఖమ్మం , జూలై 10, ప్రభాతవార్త ః**

మొక్కలతోనే మానవ మనుగడ అని మొక్కలతోనే మానవ మనుగడ అని జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ సోమవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా పద్మశ్రీ వనజీవి రామయ్య, జిల్లా కలెక్టర్‌ను ఐడీవోసీలోని కలెక్టర్ ఛాంబర్‌లో కలిసి సుమారు 20కిలోల వేప విత్తనాలను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... వేపచెట్ల అవశ్యకత ఎంతో ఉందని, ఆయుర్వేదంలో వేప ఎంతో ఉపయోగకరమని అన్నారు. పద్మశ్రీ వనజీవి రామయ్య తన పెన్షన్ పెంపు, గృహాలక్ష్మి పథక లబ్ధి, మోపెడ్ ఇప్పించాలని కలెక్టర్‌ను కోరగా, కలెక్టర్ సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులకు పరిశీలించి తగు చర్యలకై ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్దానిక సంస్థల అదరపు కలెక్టర్ స్నేహలత మొగిలి, శిక్షణా సహాయ కలెక్టర్ రాధిక గుప్తా, డీఆర్డీవో విద్యాచందన తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిస్టుల జోలికి వస్తే ఊరుకోం

### -సీపీఐ మణుగూరు మండల నాయకులు

**మణుగూరు, ప్రభాతవార్త, జులై 10 ః**



మా కార్యకర్తలకు ఫోన్ చేస్తూ పార్టీ మారాలంటూ కాంగ్రెస్ పార్టీలో చేరాలంటూ కొందరూ ఒత్తిడి చేస్తున్నారని కమ్యూనిస్టు కార్యకర్తల జోలికి వస్తే ఊరుకునేది లేదని సీపీఐ మణుగూరు మండల నాయకులు అన్నారు. సోమవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. కమ్యూనిస్టు పార్టీ, ఏఐటీయూసీలో ఉండి బయటకు వెళ్లిన కొందరూ సీపీఐ పార్టీ నాయకులకు ఫోన్ చేస్తూ పార్టీ మారాలని ఒత్తిడి చేస్తున్నారని అన్నారు. నిబద్ధత, నిజాయితీగల కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తల జోలికి వస్తే సహించేది లేదని హెచ్చరించారు. మాజీ ఎమ్మెల్యే పాయంతోపాటు, ఏఐటీయూసీని అడ్డుపెట్టుకుని పదవులు పొందిన వారు పార్టీకి, యూనియన్‌కు వెన్నుపోటు పొడిచారని వారు ఆరోపించారు. ఇప్పుడు వారి గుణపాఠం తప్పదన్నారు. ఈ సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి జంగం మోహన్‌రావు, మున్నా లక్ష్మీకుమారి, డి.వీరస్వామి, కె.సత్యనారాయణ, ఎస్‌కే సర్వర్, దుర్గ్యాల సుధాకర్, మంగి వీరయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

## పోడు పట్టాలు రాని రైతుల సమస్య పరిష్కారానికి చర్యలు

### -ఎమ్మెల్యే పొదెం వీరయ్య

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



పెద్దనల్లబెల్లి గ్రామానికి చెందిన సుమారు 70 కుటుంబాలు పోడు సాగుచేసుకుంటున్న రైతులకు హక్కు పత్రాలు మంజూరు అయ్యేలా చర్యలు చేపడతామని భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య ఆ గ్రామానికి చెందిన రైతులకు హామీ ఇచ్చారు. ఆదివారం సాయంత్రం పెద్దనల్లబెల్లి గ్రామా నికి వచ్చిన ఎమ్మెల్యే పొదెం వీరయ్యను పోడు పట్టాలు రాని రైతాంగం కలిసి ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే పొదెం వీరయ్య జిల్లా కలెక్టర్ స్థానిక తహ సిల్దార్ ఎంపీడీవోలతో ఫోన్‌లో మాట్లాడి పోడు రైతులకు న్యా యం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దుమ్ము గూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లంకా శ్రీనివా సరావు, కనుబుద్ధి దేవా, లంకా శివ, కణితి సమ్మయ్య, సోడి చంటి పాల్గొన్నారు. ఇదిలా ఉండగా పెద్దనల్లబెల్లి గ్రామానికి చెందిన పోడు భూములకు పట్టాలు రాని రైతాంగంతో కలిసి దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ నాయకులు సోమవారం దుమ్ముగూడెం తహసిల్దార్ మణీధర్, ఎంపీడీవో ముత్యా లరావులకు ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. ఎన్నో సంవ త్సరాలుగా పోడు వ్యవసాయం చేసుకుంటున్న తమకు పట్టా లు రాలేదని, వారు అదికారుల దృష్టికి తీసుకుని వెళ్లారు.

## స్పాట్‌కౌన్సిలింగ్ ప్రక్రియ విజయవంతం

**భద్రాచలం ప్రభాతవార్త:**

గిరిజన సంక్షేమ శాఖ గురుకులం ఆధ్వర్యంలో నడపబడుతున్న జూనియర్ రెసిడెన్స్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు, మిగిలి ఉన్న సీట్లకు బాలికలకు స్పాట్ కౌన్సిలింగ్ ద్వారా అడ్మిషన్ ఇవ్వడం జరిగిందని, కృష్ణ సాగర్ ఆర్‌జెసి ప్రిన్సిపాల్ హరిసింగ్ అన్నారు. సోమవారం ప్రాజెక్ట్ అధికారి గౌతమ్ పోట్రూ ఆదేశాల మేరకు, ఆర్‌సిఓ ఇంచార్జి డేవిడ్‌రాజ్ అధికారిక పనులపై వెళ్లినందున ఆయన సూచన మేరకు, భద్రాచలంలోని గిరిజన భవనంలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం స్పాట్ కౌన్సిలింగ్‌కు హాజరైన బాలికలకు మెరిట్ ప్రకారము సబ్జెక్టుల వారిగా ఎంపిక చేయడం జరిగిందని, ఇందులో భద్రాచలం సిఓఈ కళాశాలలో బాలికలకు సీఈసీలో ఏడుగురికి, హెచ్‌ఈసీలో పదిమందికి, వివిధ ఒకేషనల్ కోర్సులలో 29 మందికి, యుఆర్‌జెసి భద్రాచలం నందు ఎంపీసీలో ఐదుగురికి, డబ్ల్యూఆర్‌జెసి



సుదిమల్లలో ఎంపీసీలో ఆరుగురికి, సీఈసీలో పదిమందిఒకి, హెచ్‌ఈసీలో 23 మందికి, యుఆర్‌జెసి సుదిమల్లలో ఎంపీసీలో 13 మందికి, బైపీసిలో ఆరుగురికి, యుఆర్‌జెసి మణుగూరులో ఎంపీసీలో 9 మందికి, బైపీసీలో ఆరు గురికి, యుఆర్‌జెసి కొత్తగూడెంలో ఎంఎ సీలో 8 మందికి, బైపిసిలో ఏడుగురికి, యుఆర్‌జెసి అన్నపరెడ్డి పల్లిలో సీఈసీలో 22 మందికి, హెచ్‌ఈసీలో 32 మందికి, యుఆర్‌జెసి వైరాలలో ఎంపీసీలో 16 మందికి, బైపీసీలో 16 మందికి, యుఆర్‌జెసి అంకంపాలెంలో ఎంపీసీలో ముగ్గురికి, సీఈసీలో 16 మందికి, హెచ్‌ఈసీలో 20 మందికి, మొత్తంగా తొమ్మిది కళాశాలలో 269 మంది బాలికలకు స్పాట్ కౌన్సిలింగ్ ద్వారా అడ్మిషన్ ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో యుఆర్‌జెసి భద్రాచలం ప్రిన్సిపాల్ దేవదాస్, మణుగూరు ప్రిన్సి పాల్ పద్మావతి, సుదిమల్ల ప్రిన్సిపాల్ అరుణకుమారి, అంకంపాలెం ప్రిన్సిపాల్ డేవిడ్, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్‌లకై దరఖాస్తుల ఆహ్వానం

**భద్రాచలం ప్రభాతవార్త:**



2023-24 విద్యా సంవత్సరానికి గాను తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల పురుషుల డిగ్రీ కళాశాల మణుగూరు/ మిట్టగూడెం తక్షణ స్పాట్ ప్రవేశం కొరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రూ ఒక ప్రకటనలో తెలిపారు. మిట్టగూడెంలో నిర్వహించబ డుతున్న , తెలంగాణ గిరిజన సంక్షేమ గురు కుల పురుషులు డిగ్రీ కళాశాల నందు డిగ్రీ ప్రథమ సంవత్సరానికి స్పాట్ అడ్మిషన్ ప్రక్రియ ఈనెల 11 నుండి 20వ తేదీ వరకు ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు, తమ దృవపత్రాలను నేరుగా కళాశాలలో సమర్పించాలని ఆయన అన్నారు. ఈ విధంగా కళాశాలలో దృవపత్రాలు సమర్పించిన విద్యార్థులకు తదుపరి మెరిట్ జాబితా ఈనెల 21న వెల్లడిస్తారని, అదే రోజున విద్యార్థుల దృవపత్రాల పరిశీలన ప్రక్రియ నిర్వహించి, కౌన్సిలింగ్ ద్వారా విద్యార్థులకు సీట్ల కేటాయింపు జరుగుతుందని ఈ సదవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఇతర వివరాలకు 7901097698, 7675890019, 9705960583 ఫోన్ నెంబర్లకు సంప్రదించి తెలుసుకోవాలని అన్నారు.

# తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలి

### సమీక్షా సమావేశంలో
### అధికారులకు కలెక్టర్ ఆదేశాలు



ఖమ్మం, జూలై 10, ప్రభాతవార్త : తాగునీటి ఎద్దడి లేకుండా అన్ని జాగ్రత్తలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ అన్నారు. సోమవారం ఐడీఓసీలోని కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో త్రాగునీరు, సాగునీటి పరిస్థితులపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఋతుపవనాల ఆలస్యం, వర్షాలు సాధారణం కంటే తక్కువ కురవడంతో జిల్లాలో తాగునీరు, సాగునీటికి ఇబ్బందులు ఏర్పడకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. జూన్ నెలలో సాధారణ వర్షపాతం 105 మిమిలకు గాను గత సంవత్సరం 110మిమి కురిసే ఈ సంవత్సరం 50మిమి మాత్రమే కురిసిందని జూలైలో కూడా ఈరోజుకు 80మిమిలకు 40మిమి కురిసిందని ఆయన తెలిపారు. ఈ నెలాఖరు వరకు త్రాగునీటికి ఎటువంటి ఇబ్బందులు లేవన్నారు. మండలంలో పంటల వారీగా కార్యాచరణ చేయాలన్నారు. రైతులకు అవగాహన కల్పించి ముందస్తుగా గైడ్ చేయాలన్నారు. జిల్లాలో ఎన్ని ఎకరాల్లో నారుమడులు ఉన్నవి. ఇప్పటికే ఎన్ని ఎకరాల్లో ఏఏ పంటలు సాగు చేపట్టింది అడిగి తెలుసుకున్నారు. వర్షాభావ పరిస్థితులు ఏర్పడితే ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెట్టేలా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. నర్సరీలు ఎండిపోతే రైతులకు కావాల్సిన విత్తనాలు అందుబాటులో ఉంచాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్ మధుసూదన్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ సదాశివ, ఇరిగేషన్ ఎస్ఈ ఆనంద్‌కుమార్, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, జిల్లా ఉద్యానవన అధికారిణి అనసూయ, ఇరిగేషన్, మిషన్ భగీరథ ఇఇలు, డీఇలు తదితరులు పాల్గొన్నారు.

## పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని విమర్శించే అర్హత ఎవరికీ లేదు

### కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ నవాజ్

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: ఖమ్మం మాజీ ఎంపీ శ్రీనివాస్‌రెడ్డిని విమర్శించే స్థాయి, అర్హత ఎవరికి లేవు అని మహమ్మద్ నవాజ్ అన్నారు. ప్రజల నుండి వచ్చిన నాయకుడు శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఎన్ని విమర్శలు చేసిన ఎవరు నమ్మే పరిస్థితిలో లేరని, మైనార్టీను బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని, నేడు మైనార్టీ యువతకు సబ్సిడీ లోన్లు, సంక్షేమ పథకాలు ఎం లేవని, మైనార్టీ షాది ముబారక్ పథకాలకే ప్రత్యేక నిధులు ఇవ్వకుండా, మైనార్టీకి కేటాయించిన నిధుల నుండి ఇస్తున్నారని, కొన్ని నిధులు ఏమో లెక్క పత్రం లేకుండా దారి మళ్లిస్తున్నారని, నేడు 12 శాతం రిజర్వేషన్లు మైనార్టీలను రెండు సార్లు బీఆర్ఎస్ మోసం చేసిందని, నేడు కొంచం అయిన సంక్షేమ పథకాలు రిజర్వేషన్ ఫలాలు మైనార్టీలకు అందుతుంది అంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీ వల్లే అని అన్నారు. మళ్ళీ ఒక్కసారి శ్రీనివాస్‌రెడ్డిపై అడ్డమైన ఆరోపణలు చేస్తే తరువాత జరగబోయే పరిణామాలకు బీఆర్ఎస్ పార్టీ, ప్రభుత్వందే బాధ్యత అని హెచ్చరించారు.

## ఇండియన్ స్టాటిస్టికల్ ఇనిస్టిట్యూట్‌లో హార్వెస్ట్ విద్యార్థికి స్థానం



ఖమ్మం విద్యావిభాగం జూలై 10, ప్రభాతవార్త : ప్రతిష్ఠాత్మక ఇండియన్ స్టాటిస్టికల్ ఇనిస్టిట్యూట్ బెంగుళూర్‌లో తమ విద్యార్థి సీటు సాధజంచారని హార్వెస్ట్ గ్రూప్ ఆప్ విద్యా సంస్థల కరస్పాండెంట్ పి రవిమారుతి, ప్రిన్సిపల్ ఆర్ పార్వతిరెడ్డి సోమవారం తెలిపారు. ఇంటర్ +2 అనంతరం ఎంపీసీ విద్యార్థులు పై చదువుల నిమిత్తం గణితశాస్త్రానికి సంబంధించిన కోర్సులు చదువుటకై సంబంధిత పరీక్ష నిర్వహణ జరుగుతుందన్నారు. దేశవ్యాప్తంగా ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు పోటీ పరీక్షకు హాజరవుతారని వారు తెలిపారు. 2 విడతలుగా నిర్వహించిన పరీక్షలలో తమ విద్యార్థి ఉదారపు మోమున్నాయి. అద్భుత ప్రతిభ కనబరచి సీటు సాధించడం జరిగిందన్నారు. భారతదేశంలోనే అత్యంత కష్టతరమైన పోటీ పరీక్ష అని, ఇందులో చదువుకున్న ప్రతీ ఒక్కరికీ 100శాతం ఉద్యోగం, ఆకర్షణీయమైన వేతనాలు లభిస్తాయన్నారు. మే నెలలో నిర్వహించిన పరీక్ష అనంతరం ఇంటర్వ్యూలో కూడా తమ విద్యార్థి ఎంపిక కావడం అభినందనీయమన్నారు.

# పొంగులేటీ.. పిచ్చి కూతల కూస్తే కబడ్దార్




ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: ఆదివారం ఖమ్మం నగరంలో పలు సమావేశాల్లో రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్‌పై పిచ్చి కూతలు చేసిన పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ముస్తఫాలపై ఖమ్మం బీఆర్ఎస్ మైనార్టీ విభాగం నాయకులు ధ్వజమెత్తారు. సోమవారం వీడీఓస్ కాలనీలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు తాజ్‌ఉద్దీన్, కార్పొరేటర్ మక్బూల్, మాజీ లైబ్రరీ చైర్మన్ ఖమర్, మాజీ కార్పొరేటర్ షౌకత్ అలీ, నాయకులు ఎస్‌కే.ముక్తార్, మజీద్, ముజాహిద్, మెహబూబ్ అలీ, షేక్ షకీన, షంషుద్దీన్‌లు మాట్లాడుతూ.. మీ స్థాయి మరిచి మంత్రి పువ్వాడపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఒక్కడ చేస్తూ ఊరుకోవడానికి సిద్ధంగా లేమన్నారు. పిచ్చి పిచ్చి కూతలు, పొంతనలు లేని ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని, ఈసారి గెట్టిగానే సమాధానం చెబుతామని హెచ్చరించారు. ప్రజా సేవలో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ గడిచిన 9 సంవత్సరాల్లో ఖమ్మం నగరాన్ని ఏ విధంగా అభివృద్ధి చేశారో చూశారుగా, ఇంకా మీరోచ్చి కొత్తగా మీరు చేసేది ఏముందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీతో కలిసి ఉన్న వారికే కండువాలు కప్పుకున్న వారినే చేర్చుకుని చేరికలు అని పేర్లు పెట్టుకోవడం సిగ్గు చేటన్నారు. బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి రావడానికి ఎవరు సిద్ధంగా లేరని, చేర్చుకున్న వారు పేర్లు ఎందుకు వెల్లడించలేదన్నారు. ప్రజల కష్టాలు తెలుసుకునేందుకు చేపట్టిన వాడ వాడ పువ్వాడలో అనేక సమస్యలు సమసిపోతాయని, చిన్న చిన్నవి, దీర్ఘకాలిక సమస్యలకు సైతం పూర్తిగా పరిష్కరిస్తున్నారు మంత్రి పువ్వాడ దాన్ని అడ్డుకుంటాం అని అంటున్నారు, మిమ్మల్ని మేము కాదు ప్రజలు ఊరికించి కొడతారు, మీ ఇష్టం అన్నారు. ఈ క్యాక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్‌కుమార్, ఉస్మాన్ పాల్గొన్నారు.






## సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు పాటించాలి

### తలసేమియా చిన్నారులకు మందుల పంపిణీలో వైద్యులు

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: వర్షాలు ప్రారంభమైన నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయని, తలసేమియా చిన్నారులను, తల్లిదండ్రులు జాగ్రత్తగా చూసుకోవాలని వైద్యులు డి.నారాయణమూర్తి, సంస్థ కోశాధికారి పి.రవిచందర్‌లు అన్నారు. సోమవారం సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో చిన్నారులకు ఉచిత మందులు పంపిణీ చేసి, తలసేమియా ప్యాక్ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీజన్ మారిన నేపధ్యంలో పిల్లలు ఈ వాతావరణంకు అలవాటు పడే వరకు జాగ్రత్తగా ఉండాలన్నారు. శరీరంలో రక్తం శాతం తగ్గకుండా చూడాలని, కనీసం 8–9 పాయింట్లు రక్తం ఉండేలా చూసుకోవాలన్నారు. మందులను క్రమం తప్పకుండా వినియోగించాలన్నారు. తలసేమియా వైద్య పరీక్షలు ప్రతి నాలుగు నెలలకు ఒకసారి చేయించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షురాలు పి.పావని, పి.ఉదయ్‌భాస్కర్, అనిత పాల్గొన్నారు.

## మానుకొండ రాధా కిషోర్ కుమారుడి మరణ వార్తకు దిగ్భ్రాంతికి గురైన వడ్డెబోయిన



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు మానుకొండ రాధా కిషోర్ ద్వితీయ కుమారుడు సోమవారం ఉదయం ఆకస్మాత్తుగా గుండె పోటుకు గురై అకాల మరణం చెందిన మానుకొండ శ్రీధర్(25) భౌతిక కాయాన్ని సందర్శించి, 25వ డివిజన్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు, మాజీ కార్పొరేటర్ వడ్డెబోయిన నరసింహారావు, 25వ డివిజన్ కాంగ్రెస్ కమిటీ పూలమాలలు వేసి నివాళులు అర్పించామని తెలియజేశారు. ఈ సందర్భంగా వడ్డెబోయిన మాట్లాడుతూ.. మానుకొండ శ్రీధర్ మరణ వార్త చాలా దిగ్భ్రాంతికి గురిచేసిందని తెలుపుతూ వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపం సానుభూతి తెలియజేశారు. సంతాపం తెలిపిన వారిలో డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు దాసరి పూర్ణ, నాగిశెట్టి రాధాకృష్ణ, ఆర్.కృష్ణ, బండారు శ్రీను, ఎం.నాగభూషణం, గురుమూర్తి, ఎండి.జానీ, అనిశెట్టి గిరి తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ సర్వేక్షణ్ 2023లో భాగంగా ప్లాస్టిక్‌ను తగ్గించండి



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: ప్రాణాలతో ఉండండి అనే నినాదంతో సోమవారం ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్, మెప్మా– సత్యమార్గం ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘ మహిళలు తయారు చేసిన ప్లాస్టికేతర వస్తువుల ప్రదర్శన, అమ్మకాల కేంద్రంను మేయర్ పునుకొల్లు నీరజ చేతులమీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, సహాయ కమిషనర్ మల్లీ శ్వరి, 53వ డివిజన్ కార్పొరేటర్ పగడాల శ్రీవిద్య, డిఎంసి సుజాత, టిఎంసి సుజాత, సిఒలు, సత్యమార్గం ఫౌండర్ శ్రీలక్ష్మి పాల్గొన్నారు.




## మండలంలో విస్తృతంగా పర్యటించిన శ్రీవాణి

అశ్వాపురం,జులై10,ప్రభాతవార్త.



కాంగ్రెస్ పార్టీ పినపాక నియోజకవర్గ మహిళా నాయకురాలు పోలెబోయిన శ్రీవాణి సోమవారం మండలంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా మొండికుంటలోని ప్రధాన రహదారికి ఇరువైపుల వున్న షాపుల యజమానులకు, గ్రామంలో గడపగడపకు వెళ్ళి ప్రజలకు కాంగ్రెస్ పార్టీ వరంగల్ రైతు డిక్లరేషన్ గురించి, రైతన్నకు అండగా కాంగ్రెస్ పార్టీ వుంటుందని, రైతుల 2లక్షల రుణమాఫీ ఏకకాలంలో చేస్తామని, నిరుద్యోగ భృతి చెల్లిస్తామని, అన్ని పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తామని తెలియజేశారు. రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగిరెడ్డి వెంకటరెడ్డి, గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, సంద్ర సతీష్, గట ్ట శ్రీనివాసరెడ్డి, టి శ్రీనివాస్, కేతమల్ల రమణ, గంజాయి మారయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎంబీబీఎస్ సీటు సాధించిన దీక్షితసాయికి ఘనసన్మానం

అశ్వాపురం,జులై10,ప్రభాతవార్త.



2023-24నీట్ పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో 772ర్యాంకుతో ఎంబీబీఎస్ సీటు సాధించిన అశ్వాపురంకు చెందిన కొర్లకుంట రాంబాబు-సరితల కూతురు దీక్షితసాయిని సోమవారం మండలకేంద్రంలోని దోసపాటి రంగారావు-భారతి కళ్యాణమండపంలో 1986-87పదవతరగతి పూర్వవిద్యార్థులు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు. ఒకే ఇంట్లో అక్కాచెల్లెలు మెడికల్ సీట్లు సాధించడంపట్ల వారికి అభినందనలు వెల్లువెత్తాయి. భవిష్యత్తులో వైద్యరంగంలో రాణించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. మిత్రబృందం దోసపాటి పిచ్చేశ్వరరావు, సూదిరెడ్డి గోపాలకృష్ణారెడ్డి, మల్లాది శ్రీనివాసరావు, ఓరుగంటి రమేష్‌బాబు, కొర్లకుంట చినవెంకటేశ్వరరావు, తోటకూర వాణి, గడిపూడి పద్మ, కోటేశ్వరి, బెజ్జంకి బ్రహ్మాచారి, నర్రా శ్రీనివాస్, గోవిందమ్మ, రాధిక, రాము, సులక్షణ, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 12న బీఆర్ఎస్ యువజన విభాగం సమావేశం

మణుగూరు, ప్రభాతవార్త, జులై 10 :

ఈ నెల 12న మణుగూరు మండలంలోని గిరిజన భవన్ నందు బీఆర్ఎస్ పార్టీ పినపాక నియోజకవర్గ యువజన విభాగం సమావేశాన్ని ఉదయం 9 గంటలకు నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ఏడు మండలాల్లోని వివిధ హోదాల్లో బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నాయకులు అధిక సంఖ్యలో సకాలంలో తరలి వచ్చి విజయవంతం చేయాలని ఆయన తెలిపారు.

# ప్రమాద బీమా చెక్కు పంపిణీ

మణుగూరు, ప్రభాతవార్త, జులై 10 :



మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు సోమవారం మృతుడి కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ తరుపున మంజూరైన రూ. 2లక్షల ప్రమాద భీమా చెక్కు ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అందజేశారు. ఇటీవల మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని కొమ్ముగూడెం గ్రామానికి చెందిన సున్నం బాబురావు బీఆర్ఎస్ పార్టీ క్రీయాశీలక సభ్యత్వం పొందిన కార్యకర్త ప్రమాదవశాత్తు మృతి చెందడంతో మృతుడి కుటుంబానికి రూ. 2లక్షల విలువగల ప్రమాధ భీమా చెక్కు అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## ఎస్వోటూ జీఎంను కలిసిన ఐఎన్‌టీయూసీ నాయకులు

మణుగూరు, ప్రభాతవార్త, జులై 10 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎం వి. కృష్ణయ్యను ఏరియా ఐఎన్‌టీయూసీ బ్రాంచి ఉపాధ్యక్షులు వెలగపల్లి జాన్ ఆధ్వర్యంలో సోమవారం బ్రాంచి కమిటీ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల బదిలీపై మణుగూరు ఏరియాకు ఎస్వోటూ జీఎంగా వచ్చిన సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీవీ సత్యనారాయణ, డి. రాజలింగు, పెద్దనాగయ్య, శ్రీను, శ్యామ్‌ర్మరాజు, వీరభద్రం, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ స్పాట్ ప్రవేశం కోసం ధరఖాస్తుల స్వీకరణ

### -మణుగూరు గిరిజన సంక్షేమ గురుకుల బాలుర డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మనీషా

మణుగూరు, ప్రభాతవార్త, జులై 10 :



2023-24 విద్యాసంవత్సరానికి తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల బాలుర డిగ్రీ కళాశాల మణుగూరు నందు స్పాట్ ప్రవేశం కొరకు ధరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ మనీషా తెలిపారు. ఆమె సోమవారం విలేకరులతో మాట్లాడారు. మణుగూరు(మిట్టగూడెం)లో నిర్వహించబడుతున్న గిరిజన సంక్షేమ గురుకుల బాలుర డిగ్రీ కళాశాలలో డిగ్రీ ప్రథమ సంవత్సరానికి స్పాట్ అడ్మిషన్ ప్రక్రియ ఈ నెల 11 నుండి 20 తేదీ వరకు జరుగుతుందన్నారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు తమ ధృవీకరణ పత్రాలు నేరుగా కళాశాలలో సమర్పించాలన్నారు. ఈ జాబితాను మెరిట్ ఆధారంగా ఈ నెల 21న వెల్లడిస్తామని అదే రోజు సర్టిఫికేటట్ల పరిశీలన నిర్వహించి కౌన్సిలింగ్ ద్వారా విద్యార్థులకు సీట్ల కేటాయింపు జరుగుతుందన్నారు. ఈ అవకాశం విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇతర పూర్తి వివరాలకు 7901097698, 7675890019, 9705960583లకు సంప్రనదించాలని తెలిపారు.

## అప్రమత్తతతో ప్రమాదాలు నివారించాలి

### -జీఎం(సేఫ్టీ) కార్పోరేట్ గోపాల్‌రాజు

మణుగూరు, ప్రభాతవార్త, జులై 10 :



పని ప్రదేశంలో అప్రమత్తతతో ప్రమాధాలు నివారించాలని జీఎం(సేఫ్టీ) కార్పోరేట్ గోపాల్‌రాజు అన్నారు. ఆయన సోమవారం మణుగూరు ఏరియా కొండాపురం భూగర్భ గని నందు భద్రత అవగాహన మాసోత్సవాల సందర్భంగా పనిలో రక్షణ పాటించాల్సిన ఆవశ్యకతపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రతి ఉద్యోగి డ్యూటీలో రక్షణను బాధ్యతగా తీసుకోవాలన్నారు. అన్ని రకాల రక్షణ సూత్రాలు తూచా తప్పకుండా పాటించాలని పని పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ సమావేశంలో గని ఏజెంట్ వీరభద్రరావు, మేనేజర్ బి. వెంకటేశ్వర్లు, సేఫ్టీ ఆఫీసర్ వెంకటరమణ, మదుబాబు, బిందుసాగర్, నరేష్, ఫిట్ సెక్రటరీ ఎన్. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## అధిక ఫీజులపై ఆందోళనలు చేస్తాం

### -సీపీఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్

మణుగూరు, ప్రభాతవార్త, జులై 10 :

మణుగూరులో ప్రైవేటు విద్యాసంస్థలు అధిక ఫీజులు వసూళ్లు చేస్తున్నాయని వెంటనే ఫీజులు తగ్గించకపోతే ఆందోళనలు చేస్తామని సీపీఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్ అన్నారు. ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడారు. పుస్తకాల పేరిట ప్రైవేటు విద్యాసంస్థల యాజమానులు నిలువుదోపిడి చేస్తున్నారని అయినప్పటికీ విద్యా శాఖ అధికారులు చోద్యం చేస్తున్నారని అన్నారు. ఎల్‌కేజీ ఫీజు రూ. 20 వేలు వసూళ్లు చేస్తున్న ప్రైవేటు స్కూళ్లపై వెంటనే జిల్లా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అడ్మిషన్ ఫీజు, పుస్తకాలు, డైరీ, బెల్టు పేరిట అధిక ఫీజులు వసూళ్లు చేస్తున్నారని ఆయన అన్నారు. మండల, జిల్లా విద్యా శాఖ అధికారులు తక్షణమే ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో స్కూళ్ల ఎదుట ఆందోళనలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ అశ్వాపురం అధ్యక్షుడిగా సర్వేశ్వరరావు ప్రమాణం

అశ్వాపురం,జులై10,ప్రభాతవార్త.



లయన్స్ క్లబ్ ఆఫ్ అశ్వాపురం 6వ అధ్యక్షుడిగా సాయి మెటల్స్ అధినేత పాయం సర్వేశ్వరరావు, సెక్రటరీగా భూక్యా దేవేందర్, ట్రెజరర్‌గా ఒర్రె వీరభద్రరావు ప్రమాణ స్వీకారం చేశారు. ఆదివారం సాయంత్రం ఓంశక్తి ఆలయం మిని ఫంక్షన్‌హాల్‌లో జరిగిన లయన్స్ క్లబ్ సమావేశంలో ఇన్‌స్టాలేషన్ ఆఫీసర్ పిఎంజెఎఫ్(పిడిజి)దార కృష్ణారావు మరియు ఇండక్షన్ ఆఫీసర్ పిఎంజెఎఫ్(పిడిజి)అమృతవల్లి కోటేశ్వరరావు సమక్షంలో నూతన కమిటిని ఎన్నుకున్నారు. ఈ కార ్యక్రమానికి ముఖ్య అతిథిగా భారజల కర్మాగార జనరల్ మేనేజర్ కెవి థాలే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లయన్స్ సేవలు మరువలేనివన్నారు. గత సంవత్సరం గోదావరి వరద ముంపు బాధితులకు క్లబ్ అందించిన సేవలు ఎల్లప్పుడు బాధితుల మదిలో వుంటాయని, నూతనంగా ఎన్నికైన క్లబ్ మారుమూల ప్రాంతాల గిరిజనులకు విశేష సేవలందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మణుగూరు లయన్స్‌క్లబ్ చార్టెర్డ్ ప్రెసిడెంట్ పిల్లారిశెట్టి హరిబాబు, పిఎంజెఎఫ్ గాజుల రమేష్, జెడ్‌సి పిఎంజెఎఫ్ సుంకరి సురేందర్, ఆర్‌సి రాజయ్య, లయన్స్ క్లబ్‌సభ్యులు గాదె కేశవరెడ్డి, కమటం నరేష్, మంతెన రత్నాకర్, రాము, సజ్జ శ్రీను, సింగం శ్రీధర్, కిలారు కొండలరావు, వర్మ, కొడాలి వెంకటేశ్వరరావు, సాదిక్ పాషా, ఆవుల సతీష్, అశ్విని కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచాలి



**ఇల్లెందు, ప్రభాతవార్త :** గ్రామ పంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచాలని, ఇతర చట్టబద్ధ హక్కులు సౌకర్యాలు కల్పించాలని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోటు రంగారావు, ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్యలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇల్లెందు ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికుల నిరవధిక సమ్మె శిబిరాన్ని సోమవారం సందర్శించి సమ్మెలకు సంపూర్ణ మద్దతును తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఐదు రోజులుగా రాష్ట్రంలోని 12,769 గ్రామ పంచాయతీలలో పనిచేసే సుమారు 50 వేల మంది కార్మికులు శ్రమకు తగ్గ ఫలితం అందడం లేదని, పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా లాంటి చట్టబద్ధ హక్కులు, సౌకర్యాలు అమలు కావడం లేదన్నారు. శ్రమకు తగ్గ ఫలితం ఇవ్వాలని చట్టబద్ధ హక్కులు, సౌకర్యాలు కల్పించాలని రాష్ట్రంలోని గ్రామ పంచాయతీ కార్మిక సంఘాలు, జాయింట్ యాక్షన్ కమిటీగా ఏర్పడి జేఏసీ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శుల నుంచి పంచాయతీరాజ్ కమీషనర్ వరకు వినతి పత్రాలు, సమ్మె నోటీసు ఇచ్చి, ఆందోళనలు నిర్వహించి గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినప్పటికీ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో జూలై 6 నుంచి కార్మికులు నిరవధిక సమ్మెకు దిగాల్సి వచ్చిందన్నారు. పీఆర్సీ నివేదిక ప్రకారం బేసిక్ వేతనం రూ.19 వేలు చెల్లించాలని, అప్పటి వరకు జీవో నెంబర్ 60 ప్రకారం స్వీపర్లకు రూ.15,600 మిగతా సిబ్బందికి రూ.19,500 చెల్లించాలని, గ్రామ పంచాయతీ కార్మికుల వేతనాల కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని, ట్రెజరరీల ద్వారా వేతనాలు చెల్లించాలని, పీఎఫ్, ఇఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని, జీవీఓ నెంబర్ 51ని సవరించి, మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని, పాత కేటగిరిలన్నిటినీ యదావిధిగా కొనసాగించాలని, కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని, విధి నిర్వహణలో ప్రమాదం జరిగి మరణిస్తే సిబ్బంది కుటుంబానికి రూ.10 లక్షల నష్ట పరిహారం ఇవ్వాలని, సహజ మరణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. న్యాయమైన సమ్మె చేస్తుంటే మద్దతివ్వాల్సింది పోయి విచ్ఛిన్నం చేసేందుకు కుట్ర పన్నుతున్నారని విమర్శించారు. సమావేశానికి జటంగి వెంకన్న, తొగర సామేలు, రాజు, పూనెం కుమార్, కొమరం శాంతయ్య, ఈసం శంకర్, అజయ్, బుర్ర వెంకన్న, పాయం వెంకన్న, షేక్ యాకూబ్ షావలి, బొర్రా వెంకన్న, తెల్లం రాజులు పాల్గొన్నారు.

## రైతుల ఎకౌంట్ల లాక్ ఎత్తివేయాలని ఆందోళన



**ఇల్లెందు, ప్రభాతవార్త :** పాత బకాయిలు కట్టలేదనే నెపంతో ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా రైతుల ఖాతాల్లో పడిన సొమ్ములు డ్రా చేయకుండా యూనియన్ బ్యాంకు అధికారులు లాక్ చేస్తున్నారని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో సోమవారం బ్యాంకు ముందు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య మాట్లాడుతూ వ్యవసాయ సీజన్ ప్రారంభమై వ్యవసాయానికి పెట్టుబడి సేకరించడంలో ప్రభుత్వం అందిస్తున్న రైతుబంధు, కళ్యాణలక్ష్మి, రైతుల పంట నష్టం సొమ్ము, రైతు బీమా, ఆసరా పింఛన్ల తదితర డబ్బులను బ్యాంకు అధికారులు చెల్లించకుండా అకౌంట్లను లాక్ వేయడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారని అన్నారు. కార్పోరేట్ యాజమాన్యాలు బ్యాంకులకు తప్పుడు నివేదికలు సమర్పించి రూ.లక్షల కోట్లు తీసుకొని ఎగ్గొట్టి విదేశాలకు పారిపోయిన నేరస్తులను వదిలేసి దేశానికి అన్నం పెట్టే రైతులపై బ్యాంకు అధికారులు కఠినమైన నిబంధనలు తీసుకొచ్చి విరుచుకు పడటం ఎంతవరకు సరైందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే బ్యాంకు అధికారుల మొండి వైఖరి వీడి రైతులకు ఎటువంటి ఇబ్బందులకు గురి చేయకుండా వారి అకౌంట్లో ఉన్న డబ్బులను డ్రా చేసుకునే అవకాశం కల్పించి లాక్‌లను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. అనంతరం బ్యాంకు మేనేజర్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో రైతు, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు బుర్ర వెంకన్న, ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి నాయిని రాజు, ప్రజాపంథా మండల కార్యదర్శి పూనెం కుమార్, అజ్మీర బిచ్చ, బుర్ర రాఘవులు, దేవా, కోటేశ్, భాస్కర్, పోలారం ఉప సర్పంచి కోటయ్య, వీరన్నలు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :** గ్రామ పంచాయతీ వర్కర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ వంశీ డిమాండ్ చేశారు. సోమవారం ఇల్లెందులో సమ్మె చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులకు మద్దతు ప్రకటించి ఆయన మాట్లాడారు. పెరిగిన ధరలకు అనుగుణంగా రూ.19 వేలు వేతనం ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చాందావత్ రమేష్‌బాబు, టీడీపీ సీనియర్ నాయకుడు శ్యామ్‌తివారి, అయ్యోరి నాగరాజు, శిల్ప వెంకటేశ్వర్లు, కంది రవి, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**ఇల్లెందు, ప్రభాతవార్త :** ఇల్లెందు మండలానికి చెందిన లబ్ధిదారులకు సోమవారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రూ.3.19 లక్షల విలువైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ప్రమోద్ కుమార్, బీఆర్ఎస్ మండల నాయకుడు యలమద్ది రవి, మండల అధ్యక్షుడు శీలం రమేష్, ప్రధాన కార్యదర్శి ఖమ్మంపాటి రేణుక, కోఆప్షన్ సభ్యుడు ఘాజి, సర్పంచులు కుంజ కృష్ణ, చీమల వెంకటేశ్వర్లు, నీలం రాజశేఖర్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దిండిగాల జన్మదిన వేడుకలు




**ఇల్లెందు, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర మలిదశ ఉద్యమకారుడు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్ జన్మదిన వేడుకల్ని ఇల్లెందు పట్టణంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. జన్మదిన




వేడుకల్ని పురస్కరించుకొని అభిమానులు రక్తదానం చేశారు. మొక్కలు నాటారు. కేక్ కట్ చేసి దిండిగాలకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా పరిషత్ ఛైర్మన్ కోరం కనకయ్య, ఇల్లెందు మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ మడత వెంకట్‌గౌడ్, ఇల్లెందు సీఐ కరుణాకర్‌లు కలిసి శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు, అభిమానులు దిండిగాలకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలో మోటార్ సైకిల్ ప్రదర్శన చేశారు.



## ఏజెన్సీలో అర్హులకు సంక్షేమ పథకాలు ఇవ్వాలని వినతి



**ఇల్లెందు, ప్రభాతవార్త :** ఏజెన్సీలో అర్హులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు దళితబంధు, స్థానిక ధ్రువీకరణ పత్రం, రెండు పడకల ఇళ్లు, మూడెకరాల భూమితో పాటు సంక్షేమ పథకాలు వర్తింప చేయాలని మాణిక్యారం ఐక్య వేదిక సభ్యులు యాకేష్, అశోక్, సురేష్, రేషేష్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఇల్లెందు తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపి తహసీల్దార్ కృష్ణవేణికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇల్లెందు మండల పరిధిలోని మాణిక్యారం గ్రామంలో 130 ఏళ్లుగా గిరిజన కుటుంబాలతో కలిసి దళితులు తెలంగాణ ప్రభుత్వం ఏర్పడక ముందు రజాకార్ల ప్రభుత్వం నుంచి గ్రామంలో వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని తెలిపారు. గిరిజనులకు కల్పించిన 1/70 చట్టం అమలులోకి రాకముందు నుంచి స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్నారని తెలిపారు. స్వాతంత్య్రం వచ్చి 75 ఏళ్ల అయినప్పటికీ భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో కూడా దళితులకు అన్యాయం జరిగి తలరాతలు మారడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే తెలంగాణ ప్రభుత్వం దళితులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## మృతుని కుటుంబానికి బీమా సొమ్ము అందజేత



**ఇల్లెందు, ప్రభాతవార్త :** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో బీమా చేసిన వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఆ కుటుంబానికి ఎస్‌బీఐ అధికారులు సోమవారం బీమా సొమ్ము రూ.10 లక్షలు అందజేశారు. ఇల్లెందు మండలం రొంపేడుకు చెందిన మెస్సు బిక్షపతి రోడ్డ ప్రమాదంలో మృతి చెందారు. బిక్షపతి ఎస్‌బీఐలో సంవత్సరానికి రూ.500 చెల్లించి బీమా పత్రం పొందారు. ప్రమాదంలో మృతి చెందడంతో ఆయన కుటుంబానికి ఎస్‌బీఐ అధికారులు రూ.10 లక్షల చెక్కును అందజేశారు. ఎస్‌బీఐ బ్రాంచి మేనేజర్ రాంబాబు, పంచాయతీ కార్యదర్శి మౌనిక, ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్ జనరల్ మేనేజర్ మహేశ్వర్‌రెడ్డి, ఏరియా మేనేజర్ కిరణ్‌రెడ్డిలు బిక్షపతి కుటుంబ సభ్యులు నామినీ అయిన మెస్సు కోటయ్యకు అందజేశారు.

## మోటార్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :** ఆటో, మోటార్ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని తెలంగాణ ఆటో అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టీయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూరి మల్లికార్జునరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఇల్లెందు ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో జరిగిన సంఘం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. నిత్యం ప్రమాదాల నడుమ వాహనాలను నడిపే డ్రైవర్లకు సంక్షేమ బోర్డు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టీసీలో ఖాళీగా ఉన్న డ్రైవర్ పోస్టులను భర్తీ చేయాలని, ఇళ్లు లేని డ్రైవర్లకు ఇంటి స్థలాలు ఇచ్చి, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు మంజూరి చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం నిరవధిక సమ్మె చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులకు ఈ సందర్భంగా తాము సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామన్నారు. సంఘం జిల్లా అధ్యక్షుడు డి.మోహన్‌రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎస్‌కె యాకూబ్, పల్లి సుధాకర్, మోరే వెంకటేశ్వర్లు, ఎల్.రాజు, డి.నూనేశ్వరరావు, అంజయ్య పాల్గొన్నారు.

## నేడు ఇల్లెందులో విద్యుత్తుకు అంతరాయం

**ఇల్లెందు, ప్రభాతవార్త :** ఇల్లెందు పట్టణంలోని పలు ప్రాంతాల్లో మంగళవారం విద్యుత్తుకు అంతరాయం ఉంటుందని విద్యుత్తు శాఖ ఏఈ తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఇల్లెందు సబ్ స్టేషన్ నుంచి వచ్చే 11 కేవీ గవర్నమెంట్ హాస్పిటల్ ఫీడర్‌లో మరమ్మతు పనుల నిమిత్తం కరెంట్ ఆఫీస్ నుంచి ఆర్అండ్ఆర్ కాలనీ, జగదాంబ సెంటర్, లలిత కళామందిర్ ఏరియాల్లో విద్యుత్తు సరఫరా నిలిపి వేస్తారని, వినియోగదారులు గమనించి సహకరించాలని ఏఈ కోరారు.

## నేడు వేణుగోపాలస్వామి ఆలయ భూముల సర్వే

దమ్మపేటరూరల్,జులై 10 ప్రభాతవార్త : గత కొన్ని శతాబ్దాలుగా ఆక్రమణలో ఉన్న శ్రీ సంతాన వేణుగోపాల స్వామి ఆలయ భూములను నేడు మంగళవారం సర్వే చేయనున్నట్లు ఆలయకమిటీ చైర్మన్ పసుమర్తి వీరేశ్వరరావు, కోశాధికారి పసుమర్తి సత్యనారాయణ లు ఓ ప్రకటనలో తెలిపారు. ఇందుకుగాను దేవాదాయ శాఖ భద్రాద్రి జిల్లా రెవిన్యూ ఇనస్పెక్టర్, ఎండోమెంట్ అధికారులు, సర్వేయర్ సోమవారం నాటికే స్థానిక మండల కేంద్రానికి చేరుకున్నట్లు సమాచారం. ఉదయం రాగానే స్థానిక తహశీల్దార్ కార్యాలయానికి వెళ్ళి సంబందిత రికార్డులను పరిశీలించారు. అంఉకు సహకరించిన తహశీల్దార్ కు ఆలయకమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కాల్సా పట్టాదార్, తీన్సాల్ పట్టాదార్ ,రికార్డులను పరిశీలించి వాటిని సమగ్ర సర్వే ద్వారా వెలికితీసే ప్రయత్నం చేస్తున్నట్లు స్థానికులు చర్చించుకుంటున్నారు. ఐతే వేర్వేరు సర్వేనంబర్లలో 1ఎకరం లోపుగానే ఆక్రమణ దారులు ' తిలా పాపం- తలా పిరికెడు ' అన్న చందంగా భూములను ఆక్రమించుకున్నట్లు ఉందని రైతులు వాపోతున్నారు. ఎప్పటినుండో ఆలయభూములు కబ్జాలో ఉన్న సంగతి ఎందరికి తెలిసినా అధికారులు చొరవతీసుకోకుండా ఎవరూ ఏమి చేయలేరని రైతులు కొందరు నిరుత్సాహపడుతున్నారంటే, ఇంతకాలం వరకు కొందరు అధికారులకు ముడుపులు అందే ఉంటాయికదా అని స్థానికులు చర్చించుకుంటున్నారు. ఇవే గాక ఇదేకోవకు చెందిన మరెన్నో నిరుపేదల పట్టాభూములు కొందరి కంబంధ హస్తాలలో చిక్కుకు పోవడంతో ఆర్థికంగా బలహీనమైన నిరుపేదలు కష్ట నష్టాలు చవిచూస్తున్నారు. దేవుడు కళ్ళు తెరిస్తే ఎంతటి వారికైనా కనువిప్పుకలగక తప్పదని, అట్టి నిరుపేదల భూములను ఆక్రమించుకున్నవారెవరూ చరిత్రల్లో నిలవలేదని స్థానిక భాదితులు కొందరు రోదిస్తున్నారు. నేడు దేవాలయభూములు వెలికితీయడం కార్యక్రమంలో స్థానిక పెద్దలు, రైతులు, ప్రజా నేతలు తరలిరావాలని ,ఆలయభూములకు మద్దతు ఇవ్వాలని ఆలయకమిటీ కోరింది.




## నేడు పంచాయతీ గ్రామసభ వాయిదా

దమ్మపేటరూరల్,జులై 10 ప్రభాతవార్త : గ్రామపంచాయితీలో రెగ్యులర్‌గా ప్రతి రెండునెలలకొకసారి జరిగే గ్రామపంచాయితీ తీర్మానాల గ్రామసభ వాయిదా పడినట్లు పంచాయితీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. నాలుగు రోజులుగా కార్మికులుసమ్మెలో నిమగ్నమై ఉన్నందున గ్రామసభను వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. తదుపరి గ్రామసభను ఎప్పుడు నిర్వహించేదీ త్వరలోనే నోటిఫికేషన్ ద్వారా తెలియజేస్తామన్నారు.

## పంచాయతీ కార్మికుల సమ్మెకు కాంగ్రెస్ మద్దతు

అశ్వారావుపేట రూరల్, జూలై 10 ప్రభాతవార్త:



కార్మికులు నిర్వహించ తలపెట్టిన నిరవధిక సమ్మెకు కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు సంఘీభావం తెలిపారు. జీఓ 60 ప్రకారం వేతనాలు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం కార్మిక సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ కార్మికులకు అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అంకత మల్లిఖార్జునరావు, సుంకవల్లి వీరభద్రం, జేష్ఠ సత్యనారాయణ చౌదరి, సత్యవరపు తిరుమల, వేముల భారతి, పానుగంటి సత్యం, లక్ష్మణరావు, ఉదయ్, గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జెఎసి నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## పొదుపు సంఘాలను అడ్డుపెట్టుకొని విలేజ్ ఆర్గనైజర్ల దోపిడీలు

ముదిగొండ, జూలై 10, ప్రభాతవార్త : కమలాపురం గ్రామ పంచాయితీ అయ్యగారిపల్లి ఎస్సీ కాలనీ



కరుణమయుడు వీవోలో అక్రమాలు అవకతవకలు జరుగుతున్నా పట్టించుకొని ఎపీఎం, సీసీ, గత 7సంవత్సరాల నుండి వీవో అధ్యక్షురాలుగా ఒక్కళ్ళనే ఉంచారు. బ్యాంక్‌లో అప్పుతీసుకున్న సభ్యులకు డబ్బులు చెందలేదు. ఒకే గ్రూప్ సభ్యులకు రెండు బ్యాంకులలో అకౌంట్లు తీయించి ట్రాన్స్‌క్షన్స్ నడుపుతూన్నరు. గ్రామ దీపికను తెలియకుండా వీవో అద్యక్షురాలు లోన్లు ఇప్పిస్తున్నారు. వీవోకు సంబంధించిన వీవో అధ్యక్షురాలు దగ్గరనే ఉంచుకుంటున్నారు. ఇందిరా డైరీ గేదెల కొరకు 74మంది సభ్యుల దగ్గర రూ. 1150లు కట్టించి ఆ డబ్బులు ఎక్కడున్నాయో...? తెలియపరచడంలేదు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో తీర్మానం లేకుండా సుమారుగా రూ. 33వేలు వరకు వాడుకున్నారు. 2021 సంవత్సరంలో సీఐఎఫ్ పాత బకాయిలు కింద వోటీఎస్ వస్తే వీవోలో ఉన్న రూ. 30వేలు వసూల్లు చేసిన రూ. 40వేలు మొత్తం రూ. 70వేలు కట్టి అప్పు క్లోజ్ చేశారు. 3సంవత్సరాల తర్వాత పాత అప్పు మొత్తం కట్టాలని తీర్మానం చేయించడానికి సిద్దపడినారు. వీవో నుండి వచ్చే జీతం గ్రామ దీపికకు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారు. ఈ విషయాలన్నింటి మీద ఎపీఎం, సీసీలకి విన్నవించుకున్నా పరిష్కారం చేయ్యలేదు. పై విషయాలు అన్నింటిమీద విచారణ చేసి ఎపీఎం, సీసీ, వీవో అధ్యక్షురాలు పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కి డీఆర్డీఏ పీడికి సీఎల్పీ నేత మల్లు పీఎకి వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ దీపిక ప్రశాంతి , సంఘ సభ్యులు బొజ్జ ఉప్పలమ్మ, బొజ్జ పుల్లమ్మ, బొడ్డు సూరమ్మ, బొజ్జ రజినమ్మ, కుక్కల ప్రతిభ, సూరేపల్లి సిలువరత్నం వీరితో పాటు 60మంది సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## అంకంపాలెం ఆశ్రమ పాఠశాలలో సఖీ ప్రోగ్రామ్

దమ్మపేట, జూలై 10 ప్రభాతవార్త:



అంకంపాలెం ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో వాయిస్ 4 గర్ల్స్ - సఖీ ప్రొగ్రామ్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని సోమవారం జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరావు, ఎంపిపి సోయం ప్రసాద్‌లు ప్రారంభించి మాట్లాడుతూ నేటి సమాజంలోని అసమానతలు అంతరాలను అధిగమించాలని అన్నారు. అన్ని రంగాలలో స్త్రీలు ఆత్మవిశ్వాసంతో రాణించాలని, ఈ సఖీ ప్రోగ్రామ్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం టెన్త్ ఫలితాల్లో 100శాతం ఉత్తీర్ణత సాదించిన ఉపాధ్యాయులను సమావేశంలో సత్కరించారు. అదే విధంగా సందేశాత్మక పాటను పాడిన సారిక అనే విద్యార్థినికి జెడ్పీటిసి రూ.500ల బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం తోలెం వెంకటేశ్వర్లు, కోఆర్డినేటర్స్ రవళి, దీప్నా, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, వెంకట రమణ, అనూష, రామకృష్ణ, వీరభద్రం, రత్న, రవి పాల్గొన్నారు.

## మధ్యాహ్నభోజన కార్మికుల ధర్నా

అశ్వారావుపేట టౌన్, జూలై 10 ప్రభాతవార్త:



మధ్యాహ్నభోజన కార్మికుల పెండింగ్ బిల్లులు, వేతనాలు ఇతర సమస్యలు పరిష్కరించాలని మధ్యాహ్నభోజన కార్మికు లు సోమవారం ఎంఇఓ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. నాయకులు పిట్టల అర్జున్ మాట్లాడుతూ వంటకు పెట్టిన పెట్టుబడులు రాక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వంట కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇచ్చి విద్యార్థులకు మెనూ చార్జీలు రూ.25 పెంచాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. డిమాండ్‌ల సాధనలో భాగంగా 10,11,12 తేదీల్లో పాఠశాలల్లో వంట నిర్వహణ బంద్ చేస్తున్నట్లు తెలిపారు. కాగా కార్మికుల ధర్నాకు కాంగ్రెస్ నాయకులు జారె ఆదినారాయణ, యుటిఎఫ్ నాయకులు మడివి కృష్ణారావు, రాము, సుబ్బరావు మద్దతు తెలిపారు.

## పవన్‌పై అనుచిత వ్యాఖ్యలు తగవు

అశ్వారావుపేట రూరల్, జూలై 10 ప్రభాతవార్త: జనసేన పార్టీ చీఫ్ పవన్ కల్యాణ్ వ్యక్తిగత జీవితంకు సంబంధించి, ఆయన కుటుంబ సభ్యుల గురించి అనుచిత వ్యాఖ్యలు తగవని జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జి డేరంగుల రామచంద్రరావు పేర్కొన్నారు. సోమవారం అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ రాజేష్ కుమార్‌కు ఫిర్యాదు చేసినట్లు రామచంద్రరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో వినోద్ కుమార్, నాగబాబు, రామకృష్ణ, ఆనంద్ కుమార్, రాజేష్, సాయి తేజ, ప్రశాంత్, దుర్గా ప్రసాద్, నాగు, తదితరులు పాల్గొన్నారు.

## పాత పెన్షన్ సాధన సంకల్ప రధయాత్ర పోస్టర్ ఆవిష్కరణ

అశ్వారావుపేట రూరల్, జూలై 10 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలోని సిపిఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో జూలై 16న నిర్వహించ తలపెట్టిన పాత పెన్షన్ సాధన సంకల్ప రధయాత్రను సోమవారం ఆవిష్కరించారు. స్థానిక మండల విద్యావనరుల కేంద్రం ఆధ్వర్యంలో 16న జోగులాంబ గద్వాల్ జిల్లా అలంపూర్ నుండి ప్రారంభం కానున్న ఈ రధయాత్ర రాష్ట్రంలోని 33 జిల్లాల గుండా నిర్వహించడం జరుగుతుందని అన్నారు.

## ప్రహరీగోడకు నిధులు మంజూరు

ముదిగొండ, జూలై 10, ప్రభాతవార్త : వనంవారి కృష్ణాపురం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహరీ గొడ నిర్మాణ మరమ్మత్తులకి జడ్పీ నిధుల నుండి రూ. 5లక్షలు మంజూరు చేసిన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజుకి సొసైటీ చైర్మన్ తుఫాకుల యలగొండ స్వామి, సర్పంచ్ తుపాకుల రమాదేవి, గ్రామ నాయకులు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థినిలు అన్నిరంగాలలో ముందుండాలి



దమ్మపేటరూరల్,జులై 10 ప్రభాతవార్త : బాలికలు విద్యాభ్యాసంలోనే కాకుండా మిగిలిన అన్నిరంగాలలో ముందంజలో ఉండాలని దమ్మపేట జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు ఆకాంక్షించారు. సోమవారం స్థానిక మండల పరిదిలోని అంకంపాలెం బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో జరిగిన 'వాయిస్ ఫర్ గర్ల్స్ ' కార్యక్రమాన్ని జడ్పిటిసి ప్రారంభించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు ఆద్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జడ్పిటిసి ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలికలతో మాట్లాడుతూ నేటి పరిస్థితితుల్లో బాలికలు అసమానతలను తొలగించుకోవడానికి అన్నివిధాలుగా ముందుండాలి అన్నారు. గిరిజన సంక్షేమ శాఖ వారిచే నిర్వహించబడుచున్న ఈ కార్యక్రమంలో బాలికలకు ఆత్మవిశ్వాసం పెంపొందేలా శిక్షణ ఇస్తారన్నారు. దీనితో పాటుగా సఖి కార్యక్రమాన్ని యంపిపి సోయం ప్రసాద్ ప్రారంభించారు. ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న సంక్షేమ పదకాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు, బాలికలు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కో ఆర్డినేటర్ రవళి, దీప్నా, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, వెంకటరమణ, అనూష, రామకృష్ణ, వీరభద్రం, రత్న, రవి, తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగం వల్లే రెండు సార్లు ఎమ్మెల్యే అయ్యా



దమ్మపేట ఏజెన్సీ, జూలై 10, ప్రభాతవార్త: డా. బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్ల రెండు సార్లు ఎమ్మెల్యే అయ్యానని మాజీ ఎమ్మెల్యే, టీసీసీసీ ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మొద్దులగూడెంలో పర్యటించారు. ఆ గ్రామంలో ఏర్పాటు చేస్తున్నటువంటి డా. బీఆర్ఎస్ అంబేద్కర్ విగ్రహానికి రూ. 10 వేలు విరాళాన్ని అందించారు. దళితులు అంటే కేసీఆర్‌కు ఇష్టముండదని, రైతు బంధులో అవినీతి జరిగిందని స్వయంగా ముఖ్యమంత్రి చెప్పారన్నారు. ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావుపై అవీనితి ఆరోపణలు వెల్లడవుతున్నాయని అన్నారు. ఈ సారి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని అన్నారు. రైతులు పొందిన రూ. లక్ష రుణమాఫీ చేస్తామని చెప్పి చేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతులకు రూ. 2 లక్షలు రుణ మాఫీచేస్తామని అన్నారు. గ్యాస్ సిలిండర్‌ను రూ. 500 లకే అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పానుగంటి సత్యం, అత్తులూరి వెంకట రామారావు, పెరమాళ్ల కృష్ణ, గట్ల సర్వేశ్వరరావు, చినశెట్టి చిట్టిబాబు, మురహరి రాంబాబు, పానుగంటి రాంబాబు, పగడాల కృష్ణ, దొడ్డా భాస్కరరావు, వాడపల్లి యేసు, కందుల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల సమ్మెకు టీడీపీ మద్దతు

దమ్మపేట ఏజెన్సీ, జూలై 10, ప్రభాతవార్త: దమ్మపేట మండల పంచాయతీ కార్మికులు గత నాలుగు రోజులుగా చేస్తున్నటువంటి సమ్మెకు తెలుగుదేశం పార్టీ అశ్వారావుపేట నియోజకవర్గ నాయకులు స్వామి దొర మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సిబ్బంది కార్మికులకు కనీస వేతనం రూ. 19 వేలు చెల్లించాలని, పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట, దమ్మపేట తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఎండి. వలీపాషా, నార్లపాటి శ్రీనివాసరావు, గడ్డిపాటి సత్యం తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు పెంచాలి



వైరా,జులై10,ప్రభాతవార్త: గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచాలని, ఇతర చట్టబద్ధ హక్కులు, సౌకర్యాలు కల్పించాలని ఐఎఫ్‌టియు ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు డి.శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మికుల నిరవధిక సమ్మెమలో భాగంగా సోమవారం వైరా లో ఏ్ దీక్ష శిబిరాన్ని వారు సందర్శించి మాట్లాడుతూ గ్రామపంచాయతీ కారినమకుల సమ్మెకు అన్ని వర్గాల ప్రజలు తమ మద్దతుని తెలియజేసి సహకరించాలని కోరారు. కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని విధి నిర్వహణలో ప్రమాదం జరిగి మరణించిన సిబ్బంది కుటుంబానికి రూ.10లక్షల నష్టపరిహారం ప్రభుత్వం ఇవ్వాలని, ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. షేక్ లాల్‌మియా మాట్లాడుతూ పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా గ్రామపంచాయతీ కార్మికుల యొక్క జీతాలను పెంచాలని, ప్రమాదభీమాని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## రైతు రుణమాఫి పథకాన్ని అమలు చేయాలి




వైరా,జులై10,ప్రభాతవార్త: ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించిన లక్ష రూపాయల రైతు రుణమాఫి పథకాన్ని అమలు చేయాలని నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందించాలని తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన చేపట్టారు. నిరసన కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ఎన్నికల మేనిఫెస్టోలో రైతు రునమాఫి పథకాన్ని ప్రకటించి ఐదు సంవత్సరాలు గడుస్తునానన అవి నేటికి అమలు కాలేదని విమర్శించారు. బ్యాంకుల్లో రైతులు తీసుకున్న రుణాలు వడ్డీలు పెరిగి రైతులు ఆర్థికంగా దెబ్బతిన్నారని, ప్రభుత్వం ప్రకటించిన రైతు రుణమాఫిని వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రకటించిన లక్ష రూపాయలు రుణమాఫిని వెంటనే అమలు చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతుల ధరణి సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నిరుపేదలకు ఇళ్ళ స్థలాలు సంక్షేమ పథకాలు ఇస్తామని చెప్పి ప్రకటనలకే పరిమితమయ్యారని, వాటిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు, రైతులు, నిరుపేదలకు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించ కుంటే సమ్మె ఉధృతం



బేకులపల్లి, ప్రభాతవార్త: గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకపోతే సమ్మె ఉధృతం చేస్తామని జిల్లా కాంగ్రెస్ నాయకులు దళ్‌సింగ్ నాయక్ అన్నారు. ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో గ్రామపంచాయతీ వర్కర్స్ చేపట్టిన సమ్మె శిబిరాన్ని సందర్శించి మాట్లాడారు. 9 నెలల క్రితం రాష్ట్రంలో అన్ని రంగాల కార్మికులకు పీఆర్సీ ని వర్తింప జేసిన ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులను విస్మరించిందని, ఇది కార్మికుల కష్టాన్ని కాలరాయడమే అన్నారు.. కేవలం రూ. వెయ్యి వేతనం పెంచి చేతులు దులుపుకోవడం సరికాదని 30శాతం పీఆర్సీని అమలు చేసి కనీస వేతనం 26 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికుల డిమాండ్‌లను పరిగణలోకి తీసుకొని వాటిని అమలు చేయాలని అన్నారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సమ్మె ఉధృతం చేస్తామని, రానున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామపంచాయతీ కార్మికులకు సముచిత స్థానం కల్పిస్తామని అన్నారు.

## పందుల నివారణకు చర్యలు తీసుకోవాలని వినతి



కారేపల్లి, ప్రభాతవార్త, జూలై 10 కారేపల్లిలో ఇటీవల కాలంలో పందుల సంచారం అదికం కావటంతో అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని పందుల నివారణకు చర్యలు తీసుకోవాలని కోరుతూ పలువురు గ్రామస్తులు ఎంపిడివో చంద్రశేఖర్, ఎంఆర్ఓ శ్రీనివాసరావు, ఎస్ఐ పి రామారావులకు వినతిపత్రాలను అందజేసారు. గ్రామానికి చెందిన వెంద్రు కోటయ్య అనే వ్యక్తి పందులను పెంచుతున్నారని అవి ఇళ్లల్లోనే తిరుగుతూ ముత్యాలమ్మ గుడి, వెంకటేశ్వరరావు ఆలయం, అంగన్వాడీ కేంద్రంతో పాటు ప్రాథమిక పాఠశాల ప్రాంతాలలో సంచరిస్తుండటంతో పలువురు అనేక వ్యాధులకు గురౌతున్నారని గ్రామస్తులు తెలిపారు. అధికారులు ఈ విషయమై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తలారి దేవప్రకాష్, పి యుగందర్ సోమందుల నాగరాజు, నాగేశ్వరరావు, ఎం నర్సయ్య, వి సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## పోడు రైతులందరికీ పట్టాలివ్వాలి



కారేపల్లి, ప్రభాతవార్త, జూలై 10 గత కొన్ని సంవత్సరాలుగా పోడు కొట్టుకుని జీవనం కొనసాగిస్తున్న అందరు రైతులకు పట్టాలివ్వాలని కోరుతూ సోమవారం భద్రాచలం ఐటిడిఎ కార్యాలయంలో పివోకు మండల కాంగ్రెస్‌నేత దారావత్ భద్రునాయక్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాటా ్డుతూ సింగరేణి మండల పరిదిలోని పోలంపల్లి, పేరుపల్లి, బాజుమల్లాయిగూడెం, చీమలపాడు, రేలకాయలపల్లి, పాటిమీది గుంపు, బోటి తండా, మాణిక్యారం, కారేపల్లి, గేటు రేలకాయలపల్లి గ్రామాల్లో పేద గిరిజనులు, గిరిజనేతరులు పోడు సాగుచేసుకుంటున్న వారందరికీ పట్టాలు మంజూరి కాకపోవడంతో తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సూరపాక స్వామి, మాలోతు బావ్‌సింగ్, మూడు నరేష్, దేవా, బానోతు సురేష్, సుజాత, వెంకటలక్ష్మీ, అనంతమ్మ, సరోజ, రాధ, మోహన్ తదితరులు పాల్గొన్నారు

## డిమాండ్లు పరిష్కరించి సమ్మెను విరమింపచేయాలి



కారేపల్లి, ప్రభాతవార్త, జూలై 10 గ్రామ పంచాయతీ సిబ్బంది డిమాండ ్లను పరిష్కరించి సమ్మెను విరమింపచేయాలని ఇప్టు రాష్ట్ర ఉపాధ్యక్షులు జె సీతారామయ్య అన్నారు కారేపల్లిలో 5 రోజులుగా జరుగుతున్న సమ్మెలో సోమవారం పంచాయతీ కార్మికుల ధర్నాలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు తెచ్చిన అవార్డులను తమ ఘనతగా చెప్పుకుంటున్న ప్రభుత్వం కార్మిక కుటుంబాలను ఆకలి పస్తులతో ఎండబెతుందని చెప్పారు వర్షాకాలం ప్రారంభమైన సందర్భంలో ప్రజల ఇబ్బందులను గమనించి త్వరగా పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో గుగులోతు తేజ్యా, దారావత్ సక్రు, రావుల నాగేశ్వరరావు, సత్తిరెడి ్డ, పాపారావు, పంచాయతీ కార్మికులు బూక్యా నందా, హరిదాసు, ఈసం మనోజ్, రాజు తదితరులు పాల్గొన్నారు.




## పంచాయతి సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి



కారేపల్లి, ప్రభాతవార్త, జూలై 10 గ్రామ పంచాయతీలలో పారిశుద్యం ఇతర పనులు నిర్వహిస్తూ తెలంగాణ రాష్ట్రంకు చెందిన వలు పంచాయతీలకు అవార్డులు వచ్చిన క్రమంలో సిబ్బంది సమస్యలను కూడా దృష్టిలో ఉంచుకుని నా ్యయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని గిరిజన సంఘం జిలా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం, కొండబోయిన నాగేశ్వరరావు, శోభన్‌నాయక్‌లు అన్నారు. పంచాయతీ సిబ్బంది చేస్తున్న నిరవధిక సమె ్మ సోమవారంకు 5వ రోజుకు చేరుకోవడంతో నాయకులు సంఘీబావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలనే నెరవేర్చాలని కనీస వేతనం 11వ పిఆర్‌సికి అనుగుణంగా రూ. 19500లు నిర్ణయించాలని పంచాయతీ కార్మికులు డిమాండ్ చేస్తున్నారని అన్నారు పంచాయతీలలో అధిక సమయంలో పనులు చేయిస్తూ కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా అదనవు పనిబారాన్ని మోస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలన్నారు. ఎన్నో సంవత్సరాలుగా వంచాయతీలలో పారిశుధ్యం ఇతర పనులు నిర్వహిస్తున్న కార్మికులకు కనీస వేతన చట్టాలను అమలుచేయాలని డిమాండ్‌చేసారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి నరే ంద్ర, రాంకోటి నాయక్, వజ్జా రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## బోరు పనులు ప్రారంభం



కారేపల్లి, ప్రభాతవార్త, జూలై 10 వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్ చొరవతో బాగ్యనగర్‌తండాలో 8,9, 11 వార్డులలో నీటి సమస్యను పరిష్కరించే క్రమంలో సోమవారం నూతన బోరు ఏర్పాటు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు పెదబోయిన ఉమాశంకర్, ప్రదానకార్యదర్శి ఇస్లావత బన్సీలాల్‌లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గ్రామ పంచాయతీల అభివృద్ధికి ముఖ్యమంత్రి కెసిఆర్ లక్షలాది రూపాయల నిదులు మంజూరి చేస్తూ పనులు పూర్తిచేస్తున్నట్లు చెప్పారు గత ప్రభుత్వాలతో పోల్చుకుంటే నేడు పంచాయతీలలో వైకుంఠధామం, పల్లె ప్రకృతి వనం, హరితహారం, సైడ్ డ్రైన్లు, సిసి రహదారులు పూర్తి అయినట్లు చెప్పారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఆయా గ్రామాల సర్పంచ్‌లు గ్రామ కార్యదర్శులు తీసుకుంటున్న చర్యల ఫలితంగా నేడు ప్రజలు ఆరోగ్యవంతంగా ఉంటున్నారన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేస్తున్నామని 3వ సారి తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని దీమా వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇస్లావత్ సుజాత బన్సీలాల్, ఉప సర్పంచ్ గుగులోతు జానకి రాంకిషన్, మీడియా కన్వీనర్ బూక్యా రాంకిషోర్‌నాయక్, మండల యూత్ ఉపాధ్యక్షులు గుగులోతు హరు, దళ్‌సింగ్, నగేష్ తదితరులు పాల్గొన్నారు

## భద్రాచలం బయలుదేరిన రైతులు

బేకులపల్లి,ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన పోడు భూముల పట్టాలకు సంబంధించి కొంత మంది రైతులకు పట్టాలు రాకపోవడంతో బేతంపూడి సొసైటి అద్యక్షుడు లక్కినేని సురేందర్‌రావు ఆధ్వర్యంలో రైతులు భద్రాచలం ఐటీడీఏకు వెళ్లుతున్నట్లు సోమవారం తెలిపారు.

## భోజన పథకం ఏర్పాటు చేయటం అభినందనీయం



**తల్లాడ, జూలై 10, ప్రభాతవార్త**

మధ్యాహ్న భోజన పథకం ఏర్పాటు చేయటం అభినందనీయం అని తల్లాడ ఎంపిడిఓ బి. రవీంద్రారెడ్డి అన్నారు. అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ సాధనా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం తల్లాడ మండల హెడ్ క్వార్టర్‌లో ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజన పథకాన్ని ఎంపిడిఓ బి.రవీంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. మధ్యాహ్న భోజన పథకం ద్వారా దూర గ్రామాల ప్రజలు ఎంతో మంది ఆకలి తీర్చుకుంటున్నారని ఈ సందర్భంగా కమిటీ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మోదుగు ఆశీర్వాదం, ఉపాధ్యక్షులు, మాజీ ఎంపిపి రాము, ఆత్మ డైరెక్టర్, తల్లాడ సహాయ కార్యదర్శి బోనాసి శ్రీనివాసరావు, అద్దంకి ప్రసాద్, కాంపాటి రవి, నారాయణపురం పాస్టర్ ఎస్. ఇశ్రాయేలు, పంచాయితీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు. త్వరగా అంబేద్కర్ భవన్ పూర్తి చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యేతో చర్చించాలని తీర్మానించారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల నిరసన



**కల్లూరు, జూలై 10, ప్రభాతవార్త**

కల్లూరు మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వడ్డిస్తున్న ఏజెన్సీ కార్మికులు బిల్లులు, వేతనాల కోసం ప్రభుత్వం ఇబ్బందుల పెడుతుందని వేతనాలు, బిల్లులు వెంటనే చెల్లించాలని కోరుతూ పాఠశాలలో నల్లరిబ్బన్లతో నిరసన కార్యక్రమాన్ని చేపట్టి భోజనాన్ని వడ్డించారు. గత ఎనిమిది నెలలుగా బిల్లులు, వేతనాలు, కోడిగుడ్లు, బిల్లులు మండలంలో రూ. 52 లక్షలకు పైగా ఏజెన్సీ కార్మికులు బకాయిలు ఉన్నాయని వాటిని వెంటనే చెల్లించాలని కోరుతూ సోమవారం పాఠశాలలో నిరసన కార్యక్రమం చేపట్టారు. రోజు వారి కార్యక్రమాలతో ఆందోళనలు ఉధృతం చేస్తామని ఏఐటియూసి జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు, మండల నాయకులు సత్యవతి, అప్పరభి, అలివేలు, జ్యోతి, అప్పలమ్మలు తెలిపారు.

## సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో పెరిగిన కంప్యూటర్ సీట్స్

**సత్తుపల్లి, జూలై 10, ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పెంచిన ఇంజనీరింగ్ సీట్లలో సత్తుపల్లి మండలం, ఇంజనీరింగ్ కళాశాలలో కూడా అందుబాటులోకి వచ్చినట్లు కళాశాల డైరెక్టర్ చెన్నుపాటి విజయ్ కుమార్ సోమవారం పత్రికలకు వివరించారు. కళాశాలలో ఉన్న సీట్ల వివరాలు .... కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ 120 సీట్లు (సీఎస్ఇ) , ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అండ్ డేటా సైన్స్ 60 సీట్లు (ఏఐ అండ్ డిఎస్), కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ ( ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అ ండ్ మిషన్ లెర్నింగ్ (60) సీట్లు, ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్ (ఇసిఇ) 60 సీట్లు, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ (ఇఇఇ) 30 సీట్లు, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో (మెకానికల్) 30సీట్లు మొత్తం 360 సీట్లు అందుబాటులో ఉన్నాయని, డైరెక్టర్ విజయ్ కుమార్ తెలిపారు. ఎంసెట్ 23వ కౌన్సిలింగ్ ద్వారా మరియు మేనేజ్మెంట్‌లో సీట్లు ఉన్నాయన్నారు.

## సింగరేణిలో ఎన్నికలు నిర్వహించండి

**సత్తుపల్లి, జూలై 10, ప్రభాతవార్త:**

సిగరేణి వ్యాప్తంగా ఉన్నటువంటి గనులలో ఎన్నికలు నిర్వహించాలని ఏఐటీయూసి నాయకులు ఎం. రమేష్ మరియు కేజీఎం ఏరియా బ్రాంచ్ కార్యదర్శి జి. వీరరస్వామిలు అన్నారు. కిష్టారం ఓసీ నందు ఫిట్ సెక్రటరీ కిషోర్ ఆధ్వర్యంలో సోమవారం గేట్ మీటింగ్ నిర్వించారు. 11 వేజ్ బోర్డు కార్మికులు వివరించారు. సింగరేణి సంస్థపై యాజమాన్యం మరియు ప్రభుత్వం అవలంభిస్తున్న దోరణిని ఎండగడుతూ వెంటనే ఎన్నికలు నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. రాబోయే రోజులలో కార్మికులు ఎదుర్కొబోయే సమస్యలపై వివరిస్తూ ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ఏఐటియూసి సిద్దంగా ఉందన్నారు. 10 సంవత్సరాల నుండి సింగరేణిలో అధికారంలో టీబీజీకేఎస్, ప్రభుత్వం ఆర్దిక పరంగా సంస్థను ఏ రకంగా నాశనం చేస్తున్నారో కార్మికులకు వివరిం చారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను తక్షణం పరిష్కరించాలి



**పెనుబల్లి, జూలై 10, ప్రభాతవార్త**

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను తక్షణం పరిష్కరించాలని సిఐటియు ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు చలమాల విఠల్‌రావు డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజ కార్మికులు సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం మధ్యాహ్న భోజన కార్మికులతో ధర్నా, ప్రదర్శన అనంతరం తహశీల్దార్ రమాదేవికి వినతపత్రం సమర్పించారు. మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాన్ని తక్షణమే పెంచాలని ఈ నెల 10, 11, 12 తేదీల్లో చేపట్టిన టోకెన్ సమ్మెలో భాగంగా ధర్నా నిర్వహించినట్లు తెలిపారు. 18 నెలల నుండి రూ. 2 వేలు వేతనం పెంచిన వాటిని రక్షణ ఇవ్వాలని, కోడిగుడ్ల రేటును బడ్జెట్లో నిధులు కేటాయించాలని, నేటి వరకు పెండింగ్‌లో ఉన్న బిల్లులను ఇవ్వాలని, ఏరియర్స్ ను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ధనలక్ష్మి, ఎస్‌కె. ఖాసిం బి, రాధా, లక్ష్మి, ధనమ్మ, ఉమాకుమారి, కృష్ణవేణి, దుర్గ, నాగేశ్వరరావు, నీలమ్మ, గద్దం రాణి, చాగ లక్ష్మి, గద్దం అన్నపూర్ణ,అలివేలు పాల్గొన్నారు.

## ఆరోపణలన్నీ అవాస్తవాలే

- చెన్నూరు ఎర్రచెరువు అధ్యక్షులు కందుల రామోజీరావు వెల్లడి



**కల్లూరు, జూలై 10, ప్రభాతవార్త**

మండల పరిధిలోని చెన్నూరు గ్రామంలో ఎర్రచెరువు సొసైటీలో ఇద్దరు, ముగ్గురు సభ్యులు సొసైటీలో ఉన్న అధ్యక్షులు కందుల రామోజి ఇతనితో పాటు ఉన్న సభ్యులు అందరిని తప్పుదోవ పట్టిద్దామని ఈ ఇద్దరు, ముగ్గురు సభ్యులు వేరే విధంగా రాజకీయం చేసి ఇట్టి అధ్యక్షులను, సభ్యులు అందరిని తప్పుదోవ పట్టివ్వడం హాస్యాస్పదమని రామోజీ మీడియాతో అన్నారు. అందులో భాగంగా అధికార పార్టీ నేతను ఇట్టి విషయంలో దింపి వారి ఇష్టానుసారంగా మాట్లాడటం కరెక్ట్ కాదని రామోజి తెలిపారు. మేము చేపల సొసైటి నుండి అట్టి నాయకునికి సొసైటి నుండి పైసలు ఇచ్చారనడం బాధాకరం అని అన్నారు. ఈ సొసైటి అధ్యక్షులుగా 1991లో నన్ను అధ్యక్షులుగా వారు ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ చెన్నూరు ఎర్రచెరువు సొసైటి నుండి అధికార పార్టీ నాయకునికి 4 లక్షల 50 వేల రూపాయలు ఇచ్చాననడం బాధాకరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కోలా కృష్ణయ్య, రాజేష్, పెనుగొండ వేలాద్రి, సొసైటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన ఎంపిపి బీరవల్లి రఘు



**కల్లూరు, జూలై 10, ప్రభాతవార్త**

నేషనల్ ఫిష్ ఫార్మర్స్ డే సందర్భంగా సోమవారం కల్లూరు ఎంపిపి బీరవల్లి రఘు కలెక్టర్ విపి. గౌతమ్‌ను మత్స్య రైతులతో కలిసి శాలువాతో సత్కరించారు. కలిసిన వారిలో జిల్లా ఫిషరీస్ ఆఫీసర్ ఆంజనేయులు, కెవికె. పాలేరు సైంటిస్ట్ శ్యాం ప్రసాద్, మత్స్య రైతులు ఉన్నారు. నేషనల్ ఫిష్ ఫార్మర్స్ డే సందర్భంగా సమావేశం ఏర్పాటు చేశారు.






## రైతులపై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్న ప్రభుత్వాలు




**తల్లాడ, జూలై 10, ప్రభాతవార్త**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులపై సవతి తల్లి ప్రేమను చూపిస్తున్నాయని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ అన్నారు. తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు కళ్యాణపు కృష్ణయ్య అధ్యక్షతన జరిగిన ధర్నాలో మాదినేని రమేష్ మాట్లాడుతూ ఎన్నికల ముందు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన లక్ష రూపాయల ఋణమాఫీను ఇవ్వాలని, ధరణి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వెంటనే రైతాంగ సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాతా భాస్కరరావు, జిల్లా నాయకుల శీలం సత్యనారాయణరెడ్డి, శీలం ఫకీరమ్మ, నల్లమోతు మోహన్‌రావు, అయినాల రామలింగేశ్వరరావు, పులి వెంకట నర్సయ్య, పేరసాని వెంకటయ్య, గండమాల ఆనందరావు, ఐలూరు కోటి రెడ్డి, ఐలూరి సత్యనారాయణరెడ్డి, మన్నేపల్లి అర్జున్‌రావు పాల్గొన్నారు.

## ఎన్టీనగర్ కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించండి



**తల్లాడ, జూలై 10, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన తల్లాడకు కూతంత దూరంలో ఉన్న ఆవాస ప్రాంతమైన ఎన్టీఆర్ నగర్ కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ సోమవారం స్థానిక ఎంపిడిఓ బి. రవీంద్రారెడ్డికి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం సిపిఐ ఎంఎల్ ప్రజాపంథ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్‌కె. లాల్‌మియా మాట్లాడుతూ కాలనీలో మౌలిక సదుపాయాలైన త్రాగునీరు, కరెంట్ తదితర సమస్యలు లేక కాలనీ వాసులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం, ఉన్నతాధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. వర్షాకాలం ప్రారంభం కావడంతో వర్షపు నీరు నిల్వ ఉండి దోమలు ప్రబలి విషజ్వరాలు వ్యాప్తి చెందే అవకాశం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఎన్టీఆర్ నగర్ కాలనీలో మౌలిక సమస్యలను పరిష్కరించాలని అధికారులను డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజా ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాపంథ తల్లాడ, ఏన్కూరు సంయుక్త మండల కార్యదర్శి కొండే వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి డి. శ్రీనివాసరావు, ఎన్టీఆర్ నగర కాలనీ వాసులు పాల్గొన్నారు.

## కార్మికుల సమ్మెకు మట్టా మద్దతు

**కల్లూరు, జూలై 10, ప్రభాతవార్త**

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్, సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు డాక్టర్ మట్టా రాగమయిలు కల్లూరు మేజర్ గ్రామపంచాయితీలోని కార్మికులను కలుసుకుని సమ్మెకు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా మట్టా దయానంద్ మాట్లాడుతూ పంచాయితీ కార్మికులు కరోనా సమయంలో ప్రజలకు ఎన్నో సేవలు చేశారని గుర్తు చేశారు. కార్మికుల సమస్యలను సిఎల్పి నేత, కాంగ్రెస్ నాయకులు మల్లు భట్టి విక్రమార్క, కేంద్ర మాజీ మంత్రి రేణుకచౌదరి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డికి వివరిస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పంచాయితీ కార్మికులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తాం

*నేలకొండపల్లి, జూలై 10 ప్రభాతవార్త:*

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రైతు సంఘం మండల కమిటి, మండల సిపిఎం కమిటి సంయుక్త ఆధ్వర్యంలో రైతులు, సిపిఎం శ్రేణులు సోమవారం నేలకొండపలి ్ల లోని మండల తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా ఆంధోళన నిర్వహించారు. అంతకు ముందు స్ధానిక రావెళ్ళ భవన్ నుంచి వారు నినాధాలు చేస్తూ మండల తహసీల్దార్ కార్యాలయం వరకు భారీ ప్రదర్శన జరిపారు. ఈ సందర్భంగా జరిగిన ధర్నాను ఉద్దేశించి తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకుడు, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బండి రమేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్ రైతు రుణమాఫీ పేరిట రైతులను మోసం చేసాడని ఆయన విమర్శించారు. ఏళ్ళు గడుస్తున్నా సిఎం కేసిఆర్ రైతు రుణమాఫీ ఊసే ఎత్తటం లేదని ఆయన ఆరోపించారు. రైతాంగ సమస్యల పై ప్రభుత్వం స్పందించకపోతే రాబోయే కాలంలో రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదని ఆయన చెప్పారు.



అకాల వర్షాల వలన పంట నష్టపోయిన రైతులకు నేటి వరకు పంట నష్టం చెల్లించలేదని ఆయన అన్నారు. ధాన్యం కొనుగోలు బిల్లులు చెల్లించలేదని ఆయన చెప్పారు. నేలకొండపల్లి మండలంలోని రైతుల పంట పొలాల మీదుగా ఏర్పాటు చేయనున్న డోర్నకల్ టూ మిర్యాలగూడ రైల్వేలైన్‌ను వలన రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని ఆయన అన్నారు. ఈ రైల్వేలైన్ అలైన్‌మెంట్‌కు ప్రత్యామ్నాయ

మార్గాలను అన్వేషించాలని, లేనియెడల బయట మార్కెట్ విలువకు ఐదు రెట్లు అదనంగా పరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేసారు. మధుకాన్ షుగర్స్ యాజమాన్యం చెరకు బిల్లులను వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేసారు. రైతాంగ సమస్యలు పరిష్కారం చేయని పక్షంలో రానున్న రోజులలో పెద్దఎత్తున పోరాటాలు ఉధృతం చేస్తామని ఆయన చెప్పారు. అనంతరం స్ధానిక మండల తహసీల్దార్ దార ప్రసాదుకు వారు వినతిపత్రంను అందచేసారు. అలాగే, రైల్వేలైన్‌కు తమ పంట భూములను ఇచ్చేదిలేదని, ప్రత్యామ్నాయ మార్గాలను చూసుకోవాలని భాదిత రైతులు పేర్కొంటూ మండల తహసీల్దార్‌కు వినతిపత్రంను అందచేసారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకుడు వై.విక్రమ్, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, రచ్చ నర్సింహారావు, మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, మండల సిపిఎం నాయకులు ఏటుకూరి రామారావు, భూక్య కృష్ణ, దుగ్గి వెంకటేశ్వర్లు, మందడపు మురళీకృష్ణ, కట్టెకోల వెంకన్న, సిరికొండ ఉమామహేశ్వరి, బెల్లం లక్ష్మి, ఇంటూరి అశోక్, మారుతి కొండలరావు, డేగల వెంకటేశ్వరరావు, ఎడ్ల తిరపతిరావు, పెద్దిరాజు నర్సయ్య, కేవి చారీ, దండా సూర్యనారాయణ, భాస్కర్, కూరపాటి ప్రసాదు, నూతన రైల్వేలైన్ బాధిత రైతులు వట్టికూటి కోటేశ్వరరావు, గడిపూడి పద్మ, హరిబాబు, అనంతు భాగ్యమ్మ, కట్టెకోల నరసయ్య, అనంతు రవి పాల్గొన్నారు.

## సమ్మెలో సిబ్బంది...పారిశుద్ధ్య పనుల్లో లక్ష్మణరావు



*కామేపల్లి, జూలై 10 ప్రభాతవార్త:*

కామేపల్లి గ్రామ పంచాయతీ సిబ్బంది తమ సమస్యల పరిష్కారం కోరుతూ ఎంపిడివో కార్యాలయం ఎదుట గత ఐదు రోజులుగా నిరవధికంగా సమ్మె నిర్వహిస్తున్నారు.దీంతో చెత్తను సేకరించే వారు లేక ఇళ్లలో వ్యర్థాలు పేరుకపోవడంతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతుండటంతో సర్పంచ్ అజ్మీర అర్జున్,వార్డు సభ్యులు,పంచాయతీ రెండవ సంతకం దారుడు రాయల లక్ష్మణరావు సమస్యను పరిష్కరించేందుకు సోమవారం నడుం బిగించారు.రాయల లక్ష్మణరావు తానే స్వయంగా ట్రాక్టర్ నడుపుతూ ఇంటింటికి తిరిగి చెత్తను సేకరించి డంపింగ్ యార్డుకు తరలించారు.గ్రామస్తులు ఆయన సేవలపై హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ అర్జున్,లక్ష్మణరావు మాట్లాడుతూ పంచాయతీ కార్మికులు సమ్మెలో ఉన్నందున ప్రజలు ఇబ్బంది పడకూడదనే ఉద్ధేశంతోనే చెత్తను సేకరించిన్నట్లు ప్రభాతవార్తకు తెలిపారు.

## యధాతధంగా బుధవారం పండితాపురం పశువుల సంత

*కామేపల్లి, జూలై 10 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం కొమ్మినేపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని పండితాపురం శ్రీకృష్ణ ప్రసాద్ పశువుల సంతను బుధవారం యధాతధంగా నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి గుగులోత్ నెహ్రు సోమవారం తెలిపారు.ఈ విషయంను అమ్మకం దారులు,కొనుగోలు దారులు గమనించాలని ఆయన కోరారు.సంత సజావుగా జరిగేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు.

## ముచ్చర్ల లో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

*కామేపల్లి, జూలై 10 ప్రభాతవార్త:*



కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామ పంచాయితీలో పారిశుద్ధ్య కార్యక్రమాలను సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వ హించారు.ఈ సందర్భంగా రహదారుల వెంట మురుగు కాలువలలో పూడికతీత, స్ధానిక నర్సరీలో పిచ్చి మొక్కల తొలగింపు పనులను చేపట్టారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి బి.రవికుమార్ పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలను పరిష్కరించాలి:దండి



*ఖమ్మం (రూరల్), జూలై 10, ప్రభాతవార్త :*

గ్రామ పంచాయితీ కార్మికుల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెద్దతండాలోని జలగం నగర్‌లో కార్మికులు నిర్వహిస్తున్న సమ్మెకు సీపీఐ తరపున సంఘీభావం తెలిపారు. ప్రభుత్వం తక్షణమే చొరవ తీసుకొని విరమింప చేసేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.గ్రామాలను అద్దంలా తీర్చిదిద్ది ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతుంటే ప్రభుత్వం వివక్ష చూపడం సరికాదన్నారు. సమస్యలను పరిష్కరించుకుంటే సీపీఐ పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ౦ చెరుకుపల్లి భాస్కర్, పుచ్చకాయల సుధాకర్, సర్పంచ్ బండి ఉపేందర్, దండి రంగారావు, బట్టబాబు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారమే లక్ష్యంగా ప్రచారం

*తిరుమలాయపాలెం, జూలై 10, ప్రభాతవార్త :*



రాష్ట్ర కాంగ్రెష్ నాయకురాలు రామసహాయం మాధవిరెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక అమలు చేయ్యబోయే సంక్షేమ పథకాలను రైతు డిక్లరేషన్ యూత్ డిక్లరేషన్‌లోని అంశాలను గడప గడపకు తెలియచేయ్యటం కొరకు గుడ్ మార్నింగ్ పాలేరు అనే కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండలంలోని కొక్కిరేణి స్టేజీ, మండల కేంద్రాలలో నిర్వహించారు. రాబోయే ఎన్నికలలో హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని అధికారం లోకి తేవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గోళ్ళ లింగయ్య, నీరుడు లాజర్, సయ్యద్ మదార్, రావూరి ఏకయ్య,చామకూరి శ్రీనివాసరావు, షేక్ ఖాదర్, నిజాం, దారావత్ నాన్య, శ్రీను, నాగేశ్వరరావు, మేకల సత్యనారాయణ, చామకూరి నర్సయ్య, టెంకటి నాగేశ్వరరావు, రవి పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో విద్యుత్ అంతరాయం

*తిరుమలాయపాలెం, జూలై 10, ప్రభాతవార్త :*

మండలం పరిధిలోని పలు గ్రామాల్లో మరమ్మత్తులు కారణంగా విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని సబ్ స్టేషన్ ఏఈబి రవికుమార్ తెలిపారు. మంగళవారం ఉదయం 7:30 నుండి మధ్యాహ్నం 4గంటల వరకు తిరుమలాయపాలెం సెక్షణన పరిధిలోని పిండిప్రోలు సబ్ స్టేషన్ పరిధిలో తెట్టెలపాడు ఫీడర్ సంబంధించిన గ్రామాలు తెట్టెలపాడు, తాళ్ళచెరువు , గోపాలపురం, తిమ్మకపేట, గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలదు. 11కెవి జల్లేపల్లి పీడర్ సంబందించిన గ్రామాలు జల్లేపల్లి, జోగులపాడు గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు. వినియోగదారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.




## సమ్మెకు రాజకీయనేతల సంఘీభావం



*నేలకొండపల్లి, జూలై 10 ప్రభాతవార్త:*

గ్రామ పంచాయతీ కార్మికులు అందరినీ పర్మినెంట్ చేయాలని, వేతనాలు పెంచాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, గ్రామ పంచాయతీ సిబ్బంది అందరికి హెల్త్‌కార్డులు ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వం అమలు చేయనున్న నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల కమిటీ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్మికులు నేలకొండపల్లి లోని పిఎస్సార్ సెంటర్ నందు చేపట్టిన రిలే నిరవధిక సమ్మె సోమవారం నాటికి అయిదవ రోజుకు చేరింది. ఈ సమ్మె శిభిరాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బండి రమేష్, మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, సిపిఎం జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, ఏటుకూరి రామారావు, మండల సిపిఐ సహాయ కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు, ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు గడ్డె లక్షినారాయణ, సిపిఐఎంఎల్ ప్రజాపంథా పాలేరు డివిజన్ కార్యదర్శి సివై పుల్లయ్య, నాయకులు పగిడికత్తుల రామదాసు, ఆవుల అశోక్, కాంగ్రేస్ నాయకుడు ఆర్.బాబురెడ్డి సందర్శించి తమ మద్దతును, సంఘీభావంను తెలిపారు. ఈ నిరవధిక సమ్మె శిభిరంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకుడు ఎస్‌కే.రహమతుల్లా, మండల కమిటీ అధ్యక్షుడు లక్కం రామారావు, ఉపాధ్యక్షులు ములుగు వెంకటేశ్వర్లు, కార్యదర్శి పొట్టపింజర బాబు, ప్రధాన కార్యదర్శి జార్జి, కోశాధికారి వాసిపల్లి అనిత, ప్రచార కార్యదర్శి ఎస్‌కే.మస్తాన్, సభ్యులు వంగూరి నాగరాజు, సుధాకర్, వీరబాబు, ఉస్మాన్, గురుస్వామి, వెంకటేశ్వర్లు, సైదులు, పుల్లయ్య, బుచ్చిరాములు పాల్గొన్నారు.

## నూతన పిఆర్‌సి కమిటిని ఏర్పాటు చేయాలి

*నేలకొండపల్లి, జూలై 10 ప్రభాతవార్త:*



రాష్ట్ర ప్రభుత్వం నూతన పిఆర్‌సి కమిటిని వెంటనే ఏర్పాటు చేయాలని, సిపిఎస్‌ను రద్దు చేయాలని టిపిటిఎఫ్ జిల్లా బాధ్యులు టి.వెంగళరావు డిమాండ్ చేసారు. సోమవారం నేలకొండపలి ్ల నందు మండల టిపిటిఎఫ్ శాఖ సబ్ కమిటి సమావేశం సంఘం మండల కమిటి అధ్యక్షుడు టి.గోవిందరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పలు అంశాలను చర్చించారు. ఈ సందర్బంగా టిపిటిఎఫ్ జిల్లా బాధ్యులు టి.వెంగళరావు మాట్లాడుతూ ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఉపాధ్యాయుల ప్రమోషన్ ్స ను వెంటనే చేపట్టాలని, విద్యాశాఖలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయాలని, పండిట్, పిఇటిల అప్‌గ్రేడియేషన్ చేపట్టాలని, పిఆర్‌సి బకాయిలను వెంటనే విడుదల చేయాలని, ప్రభుత్వ పాఠశాలలో పారిశుద ్ధ్యపు కార్మికులను నియమించాలని ఆయన కోరారు. ఉపాధ్యాయుల, పాఠశాలల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో టిపిటిఎఫ్ జిల్లా కన్వీనర్‌లు పి.జగన్నాధం, ఎం.హనుమంతరావు, మండల ప్రధాన కార్యదర్శి ఎం.రవికిశోర్, సంఘం నాయకులు బి.రామారావు, ఎం.చినా తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ధిక సహాయం అందజేత

*కామేపల్లి, జూలై 10 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం జాస్తిపల్లి గ్రామంలో సాధన సేవా ట్రస్టు సమితి ప్రెసిడెంట్ గుండ్ల ఆనందరావు ఆధ్వర్యంలో సగ్గుర్తి దర్గయ్యకి రూ.5వేలను ఆదివారం ఆర్థిక సహాయంగా అందించారు.ఆర్ధిక సహాయం అందజేసినందుకు దర్గయ్య వారికి కృత్ఞతలు తెలిపారు.సామాజిక సేవాకార్యక్రమాలతో ముందుకు సాగడమే సాధన సేవా సమితి ప్రధాన లక్ష్యం అన్నారు.ఈ కార్యక్రమంలో సేవా ట్రస్టుకు సంబంధించిన గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్‌డే దరఖాస్తులకు ప్రాధాన్యత ఇవ్వండి

**బాధితుల సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపాలి**

**అధికారులకు కలెక్టర్ ఆదేశాలు**





**ఖమ్మం, జులై 10, ప్రభాతవార్త ః**

గ్రీవెన్స్‌డే దరఖాస్తులకు ప్రాధాన్యతనిచ్చి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ అధికారులను ఆదేశించారు. సోమవారం గ్రీవెన్స్ డేను పురస్కరించుకొని ఐడీఓసీలోని సమావేశ మందిరంలో కలెక్టర్ ప్రజల నుండి ఆర్జీలను స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులను పరిష్కారానికి ఆదేశాలిస్తూ, ఆయా శాఖాధికారులకు కలెక్టర్ ఫార్వార్డ్ చేశారు. ఈ సందర్భంగా రఘునాథపాలెం మండలం వి వెంకటయపాలెం నుండి నల్లగట్ల నాగరాజు, తాను వికలాంగుడినని, ఆర్థికంగా చాలా బాధలో ఉన్నట్లు తన పిల్లలు ఇద్దరికి బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకం కింద అడ్మిషన్లు ఇప్పించగలందులకు కోరగా జిల్లా సాంఘిక సంక్షేమ అధికారిని పరిశీలనకై కలెక్టర్ ఆదేశించారు. వైరా మండలం స్నానాల లక్ష్మీపురం గ్రామ ప్రజలు, గ్రామ పంచాయితీ పరిధిలోని తాగునీటి బోర్‌ను ఒక వ్యక్తి ఆక్రమించి మోటార్‌ను ఏర్పాటు చేసుకుని వ్యక్తిగత అవసరాలకు వాడుకుంటున్నారని చర్యలకై కోరగా, జిల్లా పంచాయితీ అధికారిని పరిశీలించి తగు చర్య తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మధిర మండల కేంద్రం నుండి షేక్ గౌసుద్దీన్ వనకు వికలాంగుల కేటగిరి ఆసరా పెన్షన్ వచ్చేదని, తన ఆధార్ కార్డు లింక్ చేసని నాటి నుండి నిలిపివేశారని మంజూరుకు కోరగా, డీఆర్డీఓని విచారణ చేసి తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. తల్లాడ మండలం ముద్దునూరు గ్రామం నుండి ఇమ్మడి రామకృష్ణ, తాను గతంలో ఎంపీడబ్ల్యుగా పనిచేసేవాడినని, తనను ఆకారణంగా సమాచారం ఇవ్వకుండా విధుల నుండి తొలగించారని, విధుల్లో తీసుకొనేలా ఆదేశాలు ఇవ్వాలని కోరగా, జిల్లా పంచాయతీ అధికారిని విచారణకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు స్నేహలత మొగిలి, ఎన్ మధుసూదన్, శిక్షణా సహాయ కలెక్టర్ రాధికగుప్తా, జిల్లా రెవిన్యూ అధికారిణి శిరీష, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులను బాల శాస్త్ర వేత్తలుగా తయారు చేయండి

**-డీఎస్‌వో చలపతిరాజు**

**భద్రాచలం, ప్రభాతవార్త :**

విద్యార్థులను కేవలం తరగతి గది భోధనకే పరిమితం చేయరాదని, వారు భావి శాస్త్రవేత్తలుగా తయారు చేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని జిల్లా సైన్స్ ఆఫీసర్ ఎస్.చలపతిరాజు అన్నారు. సోమవారం భద్రాచలం సెయింట్ ఫాల్ లూదరన్ హై స్కూల్ డివిజన్ స్థాయి సైన్స్, గణితం ఉపాధ్యాయులకు ఇన్‌స్పైర్, ఇంటింటా ఇన్నోవేషన్‌పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యశాఖాధికారి సమ్మయ్య మాట్లాడుతూ .. ప్రతి పాఠశాల నుండి 2 -5 ప్రాజెక్టులు ఇన్‌స్పైర్‌లో అప్‌లోడ్ చేయాలని, జిల్లా స్థాయిలో ఎంపికైన ఒక్కొక్క విద్యార్థికి రూ.10వేలు మంజూరు చేస్తారని తెలిపారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఎంపికైన విద్యార్థులకు ఐఐటీలో రెండు శాతం రిజర్వేషన్ సౌకర్యం ఉందని, నేషనల్ చిల్డ్రన్ సైన్స్ కాంగ్రెస్‌లో జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రాజెక్టుగా ఎంపికైన సెయింట్‌ఫాల్స్ హై స్కూల్ విద్యార్థి కిషన్ ఆదర్శ్‌కు ప్రశంసాపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సెయింట్ ఫాల్స్ హై స్కూల్ ప్రిన్సిపల్ అబ్రహం, రీసోర్స్ పర్సన్స్ బీ.సందీప్‌కుమార్, జీ.చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



## పర్ణశాలను సందర్శించిన సీసీఎఫ్, భద్రాచలం ఆర్డీవో

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్య క్షేత్రం పర్ణశాల శ్రీసీతారామచంద్రస్వామి వారిని సీసీఎఫ్ సుగుణ, భద్రాచలం ఆర్డీవో రత్నకళ్యాణి వారి స్నేహితులు సోమవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పర్ణశాల దేవాలయంలో శ్రీసీతారామచంద్రస్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పంచవటి కుటీరాన్ని సందర్శించారు. సీతమ్మవారి నారచీరల ప్రదేశాన్ని తిలకించారు. పర్ణశాల ప్రాశస్త్యాన్ని ఆలయ పండితులు సిబ్బంది వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు రెవెన్యూ సిబ్బంది, అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఫిర్యాదులను పరిశీలించి పరిష్కరిస్తాం

**-పోలీసు కమిషనర్ విష్ణు ఎస్.వారియర్**



**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**

ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న గ్రీవెన్స్ కార్యక్రమం పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్.వారియర్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. పోలీస్ కమీషనర్ కార్యాలయంలో సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన బాధితుల ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించిన పోలీస్ కమీషనర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులో వృద్ధాప్యంలో వారసులు పట్టించుకోకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని పలు ఫిర్యాదులు వచ్చాయి. అదేవిధంగా భూ వివాదాలు, కుటుంబ, వ్యక్తిగత సమస్యలతోపాటు ఆర్థిక లావాదేవీలు, భార్యభర్తల సమస్యలపై వచ్చిన బాధితుల ఫిర్యాదులను పరిశీలించారు. ఫిర్యాదలపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఓ అధికారులకు ఆదేశించారు.







## సంక్షేమ పథకాలకై అన్ని గుర్తింపు పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలి

**-అర్జీలను పరిశీలించి ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తాం**

**-ఐటిడిఏ పరిపాలన అధికారి భీమ్**



**భద్రాచలం ప్రభాతవార్త:**

గిరిజన దర్బార్‌లో అర్జీలు సమపర్పించడానికి వచ్చే ఆదివాసీ గిరిజనులు వారికి సంబందించిన అన్ని గుర్తింపు పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించే విధంగా కృషి చేస్తామని ఐటీడీఏ పరిపాలన అధికారి భీమ్ అన్నారు. సోమవారం ఐటీడీఏ సమావేశం మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్‌లో ప్రాజెక్ట్ అధికారి గౌతమ్ పోట్రూ, సహాయ ప్రాజెక్టు అధికారి డేవిడ్‌రాజ్, అధికారిక పనులపై వెళ్లినందున స్టాటికల్ ఆఫీసర్ సురేష్ బాబుతో కలిసి గిరిజనుల నుండి అర్జీలు స్వీకరించి, తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి, మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ, అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఎక్కువ శాతం అర్జీలు పోడు భూముల సమస్యలు, వ్యక్తిగత భూ సమస్యలు, గురుకుల పాఠశాలల్లో సీట్ల కొరకు, కిరాణా షాపులు, ఫ్యాన్సీ స్టోర్లు రుణాల కొరకు, ట్రై కార్ ద్వారా లభించే సబ్సిడీ రుణాల కొరకు, కరెంటు, బోరు మోటారు ఇప్పించుట కొరకు, జీవనోపాధి పెంపొందించుకోవడానికి స్వయం ఉపాధి రుణాలు ఇప్పించుట కొరకు, గిరిజన గ్రామాలలో కరెంటు సౌకర్యం కొరకు, ఒంటరి మహిళ, వితంతు మహిళ ప్రోత్సాహాల కొరకు, గిరిజన రైతులకు రైతుబంధు రుణాలు ఇప్పించుట కొరకు, ఇతర ఆర్థిక ప్రయో జనాల కొరకు గిరిజనులు దరఖాస్తులు చేసుకున్నారని అన్నారు. గిరిజన దర్బార్‌లో వచ్చిన అర్జీలు అన్ని ప్రత్యేకంగా ఆన్లైన్‌లో నమోదు చేసి, విడతల వారీగా ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏడి అగ్రికల్చర్ భాస్కర్, ఉద్యానవనాధికారి అశోక్‌కుమార్, డిటి ఆర్ఓఎఫ్ఆర్ శ్రీనివాస్, ఏపీఓ పవర్ మునీర్ పాషా, మనేజర్ ఆదినారాయణ, గురుకులం, డిడి ట్రైబల్ వెల్ఫేర్ పర్యవేక్షకులు కృష్ణార్జునరావు, ప్రమీల భాయ్, జేడీఎం హరికృష్ణ, హెచ్ఈఓ దుర్గయ్య, సిబ్బంది వెంకటేశ్వర్లు, సుగుణ, బాలమల్లు, రాజా చార్యులు, రాందాస్, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

